www.andhrajyothy.com
వెల (Price) : Rs. 8.00
విజయవాడ సిటీ*

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI
పేజీలు: 12 + 16 + 32
పేజీల ఆదివారం అనుబంధం
సంపుటి (Volume) : 60
సంచిక (Issue) : 302

ఆదివారం | 16-2-2020

శ్రీవికారినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, మాఘమాసం, బహుళపక్షం; తిథి: అష్టమి మ. 3.14 తదుపరి నవమి; నక్షత్రం: అనూరాధ తె. 4.54 తదుపరి జ్యేష్ఠ; వర్జ్యం: ఉ. 9.07-10.42; దుర్ముహూర్తం: సా. 4.42-5.28; అమృత ఘడియలు: రా. 6.36-8.11; రాహుకాలం: సా. 4.30-6.00; సూర్యోదయం: 6.46; సూర్యాస్తమయం: 6.14

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bangalore

కొత్త రోగం.. సంప్రదాయ వైద్యం

కరోనాకు చైనా మందులతో చికిత్స

దేశంలో 1,500 దాటిన మరణాలు

వైరస్ విస్తరించకుండా కరెన్సీ 'క్వారంటైన్'

8

ఎన్‌పీఆర్‌పై తాక్రే ముందుకే!

మిత్రపక్షాల అభ్యంతరాలు బేఖాతరు

మే 1 నుంచి మహారాష్ట్రలో అమలు

ఆ వార్తలు నిజం కాదు: ఎన్సీపీ మంత్రి

8

డీజే సౌండ్‌కు ఆగిన

వరుడి గుండె

బరాత్‌లో డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిన పెళ్లికొడుకు

11

భృంగి వాహనంపై శ్రీశైల మల్లన్న

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీశైలం మల్లికార్జున స్వామి భ్రమరాంబ సమేతుడై భృంగి భుజస్కంధాలపై ఊరేగుతున్న దృశ్యమిది

3

అందినంత దోచెయ్!

ఖర్చు 80
టెండరు 15

అయినా లాభాల పంటే.. ఇసుక మాఫియా స్పెషల్

ఒక టన్ను ఇసుక తరలించడానికి సుమారు రూ.80 ఖర్చు అవుతుంది. కానీ, ఓ కాంట్రాక్టరు రూ.15లకే ఈ పని చేయడానికి ముందుకొచ్చాడు. టెండరు దక్కించుకొన్నాడు!

ట్రాక్టర్‌లో నాలుగు టన్నుల ఇసుక లోడింగ్‌కు కాంట్రాక్టరుకు ప్రభుత్వం ఇచ్చేది రూ.360. నదిలోంచి తెచ్చి, ట్రాక్టరులోకి ఎత్తిన కూలీలకు రూ.250 పోతుంది. అక్కడినుంచి స్టాకు పాయింట్‌కు తెచ్చి.. డోర్ డెలివరీ చేసే వాహనంలోకి దాన్నంతా చేర్చడానికి మరో రూ. 100 ఖర్చు. ఏతావాతా అందరికీ ఇచ్చుకొన్న తరువాత కాంట్రాక్టరుకు మిగిలేది రూ.10! అయినా సరే.. సిద్ధమేనంటున్నారు.

గోరంత బుకింగ్ చేసి కొండంత లోడింగ్ చేసే దారులున్నాయనే వీరందరి ధీమా! పగలు ఎలా నడిచినా రాత్రయితే తమదే రాజ్యమన్నదే అసలుసిసలు దిలాసా! ఒక పర్మిట్‌కు నాలుగైదు ట్రిప్పులు, రిటర్న్ బండ్లపై తరలించే ట్రిక్కులతో అటు విశాఖ నుంచి ఇటు అమరావతి దాకా చాలామంది కాంట్రాక్టర్లు దోచేస్తున్నారు. కాదు.. కాదు వారి ముసుగులోని అధికార నేతల బినామీలు పండిపోతున్నారు!

ఆంధ్రజ్యోతి ప్రత్యేకం

విశాఖ నుంచి అమరావతి దారంతా దోపిడీ మేటలే

ఇసుక రీచ్‌లపై అధికార పార్టీ నేతల తిష్ఠ

బినామీలే చాలాచోట్ల కాంట్రాక్టర్లు

గోరంత బుక్ చేసి కొండంత లోడ్

లెక్క10టన్నులు..నొక్కేది15టన్నులు

ఒక పర్మిట్‌పై నాలుగైదు ట్రిప్పులు

రిటర్ను బండ్లపై తోలి లాభాలపంట

విజయవాడ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): సామాన్యుల ఇంటికి చేరాల్సిన ఇసుక అధికార నేతలకు కానులు పండిస్తోంది. 'డోర్ డెలివరీ' ఈ నేతల బినామీలకు జరిగితే, రెట్టింపయిన ఇసుక భారం మాత్రం ప్రజలకు దడ పుట్టిస్తోంది. అటు విశాఖ నుంచి ఇటు అమరావతి దారంతా దోచుకోవడం, సరిహద్దులు దాటించేయడమే ఇసుక మాఫియా పనిగా పెట్టుకొంది. రాష్ట్రమంతా

మిగతా 10వ పేజీలో...

ఏటా 1800 కోట్లు జేబులోకి

కొందరు ప్రభుత్వపెద్దల అండతో

చీకట్లో చెలరేగిపోతున్న వైనం

కలిసొస్తున్న గుడ్డి సీసీ కెమెరాలు

సంఖ్యపెంచి ఏజెన్సీల చేతివాటం

పర్మినెంట్ పేరిట 3లక్షలు వసూల్

పై నుంచి కిందిదాకా మాయే

కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న సీఎం జగన్

హైకోర్టును కర్నూలు తరలించండి

విశాఖలో బెంచ్ పెట్టండి.. మండలి రద్దుకు తక్షణమే చర్యలు

దిశ చట్టాన్నీ ఆమోదించండి.. కేంద్ర న్యాయ మంత్రికి జగన్ వినతి

అందుబాటులో లేని ఆర్థిక, జలశక్తి మంత్రులు

పొత్తుల కత్తులు!

ఎన్‌డీఏలో చేరికపై వైసీపీలో భిన్నస్వరాలు

టీడీపీకి, వైసీపీకి మేం దూరం: బీజేపీ.. ఇది పాలక పక్షం ప్రచారమే: జనసేన

దర్యాప్తు సంస్థలను ప్రభావితం చేసేందుకే.. వైసీపీ ప్రచారం: టీడీపీ

ఎన్‌డీఏలో చేరాలన్న ప్రతిపాదన వస్తే.. వైసీపీ పరిశీలిస్తుందన్న మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. వైసీపీలో దీనిపై భిన్నాభిప్రాయాలు తలెత్తగా.. వైసీపీతో బీజేపీ పొత్తు పెట్టుకుంటే కటీఫే నని జనసేనాని పవన్ కల్యాణ్ తేల్చిచెప్పారు. జనసేనతో మాత్రమే పొత్తుందని బీజేపీ స్పష్టం చేసింది. దర్యాప్తు సంస్థలను ప్రభావితం చేసేందుకే ఎన్‌డీఏలో చేరతామని మంత్రులు ప్రచారం చేస్తున్నారని టీడీపీ విరుచుకుపడింది.

ఎన్డీఏలో చేరికపై జగన్ ప్రకటిస్తేనే

విశ్వసించాలి

వైసీపీ అవసరం బీజేపీకి రావచ్చు: నాని

2,11

వైసీపీతో పొత్తు పెట్టుకుంటే..

బీజేపీకి రాం రాం!

ఆ పార్టీల మధ్య చెలిమి లేదు: పవన్

వైసీపీ, టీడీపీతో పొత్తుల్లేవ్: బీజేపీ

21నుంచి టీ-ఎంసెట్ దరఖాస్తులు

మార్చి 30 వరకు స్వీకరణ

19న నోటిఫికేషన్ జారీ

మే 4 -11 వరకు పరీక్షలు

8

11

విమర్శకులు జాతి వ్యతిరేకులు కారు

గంపగుత్తగా ముద్ర వేయొద్దు

అణచివేతతో పాలనకు విఘాతం

అభివృద్ధి మూలాలన్నీ ధ్వంసం

జస్టిస్ చంద్రచూడ్ వ్యాఖ్యలు

ఎండలు పెరిగాయి!

2

కర్నూలులో 37 డిగ్రీలు

ఐటీ.. అసలు నిజం!

..వ్యాపారపరమైన ద్వేషాలు, అసూయతో తెలుగు రాష్ట్రాలకు చెందినవారు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగానే ఈ సోదాలు జరిగినట్టు ఆదాయపు పన్ను శాఖ వర్గాలు వెల్లడించాయి. సోదాలు జరిగిన కంపెనీల టర్నోవర్ అంతా కలిపి కూడా రెండు వేల కోట్ల రూపాయలు ఉండదనీ, సబ్ కాంట్రాక్టర్ల టర్నోవర్‌ను కూడా కలుపుకొని రెండు వేల కోట్ల రూపాయలు లెక్క చెబుతున్నారనీ ఆ వర్గాలు పేర్కొన్నాయి.

..ఇక శ్రీనివాస్ ఇంట్లో రెండున్నర లక్షల రూపాయల నగదు మాత్రమే లభించిందనీ, నిబంధనల ప్రకారం ఎవరైనా మూడు లక్షల వరకు నగదు ఉంచుకోవచ్చుననీ, ఆ కారణంగా శ్రీనివాస్ ఇంట్లో లభించిన నగదును కూడా తిరిగి ఇచ్చివేయడం జరిగిందనీ ఐటీ శాఖ వర్గాలు తెలిపాయి.

..ఢిల్లీ నుంచి విడుదల అయిన ప్రకటనలో పేర్కొన్నట్టు రెండు వేల కోట్ల అక్రమ లావాదేవీలు జరిగాయని రుజువు చేయడానికి తగిన పత్రాలు కూడా లభించలేదని స్పష్టంచేస్తున్నారు.

...కేంద్ర ప్రభుత్వంలో వైసీపీ చేరుతుందనీ, విజయసాయిరెడ్డి కేంద్ర మంత్రి అవుతారనీ కొద్ది రోజులుగా విస్తృత ప్రచారం జరుగుతోంది. బొత్స వ్యాఖ్యలు ఈ ప్రచారానికి బలాన్నిస్తున్నాయి.

..జగన్ ఎన్‌డీఏలో చేరితే ముస్లింలు దూరమవుతారు. అయితే అవినీతి కేసులలో జగన్‌కు శిక్ష పడితే ఎదురయ్యే నష్టంతో పోల్చితే ముస్లింలు దూరమవడం వల్ల కలిగే నష్టం స్వల్పమేనని వైసీపీ ముఖ్యుడొకరు వ్యాఖ్యానించారు.

...ఎన్‌డీఏలో చేరే ప్రతిపాదన జగన్మోహన్‌రెడ్డి నుంచే వచ్చిందనీ, ప్రస్తుతానికి అది వన్‌సైడ్ లవ్ మాత్రమేననీ బీజేపీకి చెందిన మరో ముఖ్యుడు చెప్పారు.

..జగన్‌తో చేతులు కలపడం వల్ల తక్షణం లాభపడేది ఆయనేననీ, తమ పార్టీకి ఒనగూరే ప్రయోజనం ఏమీ ఉండకపోవచ్చుననీ బీజేపీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

కొత్త పలుకు 4లో

తుళ్లూరు శిబిరంలో రైతులనుద్దేశించి ప్రసంగిస్తున్న పవన్ కల్యాణ్

ముమ్మాటికీ అమరావతే!

మా రెండు పార్టీలదీ అదే నిర్ణయం

3 రాజధానులు సమ్మతం కాదని కేంద్ర పెద్దలు నాకు చెప్పారు

భూములిచ్చింది రాజధానికే!.. వైసీపీ నవరత్నాలు పంచడానికి కాదు

ఇది మోదీ, షా మాట్లాడే అంశం కాదు.. వారిని నిందించొద్దు

ప్రభుత్వం వల్లే రైతుల మరణాలు.. లాంగ్‌మార్చ్‌పై త్వరలోనే ప్రకటన

జనసేనాని పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు.. రాజధాని గ్రామాల్లో పర్యటన

గుంటూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మూడు పంటలు పండే చక్కటి భూములను రైతులు ఇచ్చింది రాజధాని కోసమే తప్ప వైసీపీ నవరత్నాలు పంచడానికి కాదని జనసేనాని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. నవ్యాంధ్ర రాజధాని ముమ్మాటికీ అమరావతేనని.. జనసేన, బీజేపీల నిర్ణయం ఇదేనని తేల్చిచెప్పారు. రాజధాని అంశం ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా మాట్లాడేది కాదని.. దయచేసి వారిని నిందించొద్దని కోరారు. అమరావతి ప్రాంత రైతులు చేస్తున్న ఉద్యమానికి సంఘీభావం తెలిపేందుకు

మిగతా 11వ పేజీలో...

@60

అమరావతితోనే మా బతుకు

తుళ్లూరులో ఖాళీ ప్లేట్లతో మహిళల నిరసన

60వ రోజు రాజధాని రైతుల ఆందోళనలు

11

విదేశీ విద్యకు దీవెనేది?

9 నెలల్లో పైసా విడుదల కాలేదు

స్కీమ్‌కి స్వస్తి పలికేలా అడుగులు?

ఇప్పటికే విదేశాల్లో చదువుతున్న వారికి నిలిచిపోయిన రీయింబర్స్

పైగా కొత్తగా 800మంది ఎంపిక

ఆనక వారందరికీ మొండిచెయ్యి

బడ్జెట్‌లోనూ ఘనమైన ప్రకటన

ఎస్సీ, ఎస్టీ, బీసీలకే ఎక్కువ దెబ్బ

గతంలో ఏడాదిలో 2 విడతలుగా వారందరి ఖాతాల్లో రూ.15 లక్షలు

సెమిస్టర్ అయిపోతున్నా నిధులు అందక విద్యార్థుల నానా అవస్థలు

అప్పులుచేసి తల్లిదండ్రుల తిప్పలు

అమరావతి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): గౌతమి విశాఖపట్నంలో బీటెక్ పూర్తిచేసింది. ఇప్పుడు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో ఎమ్ఎస్ కోర్సు చేస్తోంది. విదేశాలకు వెళ్లేంత స్తోమత గౌతమికి లేకపోయినా, అప్పటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ' పథకం ఆమెకు ఆ అవకాశం కల్పించింది. ఈ పథకంలో రావాల్సిన రూ. ఐదు లక్షలు ఆమె అక్కడ ఫీజు కట్టి కోర్సులో చేరగానే ఖాతాలో పడిపోయాయి. తొలి సెమిస్టర్ నాటికి మరో ఐదు లక్షలు అందాలి. కానీ, ఎన్నికల కోడ్, ఆ తరువాత వచ్చిన కొత్త ప్రభుత్వం నయాపైసా విడుదల చేయకపోవడంతో గౌతమి చదువు ఆగిపోయే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు గౌతమి మెల్‌బోర్న్‌లోనే ఓ పెట్రోల్‌బంక్‌లో పార్ట్‌టైమ్ చేస్తూ.. చదువుకోడానికి తంటాలు పడుతోంది. గౌతమి లాంటి సగటు అమ్మాయిలకు, వారి మధ్యతరగతి తల్లిదండ్రుల కలలకు మొలిచిన రెక్కలు ఈ పథకం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీరుతో అర్థంతరంగా రాలిపోయే పరిస్థితి ఏర్పడింది! జగన్ ప్రభుత్వం అధికారంలోకి

మిగతా 3వ పేజీలో...

పోలవరం-బానకచర్ల వాయిదా?

రాష్ట్ర ఆర్థిక పరిస్థితులే కారణం.. 2021-22లో చేపట్టే అవకాశం!

ముందుగా సీమ దుర్భిక్ష ప్రాజెక్టు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి

ఎస్పీవీల కోసం కన్సెస్షన్స్ కసరత్తు.. కొత్త బడ్జెట్‌లో చేర్చే చాన్సు!

2

బిల్లులు రాక రైతు ఆత్మహత్య

టీడీపీ హయాంలో 1.5 కోట్ల పనులు

కొత్త ప్రభుత్వంలో బిల్లులు రాక ఒత్తిళ్లు

3

పరంజ్యోతి

శరీరమాద్యం ఖలు ధర్మసాధనం

సకల మానవులకు శరీరమే ధర్మసాధక యంత్రం. ఆ శరీరాన్ని రక్షించే దైవం ఆరోగ్యమే. "శరీరం ఆద్యం ఖలు ధర్మసాధనం" అన్నాడు మహాకవి కాళిదాసు. నిశ్చల నిర్మల నిష్ఠాగరిష్ఠతతో మానవుడు జ్ఞాన, విజ్ఞానాలు, సముపార్జించాలన్నా శారీరక ఆరోగ్యం కావాలి. శరీర ఆరోగ్యం కలవారే మానసిక ఆరోగ్యం కలిగి ఉంటారు.

దుఃఖేష్వను ద్విగ్నమనాః సుఖేషు విగత స్పృహః
వీతరాగభయః క్రోధో స్థిత ధీర్ముని రుచ్యతే

కష్టాలు, దుఃఖాలు ఎదురైనప్పుడు కృంగిపోకుండా, ఐశ్వర్యాలు, సుఖాలు సమకూరినప్పుడు పొంగిపోకుండా మానవుడు స్థిత ప్రజ్ఞుడుగా వుండాలని భగవద్గీత బోధిస్తోంది. అలా వుండటానికి కూడా ఆరోగ్యం కావాలి. తర్కబద్ధత లేని, ఫలితం తెలియని తపస్సులతో, నియమనిష్ఠలతో గౌతమ బుద్ధుడు ఎవరో ఉపదేశిస్తే పుష్టిగా ఉన్న శరీరాన్ని ఆరేళ్ల పాటు శుష్కింపజేసుకున్నాడు. ఫలితం కానరాలేదు. చివరకు స్పృహ కోల్పోయి ఒక చెట్టు కింద పడి ఉండగా సుజాత అనే యాదవ మహిళ చూసి, నోట్లో పాలు పోసి.. తాగించి బతికించింది. ప్రయోజనం తెలియని నిష్ఠలతో.. తపస్సులతో.. ఉపవాసాలతో శుష్కీభూతం అయిన శరీరం నుండి శుష్కీభూత ఆలోచనలే వస్తాయని బుద్ధుడు తెలుసుకున్నాడు. తనను బ్రతికించిన మహిళ సుజాత తనకు జీవిత సత్యం చెప్పిన గురువు అయిందని తెలుసుకున్నాడు. స్వయంగా తాను అనుభవించి, తెలుసుకున్న సత్యాన్ని సమాజానికి సందేశంగా అందించాడు. 80 ఏళ్ల వయసు వరకూ పర్యటనలు చేసి, బౌద్ధత త్వశాస్త్రాన్ని విస్తరింపజేయగల శక్తికి మూలం ఆ మహనీయుని ఆరోగ్యభాగ్యమే! భారతీయ తాత్విక చింతనను ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలబెట్టినవి ఉపనిషత్తులు. వందకుపైగా ఉన్న ఉపనిషత్తులలో ముఖ్యమైన కఠోపనిషత్తు మానవ జీవితానికి చక్కని భాష్యం చెప్పింది. ఆరోగ్యకరమైన దేహానికి, అవినాశియైన ఆత్మకి (దేహికి) ఉన్న సంబంధాన్ని వివరించింది.

ఆత్మానాం రథినం విద్ధి శరీరం రథమేవచ
బుద్ధింతు సారథిం విద్ధి మనః ప్రగ్రహమేవచ
ఇంద్రియాణి హయానా హుర్విషయాస్తుషు గోచరాన్

మానవ శరీరం రథం! ఆత్మ(దేహి) రథికుడు! ఆ రథికుని బుద్ధి సారథి! మనస్సు పగ్గం! ఇంద్రియాలు (కోరికలు) గుర్రాలు! విషయాలు (అనుభవాలు) మార్గాలు! బుద్ధి అనే సారథి.. మనస్సు అనే పగ్గాన్ని చేతబట్టి, కోరికలు అనే గుర్రాల్ని సరియైన మార్గాల్లో నడిపించాలంటుంది ఈ ఉపనిషత్తు. మానవులు ఇలా వుండాలంటే, శరీరాలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలి. శారీరక ఆరోగ్యం మానసిక ఆరోగ్యాన్నీ, మేధాశక్తినీ, పెంచుతుంది. అన్ని రకాల భోగభాగ్యాల కన్నా ఆరోగ్య భాగ్యమే మిన్న! అందుకే పెద్దలు 'ఆరోగ్యమే మహాభాగ్యం' అన్నారు.

- పారుపల్లి వెంకటేశ్వరరావు, 9848161208

అవగాహన లేకే సీఏఏకు మద్దతిచ్చాం

- ఎన్ఆర్‌సీ వ్యతిరేక ర్యాలీలో అంజద్ బాషా

కడప(చిన్నచౌకు), ఫిబ్రవరి 15: సీఏఏపై అవగాహన లేకనే మద్దతిచ్చామని ఉపముఖ్యమంత్రి అంజద్ బాషా చెప్పారు. ఆయన ఆధ్వర్యంలో శనివారం ఎన్ఆర్‌సీ, సీఏఏ, ఎన్‌పీఆర్‌లకు వ్యతిరేకంగా వేలాదిమందితో కడపలో లాంగ్‌మార్చ్ నిర్వహించారు. అనంతరం 15 రోజులుగా దీక్షలు నిర్వహిస్తున్న పాత కలెక్టరేట్ వద్ద ఆయన ప్రసంగించారు. ఈ రాజ్యాంగ వ్యతిరేక చట్టాలను రాష్ట్రంలో అమలు కాకుండా అసెంబ్లీలో తీర్మానం చేస్తామని చెప్పారు.

వామ్మో.. 'ఏలియన్' మేఘం!!

సూర్యుడిని మేఘాలు కమ్మేయడంతో అకస్మాత్తుగా చీకట్లు కమ్ముకున్నాయి.. వీచే గాలుల వేగం పెరిగింది.. ఇంతలో ఆకాశంలో ఓ అద్భుతం జరిగింది. ప్యాన్‌కేక్ సైజులో.. నారింజ రంగులో.. గిర్రున తిరుగుతోందా? అనిపించే ఓ మేఘాలదండు కదిలే దృశ్యాలు గగనవీధిలో ఆవిష్కృతమయ్యాయి. ఈ ఘట్టం అమెరికాలోని కాలిఫోర్నియాలో ఉన్న వీడ్ నగరంలో చోటుచేసుకుంది. పలువురు స్థానికులు ఈ దృశ్యాలను కెమెరాలో బంధించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారాయి. ఆ నారింజరంగు మేఘాలను కొందరు 'ఎగిరే పళ్లాలు'(ఫ్లయింగ్ సాసర్స్) అని పేర్కొనగా.. ఇంకొందరు 'గ్రహాంతర వాసులు(ఏలియన్లు) దండయాత్రకు వస్తున్నారహో' అని కామెంట్లు చేశారు.

- వీడ్(కాలిఫోర్నియా)

పోలవరం-బానకచర్ల.. ఏడాది వాయిదా?

- రాష్ట్ర ఆర్థిక పరిస్థితులే కారణం
- 2021-22లో చేపట్టే అవకాశం!
- ముందుగా సీమ దుర్భిక్ష ప్రాజెక్టు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి

అమరావతి, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): రాయలసీమకు గోదావరి జలాలను తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన పోలవరం-బానకచర్ల రివర్స్ పంపింగ్ ప్రాజెక్టుకు ఆదిలోనే బ్రేక్ పడింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఈ పథకాన్ని ఏడాది వాయిదా వేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. ముందు అనుకున్న ప్రకారం 2020-21 ఆర్థిక సంవత్సరంలో కాకుండా.. 2021-22లో మొదలుపెట్టాలని ప్రభుత్వం సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. పైగా ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వ నదుల అనుసంధాన కార్యక్రమంలో చేర్చితే.. జలశక్తిశాఖ నుంచి నిధులు విడుదల కావచ్చని ఆశిస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. దీనికి ముందుగా రాయలసీమ కరువు నివారణ పథకం.. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకాలను పూర్తిచేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఈ రెండు ప్రాజెక్టులతో పాటు పోలవరం-బానకచర్ల పథకానికి సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)లు తయారు చేయాలని ఆదేశించారు. రాయలసీమ కరువు నివారణ పథకం, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకాలకు డీపీఆర్‌ను తయారు చేసే బాధ్యతను ఒక ప్రైవేటు కన్సల్టెన్సీకి అప్పగించారు. పోలవరం-బానకచర్ల ప్రాజెక్టు డీపీఆర్ బాధ్యతను కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ వాప్కోస్‌కు అప్పగించారు. ఈ మూడు పథకాల కోసం ప్రత్యేకంగా.. స్పెషల్ పర్పస్ వెహికల్(ఎస్పీవీ) పేరిట కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించారు. గోదావరి-బానకచర్ల పథకానికి రూ.63 వేల కోట్లు వ్యయమవుతాయని ప్రాథమికంగా అంచనావేశారు. దీనిని ఓపెన్ నాలా విధానంలో కాకుండా.. పైప్‌లైన్ ద్వారా గోదావరి జలాలను శ్రీశైలం జలాశయంలోకి ఎత్తిపోసి.. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి బానకచర్ల రెగ్యులేటర్ ద్వారా రాయలసీమకు తరలించాలని జగన్ ప్రతిపాదించారు. దీనిపై వాప్కోస్ సమగ్ర అధ్యయనం చేసి.. అంచనాలపై తుది నివేదికను ఇవ్వాల్సి ఉంది. ఈ ప్రాజెక్టుకు స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ద్వారా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి.. బ్యాంకుల నుంచి రుణం తీసుకోవాలని ప్రభుత్వం తొలుత యోచించింది. అయితే.. ప్రస్తుత ఆర్థిక ఇబ్బందులు.. బ్యాంకుల నుంచి అధిక వడ్డీకి రుణాలు తీసుకోవడం సాధ్యం కాని పరిస్థితుల్లో.. దీనిని 2021-22లో చేపట్టాలని యోచిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. కాగా, గత ప్రభుత్వంలోనే గోదావరి-పెన్నా ప్రాజెక్టు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఇందుకు రూ.80వేల కోట్ల వ్యయమవుతుందని అంచనాలూ వేశారు. జగన్ ప్రభుత్వం వచ్చిన కొత్తలో ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్లాలని భావించింది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో .. రూ.33,869 కోట్లతో రాయలసీమ కరువు నివారణ పథకాన్ని, రూ.15,488 కోట్లతో ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని ముందుగా చేపట్టాలని నిర్ణయించింది.. 2020-21 బడ్జెట్‌లో వీటి ప్రస్తావన ఉండొచ్చని జల వనరుల శాఖ వర్గాలు చెబుతున్నాయి.

రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న గవర్నర్, డాక్టర్ శ్రీధర్

ఏపీ రెడ్‌క్రాస్‌కు గిన్నిస్ రికార్డు

- 8 గంటల్లో 10,217 మంది రక్తదానం
- రక్తం కొరతతో మరణాలు కూడదు: గవర్నర్

విజయవాడ, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ శనివారం గిన్నిస్ రికార్డు సాధించింది. రక్తదానంపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు కేవలం 8 గంటల్లో 10,217 మంది యువతీ యువకులను స్వచ్ఛంద రక్తదాతలుగా నమోదు చేసినందుకు ఏపీ రెడ్‌క్రాస్‌కు ఈ గౌరవం దక్కింది. రెడ్‌క్రాస్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని గిన్నిస్ రికార్డును సాధించడమే లక్ష్యంగా దాదాపు 30 వేల మంది యువతీ యువతీ యువకులను స్వచ్ఛంద రక్తదాతలుగా నమోదు చేసే కార్యక్రమానికి రెడ్‌క్రాస్ శ్రీకారం చుట్టింది. విజయవాడలోని ఆంధ్ర లయోలా కాలేజీ ఆడిటోరియంలో శనివారం ఉదయం 10 గంటలకు గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాయంత్రం 6 గంటల వరకు కళాశాలల విద్యార్థులు, యువతీ యువకులు భారీసంఖ్యలో తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేస్తామంటూ పేర్లు నమోదు చేయించుకుని సంతకాలు చేశారు. వారందరికీ గవర్నరు సంతకంతో కూడిన ప్రశంసా పత్రాలను అందజేశారు. మొత్తం 8 గంటల్లో దాదాపు 30 కళాశాలల నుంచి 10,217 మంది విద్యార్థినీ విద్యార్థులు స్వచ్ఛంద రక్తదాతలుగా నమోదైనట్లు ఉదయం నుంచి ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించిన గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు ప్రతినిధి రిషినాథ్ ప్రకటించారు. గిన్నిస్ ధ్రువీకరణ పత్రాన్ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎ.శ్రీధర్‌రెడ్డికి అందజేశారు. విజయవాడ ఎంపీ కేశినేని నాని, కృష్ణా జిల్లా కలెక్టర్ ఇంతియాజ్, రెడ్‌క్రాస్ సొసైటీ కృష్ణా జిల్లా చైర్మన్ డాక్టర్ సమరం కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉచితంగా కరోనా నివారణ మందు

- నేటి నుంచి 21 వరకు: 'డాక్టర్ కేర్'

అమరావతి, ఫిబ్రవరి 15: కరోనా వైరస్ బారిన పడకుండా, మన శరీరంపై దాని ప్రభావం చూపకుండా ఉండేందుకు ఉచితంగా నివారణ మందు అందజేస్తామని డాక్టర్ కేర్ హోమియోపతి సంస్థ శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. 'డాక్టర్ కేర్‌లో కరోనా కేర్' పేరిట ఈనెల 16 నుంచి 21 వరకు తమ క్లినిక్‌లలో ఈ మందును ఉచితంగా పంపిణీ చేయనున్నట్టు వైద్యశాల ఎండీ డాక్టర్ సుజన పేర్కొన్నారు.

సౌరవిద్యుత్‌కు కొత్తగా మరో కార్పొరేషన్

- హరిత విద్యుత్ కార్పొరేషన్ ఏర్పాటుకు ఉత్తర్వులు

అమరావతి, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): సౌరవిద్యుత్ ఉత్పత్తి కోసం కొత్తగా మరో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ హరిత విద్యుత్ కార్పొరేషన్ పేరుతో దీన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆ శాఖ కార్యదర్శి సాయిప్రసాద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఇప్పటికే ఒక సౌరవిద్యుత్ కార్పొరేషన్ పని చేస్తోంది. అది ఉండగానే ఇప్పుడు మరొకటి ఏర్పాటు చేస్తున్నారు. పది వేల మెగావాట్ల సౌరవిద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన ప్రాజెక్టుల ఏర్పాటును ఈ కార్పొరేషన్ పర్యవేక్షిస్తుంది. కొత్త కార్పొరేషన్ ఏపీ జెన్‌కోకు నూరు శాతం అనుబంధ సంస్థగా ఉంటుంది. దీని నిర్వహణకయ్యే ఖర్చు, జీతభత్యాలు జెన్‌కో భరిస్తుంది. తర్వాత ఆ వ్యయాన్ని జెన్‌కోకు కొత్త కార్పొరేషన్ తిరిగి చెల్లిస్తుంది. దీనికి కావాల్సిన వసతి కూడా జెన్‌కోనే ఏర్పాటు చేస్తుంది. ఇందులో అవసరమైన అధికారులు, ఇంజనీర్లు, సిబ్బందిలో కొందరిని ప్రస్తుత ప్రభుత్వ విద్యుత్ సంస్థలు సమకూరుస్తాయి. మరికొంత మందిని అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియమిస్తారు. దీనికి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఒక ఐఏఎస్ అధికారి ఉంటారు.

హైకోర్టు తరలించండి

- విశాఖలో బెంచ్ పెట్టండి
- మండలి రద్దుకు తక్షణమే చర్యలు
- దిశ చట్టాన్నీ ఆమోదించండి
- కేంద్ర న్యాయ మంత్రికి జగన్ వినతి
- అందుబాటులో లేని ఆర్థిక, జలశక్తి మంత్రులు
- మధ్యాహ్నమే సీఎం తిరుగుపయనం
- వచ్చే నెలలో మళ్లీ ఢిల్లీకి



కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్‌కు వినతిపత్రం ఇస్తున్న సీఎం జగన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): పాలన వికేంద్రీకరణలో భాగంగా కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటుచేయాలని నిర్ణయించామని.. అందుచేత హైకోర్టును కర్నూలుకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే శాసనమండలి రద్దును కూడా తక్షణమే ఆమోదించాలని అభ్యర్థించారు. ఢిల్లీలో శనివారం మధ్యాహ్నం 12.30 గంటలకు మంత్రితో సీఎం సమావేశమయ్యారు. 45 నిమిషాలు సాగిన ఈ భేటీలో రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా మండలి రద్దుకు కారణాలేంటని రవిశంకర్ ప్రసాద్ సీఎంను అడిగినట్లు తెలిసింది. అమరావతిలో రాజధాని నిర్మాణానికి రూ.లక్ష కోట్లు కావాలని, రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నందువల్ల అంత భరించే స్థితిలో లేదని.. రాష్ట్ర సమగ్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని తాము పరిపాలనను వికేంద్రీకరించాలన్న ఉద్దేశంతో.. అమరావతిని శాసన రాజధానిగా, విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా, కర్నూలును న్యాయ రాజధానిగా నిర్ణయించినట్లు జగన్ తెలిపారు. ఆ బిల్లుతో పాటు సీఆర్‌డీఏ రద్దు బిల్లును తమ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించి మండలికి పంపగా.. అక్కడ ప్రతిపక్ష టీడీపీకి మెజారిటీ ఉండడంతో వాటిని సెలెక్ట్ కమిటీకి పంపాలని నిర్ణయించారని వివరించారు. తమ నిర్ణయానికి అడ్డగోలుగా అడ్డుతగిలి, అభివృద్ధికి గండి కొట్టే ప్రయత్నం చేయడంతో తమ ప్రభుత్వం మండలిని రద్దు చేయాలని నిర్ణయించిందని జగన్ చెప్పారని తెలిసింది. మండలి రద్దుకు న్యాయశాఖ తక్షణమే ఆమోదం తెలపాలని.. పార్లమెంటులో బిల్లు పెట్టి, ఆమోదం పొందేందుకు సహకరించాలని మంత్రిని కోరారు. ప్రస్తుతం అమరావతిలో కొనసాగుతున్న హైకోర్టును కర్నూలుకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని.. అలాగే విశాఖపట్నంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని కోరినట్లు సమాచారం. ఈ అంశాలపై న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరిపి, తగు చర్యలు తీసుకుంటామని రవిశంకర్ ప్రసాద్ చెప్పారని అంటున్నారు. దిశ చట్టానికి తక్షణమే ఆమోదం తెలపాలనీ జగన్ విజ్ఞప్తి చేశారు.

రెండో దశ పార్లమెంటు సమావేశాల్లో..

కేంద్ర ఆర్థిక, జలశక్తి మంత్రులు నిర్మలా సీతారామన్, గజేంద్రసింగ్ షెకావత్‌లను కూడా శనివారం సీఎం కలవాల్సి ఉంది. అయితే వారు అందుబాటులో లేకపోవడంతో ఆయన మధ్యాహ్నం రెండుగంటలకు రాష్ట్రానికి తిరుగుపయనమయ్యారు. వారిని కలిసేందుకు వచ్చేనెలలో మళ్లీ ఢిల్లీ వస్తారని వైసీపీ వర్గాలు వెల్లడించాయి. కాగా.. ఉదయం జగన్ అందుబాటులో ఉన్న వైసీపీ ఎంపీలతో తన అధికార నివాసంలో బ్రేక్ ఫాస్ట్ సమావేశం నిర్వహించారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు.

వైసీపీ, టీడీపీతో పొత్తుల్లేవ్

- ఆ రెండూ చాలా ప్రమాదకరం
- జనసేనతోనే మా చెలిమి
- స్థానిక ఎన్నికల్లో కలిసే పోటీ : దేవధర్

విశాఖపట్నం, కర్నూలు, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అధికార వైసీపీతో గానీ, ప్రతిపక్షం టీడీపీతో గానీ తమకెలాంటి పొత్తుల్లేవని బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ దేవధర్ స్పష్టంచేశారు. కొందరు వైసీపీ నాయకులు బీజేపీతో చేతులు కలుపుతామని మాట్లాడుతున్నారని.. దానిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. శనివారమిక్కడ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసీపీ, టీడీపీ రెండూ చాలా ప్రమాదకరమైన పార్టీలని, అనుభవంతోనే ఇది చెబుతున్నామని అన్నారు. జనసేనతో మాత్రమే బీజేపీకి పొత్తుందని, ఆ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని తెలిపారు. పవన్ కల్యాణ్ నటుడిగా ఎదిగి రాజకీయాల్లోకి వచ్చారని.. చంద్రబాబు రాజకీయాల్లో ఎదిగి నటిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీని సీఎం జగన్ కలవడం సాధారణ విషయమని, అందులో ప్రత్యేకత ఏమీ లేదని చెప్పారు. సీఎంతో రహస్య ఒప్పందాలు చేసుకోవలసిన అవసరం లేదని, చట్టపరంగా రాష్ట్రానికి కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలతో పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయే పరిస్థితి ఏర్పడిందని.. భవిష్యత్‌లో రాష్ట్రం ఇబ్బందులు ఎదుర్కొనబోతోందని తెలిపారు.

జగన్ సూచనతోనే బొత్స మాట్లాడారేమో! : టీజీ

ఎన్‌డీఏలో వైసీపీ చేరికపై సీఎం జగన్ సూచనతోనే మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడి ఉంటారని బీజేపీ ఎంపీ టీజీ వెంకటేశ్ అన్నారు. అయితే ఈ విషయమై బీజేపీ అధిష్ఠానం నుంచి తమకెలాంటి ఆదేశాలు అందలేదన్నారు. నాయకత్వం ఆదేశానుసారం నడుచుకోవడానికి తాము సిద్ధమేనని శనివారం కర్నూలులో మీడియాతో అన్నారు.

జగన్ ప్రకటిస్తేనే విశ్వసించాలి

- వైసీపీ అవసరం బీజేపీకి రావచ్చు!
- రాజ్యసభలో దానికి బలం లేదు..రేపు మా బలం పెరుగుతుంది
- అప్పుడు హోదా కోసం ఒత్తిడి తెస్తాం: మంత్రి కొడాలి నాని వెల్లడి

విజయవాడ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ఎన్డీఏలో భాగస్వామ్యం కావచ్చని పిచ్చాపాటిగా ఎవరైనా మాట్లాడితే అది కరెక్టు కాదని పౌరసరఫరాల మంత్రి కొడాలినాని అన్నారు. తమ పార్టీ అధినేత వైఎస్ జగన్ నుంచి అలాంటి ప్రకటన వస్తేనే విశ్వసనీయతగా తీసుకోవాలని చెప్పారు. శనివారం విజయవాడలో ఆయన మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పరిస్థితులను బట్టి వైసీపీ అవసరం భవిష్యత్‌లో ఏర్పడవచ్చని తెలిపారు. రాజ్యసభలో ఆ పార్టీకి బలం తక్కువగా ఉందని, రానున్న రోజుల్లో వైసీపీ సభ్యుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని.. బిల్లులను పాస్ చేయించుకునేందుకు తమ పార్టీ మద్దతు బీజేపీకి అవసరమవుతుందని చెప్పారు. అప్పుడు ప్రత్యేక హోదాను లేవనెత్తి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి సాకారం చేసుకునేందుకు కృషి చేస్తామనన్నారు. ప్రత్యేక హోదా ఇస్తామని నాడు బీజేపీ చెప్పిందని.. ఇవ్వాల్సిందేనని చెప్పారు. 'ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ ముగ్గురూ కలిసినప్పుడు వేదికలపై హోదా ఇస్తామని హామీ ఇచ్చారు. తర్వాత దాని బదులు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామంటే వద్దంటే ఎలాగని ఇవే పార్టీలు అన్నాయి. ఇలాంటి యూటర్న్‌లు వైసీపీ ఎప్పుడూ తీసుకోలేదు. ఎన్నికల ముందు మెజారిటీ ఎంపీ సీట్లు వస్తే .. కేంద్రంలో అధికారంలోకి వచ్చే పార్టీపై ఒత్తిడి తీసుకొచ్చి హోదాను సాధించుకోవచ్చని మా అధినేత భావించారు. బీజేపీ సంపూర్ణ మెజారిటీ సాధించడంతో వైసీపీ అవసరం లేకుండా పోయింది. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రంతో ఘర్షణపడడం కంటే ప్రత్యేక హోదా ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ పోరాడదామని జగన్ చెబుతున్నారు' అని తెలిపారు.

లోకం తీరు



ఎండలు పెరిగాయి!

విశాఖపట్నం, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఒక్కసారిగా ఎండలు పెరిగాయి. ఒకవైపు రాత్రిపూట చలి తీవ్రత కొనసాగుతున్నా, మరోవైపు పగటి పూట ఎండలు రారెత్తిస్తున్నాయి. రాయలసీమ, దక్షిణ కోస్తాల్లో ఉదయం నుంచే ఎండ తీవ్రత నెలకొంది. శనివారం కర్నూలులో 37, అనంతపురంలో 36, గన్నవరంలో 35 డిగ్రీలు నమోదైంది. కాగా వాయువ్య దిశ నుంచి గాలులు వీస్తుండడంతో రాత్రి సమయాల్లో చలి తీవ్రత కొనసాగింది. ఆరోగ్యవరంలో 16 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రెండు, మూడు రోజుల్లో ఎండతీవ్రత కొనసాగి పగటి ఉష్ణోగ్రతలు స్వల్పంగా పెరిగే అవకాశమున్నట్లు వాతావరణ అధికారి ఒకరు తెలిపారు.

ఒత్తిడి వద్దు.. ఉల్లాసంగా పరీక్షలు రాయండి

సీబీఎస్ఈ బోర్డు పరీక్షలను ఉల్లాసంతో రాయండి. ఏ మాత్రం ఒత్తిడికి లోను కావొద్దు. నెలల తరబడి మీరు పడిన శ్రమతో ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. పిల్లలు ఏం కోరుకుంటున్నారో గమనించడానికి తల్లిదండ్రులు సమయం కేటాయించాలి. వారి ఇష్టానుసారమే నడుచుకోవాలి.

- ప్రధాని మోదీ

ఎన్పీఆర్ ప్రకారం నాకూ 'నిర్బంధం' తప్పకపోవచ్చు..

జాతీయ జనాభా పట్టిక(ఎన్పీఆర్)ను పరిగణనలోకి తీసుకుంటే నన్ను కూడా నిర్బంధ శిబిరానికి పంపొచ్చు. ఎందుకంటే చాలా మందిలాగే నా తల్లిదండ్రుల జన్మస్థలం ఎక్కడో నాకు తెలియదు. ఎన్పీఆర్ ప్రకారం పూర్తి వివరాలు ఇవ్వకుంటే నిర్బంధ శిబిరానికి పంపుతారు. ఆ వరుసలో నేను ముందుంటా.

- రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్

పచ్చని పరిసరాల్లో నివసించే మహిళల్లో ఆలస్యంగా మెనోపాజ్

లండన్, ఫిబ్రవరి 15 : పచ్చని పరిసరాల నడుమ జీవించే మహిళల్లో మెనోపాజ్ ఆలస్యంగా వస్తుందని బ్రిటన్ శాస్త్రవేత్తలు అంటున్నారు. 2వేల మంది మహిళల ఆరోగ్య స్థితిగతులపై అధ్యయనం అనంతరం వారు ఈవిషయాన్ని వెల్లడించారు. ఇతర మహిళలతో పోల్చితే.. మొక్కలు, చెట్లతో కూడిన ఆహ్లాదకర వాతావరణంలో నివసించే మహిళల్లో 1.4 ఏళ్లు ఆలస్యంగా మెనోపాజ్ వస్తోందని గుర్తించారు. వారికి సగటున 51.7 ఏళ్ల వయసులో మెనోపాజ్ వస్తుండగా, ఇతర మహిళల్లో 50 ఏళ్లకే ఆ దశ వస్తోందన్నారు. సాధారణంగా మనిషి ఒత్తిడికి గురైనప్పుడు అడ్రినల్ గ్రంథులు కార్టిజాల్ అనే హార్మోన్‌ను రక్తంలోకి విడుదలచేస్తాయి. హరిత పరిసరాల నడుమ జీవించే మహిళల్లో మానసిక ఒత్తిళ్లు తక్కువగా ఉన్నందున కార్టిజాల్ విడుదలయ్యే మోతాదు తగ్గి, సెక్స్ హార్మోన్ ఎస్ట్రాడియాల్ మోతాదు పెరిగిందని విశ్లేషించారు. ఫలితంగా మెనోపాజ్ రాక ఆలస్యమవుతోందన్నారు.

వ్యాయామం చేసే వారికి కిడ్నీ వ్యాధుల ముప్పు తక్కువ

హాంకాంగ్, ఫిబ్రవరి 15 : రోజూ వ్యాయామం చేసే వారికి కిడ్నీ వ్యాధుల ముప్పు చాలా తక్కువని చైనీస్ యూనివర్సిటీ ఆఫ్ హాంకాంగ్ శాస్త్రవేత్తలు అంటున్నారు. తైవాన్‌కు చెందిన 2 లక్షల మంది 18 ఏళ్లలోపు వారి ఆరోగ్య స్థితిగతులపై అధ్యయనం అనంతరం వారు ఈవిషయాన్ని వెల్లడించారు. ఇతరులతో పోల్చితే.. వ్యాయామం చేసేవారికి కిడ్నీ వ్యాధుల ముప్పు 9 శాతం తక్కువగా ఉంటుందని గుర్తించారు. వంశపారంపర్యంగా కిడ్నీవ్యాధుల ముప్పు ఉన్నవారు వారానికి 150 నిమిషాల ఏరోబిక్ వ్యాయామాలు లేదా 75 నిమిషాల ఇతరత్రా జిమ్ వర్క్ అవుట్‌లు చేయడం మంచిదని సూచించారు. ఇవి కూడా సాధ్యం కాకుంటే.. రోజూ ఒకగంట వాకింగ్ లేదా వారానికి 2 గంటల రన్నింగ్ చేస్తే కిడ్నీ సమస్యలు, హృద్రోగాల ముప్పు తగ్గుతుందన్నారు.

భృంగి కొనంపై మల్లన్న

శ్రీశైలం, ఫిబ్రవరి 15: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీశైలం మల్లికార్జున స్వామి భ్రమరాంబ సమేతుడై భృంగి భుజ స్కంధాలపై ఊరేగాడు. ఆలయ ప్రాంగణంలోని అలంకార మండపంలో వాహనాన్ని సుగంధ పుష్పాలతో అలంకరించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను అధిష్ఠింపజేసి ఆలయ అర్చకులు, వేదపండితులు ప్రత్యేక అర్చనలు, హారతి, పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ రాజగోపురం నుంచి ప్రారంభమైన గ్రామోత్సవం గంగాధర మండపం మీదుగా నందిమండపం వరకు సాగి, అక్కడి నుంచి వీరభద్రస్వామి ఆలయం దాకా కొనసాగింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం హంసవాహనంపై స్వామిఅమ్మవార్లు ఊరేగనున్నారు.

విదేశీ విద్యకు దీవెనేది?

(మొదటి పేజీ తరువాయి)

వచ్చిన తొమ్మిది నెలల్లో విదేశీ విద్యాదీవెనకు కేటాయించిన బడ్జెట్‌లో ఒక్క రూపాయినీ విడుదల చేయలేదు. దీంతో ఈ పథకాన్ని కొనసాగించే ఆసక్తి ప్రభుత్వానికి లేదా అనే అనుమానాలు బలపడుతున్నాయి.

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే అన్ని పథకాల్లాగే అప్పటికి ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణగా అమల్లో ఉన్న పథకం పేరును విదేశీ విద్యాదీవెనగా మార్చేశారు. తొలి బడ్జెట్‌లో ఈ పథకానికి నిధులూ కేటాయించాయి. బడ్జెట్ కేటాయింపు ఉండటంతో అధికారులు ఈబీసీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు జరిపి ఈ పథకం కోసం ఎనిమిది వందల మందిని ఎంపిక చేశారు. వారంతా కళ్ల నిండా కలలు నింపుకొని విదేశాలకు వెళ్లిపోయారు. అక్కడ యూనివర్సిటీల్లో చేరి..ఫీజులు కట్టి రీయింబర్స్‌మెంట్ కోసం ఎదురుచూశారు. ఎన్ని రోజులైనా వారి అక్కౌంట్లలో నిధులు జమకాకపోవడంతో అయోమయంలో పడ్డారు. ఇప్పటికే వెళ్లిన విద్యార్థుల్లో ఎక్కువ మందికి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో ఇక్కడినుంచి తల్లిదండ్రులు వారి ఫీజుల కోసం అప్పులు చేస్తూ.. ఆర్థిక సుడిగుండంలో చిక్కుకుపోయారు.

నేడు..

వేలాదిమంది ఈ పథకం కింద గత ఐదేళ్లలో ఇప్పటికే విదేశాల్లో చదువుకొంటున్నారు. ఏడాదికి రెండు విడతలుగా వారికి రాష్ట్ర ప్రభుత్వం సాయం అందితేనే తమ ఉన్నత చదువులను పూర్తి చేసుకోగలరు. లేదంటే పరాయి దేశంలో ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుపోతారు. గత ప్రభుత్వం ఇస్తున్నట్టే రూ.15 లక్షలు చొప్పున విద్యార్థుల విదేశీ విద్యకు ఖర్చుపెడతామని ఇస్తామని బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకం పేరు మార్చినా లబ్ధి యథాతథంగా అందిస్తే చాలునని అందరూ అనుకొన్నారు. పైగా ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు ఎక్కువగా ప్రయోజనం పొందే పథకం ఇది. దానివల్ల ఈ పథకాన్ని జగన్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగానే అమలు చేస్తుందని ఆశించారు. కానీ, కానీ, ఆ ఛాయలు ఏ కోశానా కనిపించడంలేదని ప్రభుత్వ వర్గాలే అంటున్నాయి. దీంతో లబ్ధి సగంలోనే ఆగిపోతుందా అనే దిగులు విద్యార్థులను, తమ పిల్లల భవిష్యత్తు ఏమవుతుందోననే బెంగ తల్లిదండ్రులను పీడిస్తోంది. పాత పథకాలకు కొత్త పేర్లు పెట్టడం, వాటి సైజును పెంచుతున్నట్టు ఆర్భాటంగా ప్రకటించుకోవడంలోని శ్రద్ధ వాటిని ఆ పేరుతోనైనా కొనసాగించడంలో కొత్త సర్కారుకు కొరవడుతున్నదనే విమర్శ తొలినుంచీ ఉంది. ఆ విమర్శలో నిజమే ఎక్కువగా ఉన్నదనేందుకు విదేశీ విద్యాదీవెనకు పట్టించిన గతే నిదర్శమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

నాడు..

విదేశాల్లో చదవడమంటే ఒకప్పుడు సగటు విద్యార్థికి గగనమే. ఆ గగనాన్ని నేలకు దించే విదేశీ విద్యా పథకంగురించి నాటి చంద్రబాబు ప్రభుత్వం ఆలోచించింది. అమెరికా, ఇంగ్లండ్ లాంటి దేశాల్లోని యూనివర్సిటీల్లో సీటు సంపాదించడం ఒక ఎత్తయితే, దానికి అవసరమైన వీసా, యూనివర్సిటీల్లో ఫీజులు, నివాసానికి అవసరమైన ఖర్చులు భరించడం సాధారణ, మధ్య తరగతి కుటుంబాలకు సాధ్యం కాని పని. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అయితే అది నిజంగా కలే. కొంత మందికి సీట్లు వచ్చి విదేశీ యూనివర్సిటీలు స్కాలర్‌షిప్పులు ఇచ్చినా... వీసా ప్రాసెసింగ్ ఖర్చు కూడా భరించలేని స్థితి! దాని కోసం అప్పట్లో ఆస్తులు అమ్మి చదివించేవారు. పేద, బీసీ, ఎస్సీఎస్టీ విద్యార్థులకు ఒకప్పటి కలగా ఉన్న విదేశీ విద్యను అప్పటి ప్రభుత్వం సాకారం చేసింది. అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, న్యూజిలాండ్, స్వీడన్, నెదర్లాండ్, ఫ్రాన్స్, డెన్మార్క్, రష్యా, ఫిలిప్పీన్స్, కజకిస్థాన్, చైనా దేశాల్లో చదువుకునేందుకు అవకాశం కల్పించారు. ఎంఎస్, ఎంబీబీఎస్, ఇతర పీజీ కోర్సులతో పాటు కొన్ని పీజీ డిప్లమో కోర్సులు, అన్నీ వృత్తివిద్యా కోర్సులు చదువుకునే అవకాశం కల్పించారు. ఏడాదిలో రెండుసార్లు విదేశీ విద్యకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఎస్సీఎస్టీలకు తొలుత ఈ పథకం అందించారు. వారికోసం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పేరుతో 2014-15 నుంచి విదేశీ విద్యకు చంద్రబాబు ప్రభుత్వం చేయూత అందించడం ప్రారంభించింది. ఆ ప్రభుత్వం దిగిపోయేనాటికి 491 మందికి రూ.51 కోట్లు దాకా ఖర్చు చేశారు. 2016-17 విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు అందిస్తున్నారు. బీసీలకు విదేశీ విద్యాదరణ పేరుతో 2016-17 ఏడాది నుంచి ఒక్కో విద్యార్థికి విదేశీ విద్య కోసం రూ.10 లక్షలు అందించారు. గత మూడేళ్లలో 1707 మంది బీసీ విద్యార్థులకు రూ.104 కోట్లు ఖర్చు పెట్టారు. ఈబీసీ విద్యార్థుల కోసం 2017-18 నుంచి ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం ప్రారంభించి 783 మందికి రూ.16 కోట్లు చెల్లించారు. కాపు విద్యార్థులు సుమారు 1500 మంది ఈ పథకం ద్వారా లబ్ధిపొందారు. ఈ వర్గాలతో పాటు మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా క్రిస్టియన్, ముస్లిం మైనారిటీలకు, కాపు కార్పొరేషన్ ద్వారా కాపు విద్యార్థులకు, బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణ విద్యార్థులకు విదేశీ విద్య కోసం రూ.10 లక్షలు అందిస్తున్నారు. పేద బ్రాహ్మణ విద్యార్థులకు ఈ పథకం వరంగా మారింది. అంతే కాదు.. ఎన్టీఆర్ విదేశీ విద్యా పథకం అన్ని వర్గాల్లో చైతన్యాన్ని తీసుకొచ్చింది. ఇంగ్లీషు మాట్లాడగలిగి మెరిట్ కలిగిన విద్యార్థులు స్వయంగా ఆన్‌లైన్‌లో విదేశీ యూనివర్సిటీలు నిర్వహించే ఎంట్రన్స్ పరీక్షల్లో నెగ్గి సీటు సంపాదించుకొనేలా ఈ పథకం ప్రోత్సహించింది. ఈ విద్యార్థులు విదేశాల్లో ఆయా విద్యాసంస్థల్లో అడ్మిషన్ అయిన తర్వాత కూడా ఏడాది లోపు దరఖాస్తు చేసుకున్న వారందరికీ ప్రభుత్వం స్కాలర్‌షిప్పును అందించేది. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడంతో పాటు అంచలంచెలుగా అన్నీ ప్రక్రియలు వేగవంతంగా నిర్వహించేవారు. విద్యార్థికి ఎలాంటి ప్రాసెసింగ్ చార్జీ లేకుండా రూ.10 లక్షల స్కాలర్‌షిప్పు నేరుగా విద్యార్థుల అక్కౌంట్లలో జమ చేశారు. విదేశాల్లో కోర్సులో చేరి, ఫీజులు చెల్లించిన వెంటనే.. వాటి మాఫీకోసం రూ.5 లక్షలు మంజూరుచేశారు. మొదటి సెమిస్టర్ ఫలితాలు వచ్చిన తర్వాత మిగిలిన రూ.5 లక్షలు అక్కౌంట్‌కు బదిలీ చేశారు. అనంతర కాలంలో ఈ పథకం సైజును పెంచి.. ఒక్కో విద్యార్థికి రూ. 15 లక్షలు చేశారు.

పత్రాలు అందుకుంటున్న గోకరాజు గంగరాజు, వెంకటాచార్యులు

శ్రీమధుభయ్యా వేదాంతాచార్య ట్రస్టుకు
భూమి అప్పగింత

తాడేపల్లి టౌన్, ఫిబ్రవరి 15: తాడేపల్లి పట్టణంలోని మధుభయ్యా వేదాంతాచార్య ట్రస్టుకు ప్రభుత్వం భూమిని అప్పగించింది. నీతానగరం శ్రీవిజయకీలాద్రి దివ్యక్షేత్రంలో శ్రీవైష్ణవ సమూహ దేవాలయాలు, శ్రీమద్ భగవత్ రామానుజాచార్యుల వారి భారీ విగ్రహ ప్రతిష్ఠకు భూమి అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబరు 17 విడుదల చేసింది. శనివారం శ్రీమధుభయ్యా వేదాంతాచార్య ట్రస్టుకు ఎ.40.44సెంట్లు విస్తీర్ణం గల భూమిని మధుభయ్యా వేదాంతాచార్య ట్రస్టు గౌరవ ఛైర్మన్, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు, జీయర్ ఆశ్రమ నిర్వాహకులు వెంకటాచార్యులకు భూమిని స్వాధీనపరుస్తూ తహసీల్దార్ వాకా శ్రీనివాసులు రెడ్డి పత్రాలు అప్పగించారు.

'పోలవరాన్ని' పరిశీలించిన జీఎస్ఐ డైరెక్టర్

పోలవరం, ఫిబ్రవరి 15: జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) డెరెక్టర్ అజయ్ కుమార్ శనివారం పోలవరం ప్రాజెక్టును పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో అతి ప్రధానమైన స్పిల్‌వే నిర్మాణంలో స్పిల్‌వేకు ఇరువైపులా నిర్మించాల్సిన కీ బాక్సులు, వాల్స్ నిర్మాణాల్లో పలు అంశాలను పరిశీలించి వాటి నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు. వాటి నిర్మాణంలో రాతి పటిష్టతను పరిశీలించేందుకు శాంపిల్స్ సేకరించారు.

సిట్‌లో మరో ముగ్గురు సభ్యులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): విశాఖలో భూముల ఆక్రమణ, రికార్డుల ట్యాంపరింగ్‌పై విచారణకు ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)లో ప్రభుతత్వం మరో ముగ్గురు సభ్యులను నియమించింది. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన రిటైర్డు ఐఏఎస్ అధికారి కె.దుర్గానంద ప్రసాదరావు, నగర సీపీ ఆర్‌కే మీనా, అటవీ శాఖ ముఖ్య సంరక్షణాధికారి (సీసీఎఫ్) రాహుల్‌పాండేలను సభ్యులుగా నియమించినట్లు సిట్ చీఫ్ విజయ్‌కుమార్ తెలిపారు.

పేదల భూములు లాక్కోవద్దు!

▸▸ సీఎంకు ఎమ్మెల్యే ఏలూరి లేఖ

అమరావతి, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి):"పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ పేరుతో నిరుపేదల భూములు లాక్కొంటున్నారు. పేదల పొట్ట కొట్టి వైసీపీ నేతల జేబులు నింపాలన్న జగన్ దుర్మార్గపు ఆలోచనలు అప్రజాస్వామికం" అని పర్చూరు టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మండిపడ్డారు. శనివారం సీఎం జగన్‌కు ఆయన బహిరంగ లేఖ రాశారు. ఇళ్ల స్థలాల పంపిణీ సాకుతో నిరుపేదల భూము లు బలవంతంగా లాక్కోవడాన్ని టీడీపీ ఖండిస్తోందని పేర్కొన్నారు.

జగన్ ఓ నియంత

▸▸ పేదల భూముల లాక్కోవడం సమంజసమా!: అనిత

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 15: సీఎం జగన్మోహన్‌రెడ్డికి నిరుపేదల ఉసురు తగులుతుంది. ఏ గత్యంతరం లేని దళితులు, బీసీలకు గత ప్రభుత్వాలిచ్చిన డి.పట్టా భూములను బలవంతంగా లాక్కోవడం ఎంత వరకూ సమంజసం? ప్రభుత్వాలు మారితే చట్టాలు కూడా మారిపోతాయా?" అని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత ప్రశ్నించారు. శనివారం విశాఖపట్నం జిల్లా ఎస్.రాయవరం మండలం పెదగుమ్ములూరులో ఆమె మాట్లాడారు. సీఎం జగన్ ఒక నియంతలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కరెంటు బిల్లులకు రేషన్ కార్డులు, పింఛన్లను ముడిపెట్టడం సమంజసం కాదన్నారు.

బీసీల జనగణనపై అసెంబ్లీలో
తీర్మానం చేయాలి

▸▸ కేశన శంకరరావు

గుంటూరు, ఫిబ్రవరి 15 : బీసీల జనగణన కులాల వారీగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు డిమాండ్ చేశారు. గుంటూరులో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల జనగణన కులాల వారీగా చేయాలని ఇప్పటికే మహారాష్ట్ర, ఒడిశా, బీహార్ రాష్ట్రాల అసెంబ్లీలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపారని గుర్తు చేశారు.

ట్విటర్‌లో టీడీపీ

హోదా రైలు జీవిత కాలం లేటు: అచ్చెన్నాయుడు

'మీరు తీసుకొస్తామన్న ప్రత్యేక హోదా రైలు జీవిత కాలం లేటు. కేంద్రం ఇస్తానన్న రైల్వే జోన్ మీ చేతకాని తనం వల్ల పట్టాలెక్కలేదు. మెడలు వంచుతామంటూ మోదీ కాళ్లపై మోకరిల్లుతున్నారు. ప్రత్యేక హోదా తెస్తామన్న మాట తప్పారు. మడమా తిప్పారు" అని టీడీఎల్పీ ఉప నేత కే అచ్చెన్నాయుడు శనివారం ట్వీట్ చేశారు.

బుగ్గన గాలి మాటల మంత్రి: కేఈ ప్రభాకర్

"మంచి వినకు, చూడకు, మాట్లాడకు... అని జగన్ చెప్పిన మాటలనే తూచా తప్పకుండా గాలి మాటల మంత్రి బుగ్గన ఫాలో అవుతున్నారు. ఐటీ దాడుల వాస్తవాలు తెలుసుకోకుండా గుడ్డ కాల్చి మొహం మీద వెయ్యాలని బుగ్గన తన దైన స్టయిల్‌లో పులిహోర కలిపే ప్రయత్నం చేశారు. ప్రతి శుక్రవారం కోర్టు ముందు నిలబడే జగన్.. తన కేసులపై స్పందించాలని, ప్రజలకు సమాధానం చెప్పాలని బుగ్గన డిమాండ్ చేయాలి. 8 నెలల్లో రూ.50 వేల కోట్లు అప్పు చేసి, రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసిన జగన్‌ని బుగ్గన నిలదీయాలి. అమరావతిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందంటూ 9 నెలలుగా ఆధారాలు చూపడం చేతకాని వాడు జగన్ అని బుగ్గన చెప్తున్నట్లుంది" అని టీడీపీ ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ ట్వీట్ చేశారు.

ఆశ్రమ స్థలంపై వైసీపీ నేతల కన్ను

▸▸ ప్రముఖుడితో నిర్వాహకుడికి బెదిరింపు?

విశాఖపట్నం, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): విశాఖ నగరంలోని వెంకోజీపాలెంలో జ్ఞానానంద ఆశ్రమం కబ్జాకు అధికార పార్టీ నేతలు కొందరు ప్రయత్నిస్తుండం కలకలం రేపుతోంది. అధికార పార్టీతో అంటకాగుతున్న ఓ ప్రముఖుడి నుంచి ఈ వ్యవహారంలో జ్ఞానానంద ఆశ్రమ నిర్వాహకుడు పున్నయ్య స్వామికి బెదిరింపులు వస్తున్నాయని విశ్వసనీయ సమాచారం. వెంకోజీపాలెంలో ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న జ్ఞానానంద ఆశ్రమం భూమిని స్వాధీనం చేసుకోవాలని కొందరు చాలాకాలం నుంచి ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో గతంలో కొందరు వ్యక్తులు స్వామిపై దాడి చేశారు. అయితే శ్మశానానికి రోడ్డు విషయంలో గ్రామస్థులు, ఆశ్రమానికి మధ్య వివాదం కొనసాగుతోంది. ఆశ్రమం అభివృద్ధికి పున్నయ్యస్వామి తనకున్న పలుకుబడి ఉపయోగిస్తున్నారు. కాగా విశాఖ రాజధానిగా ప్రకటించిన నేపథ్యంలో నగరంలో స్థలాలకు విలువ పెరిగింది. జాతీయ రహదారి పక్కనే ఆశ్రమం ఉండడంతో అధికార పార్టీ నేతల కన్ను దీనిపై పడినట్టు సమాచారం. ఇందుకు స్థానికంగా ఉన్న కొందరు నేతలను ముందు పెట్టి అసలు కథను తెరపైకి తీసుకువచ్చారు. తొలుత కొందరు నేతలు ఆశ్రమానికి వెళ్లి చర్చించగా.. పున్నయ్యస్వామి అంగీకరించలేదని తెలిసింది. ఈ నేపథ్యంలో వైసీపీలో చక్రం తిప్పే ప్రముఖుడిని రంగంలోకి దింపారని.. జ్ఞానానంద ఆశ్రమాన్ని అప్పగించకపోతే ఇబ్బందులు వస్తాయని ఆయన హెచ్చరించారని విశ్వసనీయ సమచారం. దీంతో అప్రమత్తమైన పున్నయ్య స్వామి టీడీపీ ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వాసుపల్లి గణేష్‌కుమార్‌లను కలిసి జరిగినదంతా వివరించగా.. బెదిరింపులకు భయపడవద్దని అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చినట్టు తెలిసింది.

బిల్లులు రాక రైతు ఆత్మహత్య

▸▸ టీడీపీ హయాంలో రూ.1.5 కోట్ల కాంట్రాక్టు పనులు

▸▸ కొత్త ప్రభుత్వంలో బిల్లులు రాక పెరిగిన ఒత్తిళ్లు

ఆత్మకూరు, ఫిబ్రవరి 15: కర్నూలు జిల్లా ఆత్మకూరు మండలం శ్రీపతిరావుపేటకు చెందిన పరమేశ్వరయ్య(63) అనే రైతు అప్పులభారంతో శుక్రవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నారు. గ్రామస్థుల కథనం ప్రకారం.. పరమేశ్వరయ్య తనకు ఉన్న ఎకరా పొలంతో పాటు 19 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగుచేసేవారు. గత ఏడాది పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది కూడా 20 ఎకరాల్లో సాగు చేయగా ఆశించినస్థాయిలో దిగుబడులు రాలేదు. మరోవైపు టీడీపీ ప్రభుత్వ హయాంలో పరమేశ్వరయ్య రూ.1.5కోట్లకు పైగానే గ్రామాల్లో కాంట్రాక్ట్ పనులను దక్కించుకుని సీసీరోడ్లు నిర్మించారు. ప్రభుత్వం మారడంతో రూ.30లక్షల దాకా బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. అప్పులవాళ్ల ఒత్తిడి తట్టుకోలేక ఉరి వేసుకున్నారు.

బ్రదర్ అనిల్‌కు తప్పిన ప్రమాదం

▸▸ అదుపుతప్పిన కారు.. కృష్ణాజిల్లాలో ఘటన

జగ్గయ్యపేటరూరల్, ఫిబ్రవరి 15: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బావ, ప్రముఖ సువార్త ప్రసంగీకుడు బ్రదర్ అనిల్‌కుమార్‌కు శనివారం త్రుటిలో పెద్ద ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న కారు కృష్ణాజిల్లా జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లి వద్ద జాతీయ రహదారి నుంచి మార్జిన్ దాటి కందకంలోకి దూసుకుపోయి బండరాయిని ఢీకొట్టి ఆగింది. కారులో బెలూన్‌లు తెరుచుకోవటంతో ఆయన సురక్షితంగా బయటపడ్డారు. హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గాన కారులో విజయవాడ వస్తుండగా తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో డ్రైవర్ నిద్రమత్తు కారణంగా కారు అదుపుతప్పినట్లు సమాచారం. డ్రైవర్, గన్‌మెన్లకు స్వల్పగాయాలవ్వగా, అనిల్‌కు ఎలాంటి గాయాలూ కాలేదని తెలిసింది. ప్రమాద విషయం తెలియగానే ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే సామినేని ఉదయభాను హుటాహుటిన సంఘటనా ప్రాంతానికి వెళ్లి ఆయన్ను మరో వాహనంలో విజయవాడ తీసుకువెళ్లారు. బ్రదర్ అనిల్ ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకని వెళ్లిపోయినట్లు తెలిసింది.

రేపటి నుంచి పొగాకు కొనుగోళ్లు

▸▸ యడ్లపాటి రఘునాథబాబు

గుంటూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో 2020 పొగాకు కొనుగోళ్లు ఈ నెల 17 నుంచి ప్రారంభిస్తున్నట్లు బోర్డు చైర్మన్ యడ్లపాటి రఘునాథబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 2019-20లో 132 మిలియన్ కిలోల పొగాకు ఉత్పత్తికి బోర్డు ఆమోదం తెలిపిందన్నారు. వాతావరణం అనుకూలించకపోవడం, అకాల వర్షాల వలన ఈ ఏడాది పొగాకు ఉత్పత్తి 125-130 మిలియన్ కిలోలు వచ్చే అవకాశం ఉందన్నారు.

గుడివాడలో ఐటీ సోదాలు

గుడివాడ, ఫిబ్రవరి 15: టీడీపీ సీనియర్ నేత, గుడివాడ మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ఆయన బంధువుల ఇళ్లపై ఐటీ శాఖ ఏకకాలంలో దాడులు చేసింది. విజయవాడ రేంజ్ ఆదాయపు పన్నుశాఖ కమిషనర్ అనిల్, సహాయ కమిషనర్ హరికృష్ణన్ సంయుక్త ఆధ్వర్యంలో అధికారుల బృందం శుక్రవారం రాత్రినుంచి శనివారం సాయంత్రం వరకూ సోదాలు నిర్వహించారు. కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం.

'భూసేకరణ' భయంతో
అసైన్డ్ రైతు మృతి!

బాలరాజు

▸▸ తహసీల్దారు బెదిరించారని కుటుంబ సభ్యుల ఫిర్యాదు

గొల్లప్రోలు రూరల్, ఫిబ్రవరి 15: తూర్పుగోదావరి జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలులో సత్యాడ బాలరాజు(46) అనే అసైన్డ్ రైతు శనివారం గుండెపోటుతో మరణించాడు. బాలరాజుకు రెండు ఎకరాలు, అతని భార్య రాజకుమారి పేరిట 2 ఎకరాలకు అప్పటి జిల్లా కలెక్టర్ డి.ఫారం పట్టాలు ఇచ్చారు. ప్రభుత్వ ఇళ్లస్థలాల కోసం.. వీరి డి.ఫారం పట్టా భూములు సేకరించేందుకు అధికారులు ప్రతిపాదించడంతో బాలరాజు మనోవేదనకు గురయ్యాడు. ఈ నేపథ్యంలో శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించాడు. సంతకం చేయాలని, లేకుంటే పోలీసులతో వచ్చి భూమిని స్వాధీనం చేసుకుంటామని గొల్లప్రోలు తహసీల్దార్ ఇటీవల బాలరాజును బెదిరించినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. బాధ్యులైన రెవెన్యూ అధికారులపై కేసు నమోదు చేయాలని బాలరాజు కుమార్తె సత్యప్రియ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

దూసుకొచ్చిన మృత్యువు

రెండు మోటారుసైకిళ్లు ఢీ: ఇద్దరి దుర్మరణం

చేజర్ల, ఫిబ్రవరి 15: మృత్యువు ఎప్పుడు, ఎలా వస్తుందో తెలియదు. ఆ సమయం రాగానే ఎవరినైనా మృత్యుదేవత తన కౌగిల్లోకి లాగేసుకుంటుంది. దీనికి బలంచేకూర్చే ఘటన నెల్లూరు జిల్లాలో జరిగింది. నవ్వుతూ తుళ్లుతూ మోటార్ సైకిళ్లపై రివ్వున సాగిపోతున్న యువకులను రోడ్డుపై గుంత మృత్యువై కబళించింది. కోవూరుకు చెందిన కృష్ణ(34) తన స్నేహితులు అప్పన్న, వెంకటేష్‌తో కలిసి శనివారం మధ్యాహ్నం పెంచలకోన నుంచి తిరిగి వస్తుండగా.. అదే సమయంలో పొదలకూరుకు చెందిన సయ్యద్ సుకూర్(32), రాజారెడ్డి ఆదురుపల్లి వైపు వస్తున్నారు. చేజర్ల మండలం నూతక్కివారికండ్రిక వద్దకు వచ్చేసరికి రోడ్డుపై ఉన్న గుంతను తప్పించే ప్రయత్నంలో రెండు మోటారుసైకిళ్లు ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సయ్యద్ సుకూర్, కృష్ణ అక్కడికక్కడే మృతి చెందగా.. రాజారెడ్డి, అప్పన్న, వెంకటేష్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో నెల్లూరు తరలించారు. ఎస్ఐ క్రాంతికుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లారీని ఢీకొన్న ఆటో..
ముగ్గురి మృతి

తాడేపల్లి టౌన్, ఫిబ్రవరి 15: గుంటూరు జిల్లా తాడేపల్లి పట్టణ పరిధిలోని కనకదుర్గమ్మ వారధి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. రాజమండ్రి నుంచి సింగరాయకొండకు ఐరన్ గడ్డర్ల లోడుతో వెళుతున్న లారీని రోడ్డు పక్కన నిలిపిన డ్రైవర్, క్లీనర్ టీ తాగి వచ్చి.. లోడుకు కట్టిన తాళ్లు వదులుకావడంతో బిగించేందుకు లారీ వెనుక నిలబడ్డారు. అదే సమయంలో షామియానాల లోడుతో వస్తున్న ఆటో... లారీని వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన లారీ డ్రైవర్ మల్లారెడ్డి (50), క్లీనర్ బ్రహ్మయ్య (56) గడ్డర్ల మధ్య ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతిచెందగా.. ఆటోలో కూర్చున్న విజయవాడ రాణిగారితోటకు చెందిన గన్నమనేని ప్రభాకర్ (42) కూడా దుర్మరణం పాలయ్యాడు. ఆటోలో ప్రయాణిస్తున్న మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేటి నుంచి శ్రీకాళహస్తిలో
మహాశివరాత్రి ఉత్సవాలు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 15: చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 28వ తేదీ వరకు జరగనున్న ఈ ఉత్సవాల కోసం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఎక్కడా లేనివిధంగా ఇక్కడ భక్తుడికే తొలిపూజ నిర్వహించడం ఆనవాయితీ. పరమశివుడి భక్తుడైన భక్త కన్నప్ప ఆలయంలో ఆదివారం ధ్వజారోహణం చేసిన తర్వాత సోమవారం స్వామివారి ఆలయంలో ధ్వజారోహణం నిర్వహిస్తారు. 17న స్వామివారి ధ్వజారోహణం, పంచమూర్తుల పురవిహారం, 18 ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి భూత, చిలుక వాహన సేవలు, 19 ఉదయం హంస, యాళి వాహన సేవలు, రాత్రి రావణాసుర, మయూర వాహన సేవలు, 20 ఉదయం హంస, చిలుక వాహన సేవలు, రాత్రి శేష, యాళి వాహన సేవలు, 21న మహాశివరాత్రి నాడు ఉదయం ఇంద్ర విమానం, రాత్రి నంది, సింహ వాహన సేవలు, 22 ఉదయం రథోత్సవం, రాత్రి తెప్పోత్సవం, 23 ఉదయం నంది, కామధేను వాహన సేవలు, రాత్రి గజ, సింహ వాహన సేవలు, 24వ తేదీ తెల్లవారుజాము 3 గంటలకు స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం, 25 ఉదయం 8 గంటలకు కైలాసగిరి ప్రదక్షిణ, సాయంత్రం అశ్వ, సింహ వాహన సేవలు, 26న ధ్వజావరోహణం, 27న పల్లకీ సేవ, 28న ఏకాంత సేవలు నిర్వహిస్తారు.

రంగనాయకస్వామి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

స్వామి వారికి పట్టువస్త్రాలు తీసుకువస్తున్న జస్టిస్ జయసూర్య

రాచర్ల, ఫిబ్రవరి 15: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జయసూర్య శనివారం ప్రకాశం జిల్లాలోని నెమలిగుండ్ల రంగనాయకస్వామిని దర్శించుకున్నారు. స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి చెన్నకేశవరెడ్డితో పాటు అర్చకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఆయనతోపాటు మార్కాపురం, ఒంగోలు, గిద్దలూరు కోర్టు న్యాయమూర్తులు కూడా స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు.

ఆర్కే RK

కొత్తపలుకు

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను ముఖ్యమంత్రి జగన్ కలుసుకోవడంపై రకరకాల వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. తనను కలిసిన వారు అడిగే అంశాలపై సానుకూల నిర్ణయం తీసుకోవడం ఇష్టం లేనప్పుడే "అమిత్‌షాను కలవండి.." అని ప్రధాని మోదీ సూచిస్తారని బీజేపీ నాయకులు చెబుతుంటారు. అయితే తమ ముఖ్యమంత్రి కేంద్ర పెద్దలను కలవడంపై ఎన్ని ప్రచారాలు జరిగినా, ఏమి జరగబోతున్నదన్నది వారం రోజుల్లో మీరే చూస్తారుగా అని మంత్రి బొత్స నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. ఎన్‌డీఏలో చేరే విషయమై వైసీపీ నాయకులు ఇస్తున్న సంకేతాలు నిజమయ్యే పక్షంలో శాసనమండలి రద్దుకు కేంద్ర ప్రభుత్వం సహకరించే అవకాశం ఉంది. ఈ రెండు పార్టీల కలయికపై స్పష్టత వచ్చిన తర్వాత ఏపీ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలు తెరపైకి వచ్చే అవకాశం లేకపోలేదు.

యూట్యూబ్‌లో 'కొత్త పలుకు' కోసం QR Code scan చేయండి

ఐటీ.. అసలు నిజం!

'నిజం చెప్పులేసుకునే లోపు అబద్ధం ఊరంతా చుట్టి వస్తుంది' అని అంటారు. దేశంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో చోటుచేసుకున్న ఆదాయపు పన్ను శాఖ సోదాల నేపథ్యంలో వైసీపీ–టీడీపీ నాయకుల మధ్య శుక్రవారంనాడు సాగిన మాటల యుద్ధం ఈ సామెతను గుర్తు చేస్తున్నది. ఢిల్లీ నుంచి వచ్చిన ఐటీ శాఖ ప్రత్యేక బృందాలు రెండు తెలుగు రాష్ట్రాలలో ఆరు రోజుల పాటు సోదాలు నిర్వహించాయి. దాదాపు రెండు వేల కోట్ల రూపాయలను దారి మళ్లించినట్టు నిర్ధారణ అయ్యిందనీ, సోదాలలో భాగంగా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసిన శ్రీనివాస్ నివాసంలో కూడా తనిఖీలు చేశామనీ ఆ తర్వాత ఐటీ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. చంద్రబాబు పేరును ఆ ప్రకటనలో నేరుగా ప్రస్తావించకుండా ఒక ప్రముఖ వ్యక్తి అని పేర్కొన్నారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ దుమారం చెలరేగింది. ఆదాయపు పన్ను శాఖ ప్రకటించిన రెండు వేల కోట్ల రూపాయలు చంద్రబాబువేననీ, ఆ డబ్బంతా శ్రీనివాస్ ఇంట్లోనే దొరికిందనీ ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సొంత మీడియాలో ప్రచురించడం, దానిపై మంత్రులు, వైసీపీ నాయకులు విలేకరుల సమావేశాలు ఏర్పాటుచేసి ఆరోపణలు గుప్పించడం తెలిసిందే. అంతటితో ఆగకుండా కేంద్ర పెద్దల ఆదేశాలతోనే ఐటీ దాడులు జరిగాయనీ, చంద్రబాబు జైలుకు వెళ్లక తప్పదని కూడా ప్రచారం చేశారు. ప్రత్యర్థి రాజకీయ పార్టీగా వైసీపీ అలాంటి ఆరోపణలు చేయడాన్ని తప్పుబట్టలేం. ఈ నేపథ్యంలో అసలు వాస్తవాలు ఏమిటో తెలుసుకోవడానికి ఐటీ శాఖ అధికారులను సంప్రదించగా.. విస్మయం కలిగించే విషయాలు వెలుగుచూశాయి. శ్రీనివాస్ నివాస గృహంతో పాటు పలు ఇన్‌ఫ్రా కంపెనీలలో జరిపిన సోదాలకు, కేంద్ర ప్రభుత్వ పెద్దలకు సంబంధం లేదని స్పష్టం అయ్యింది. వ్యాపార పరమైన ద్వేషాలు, అసూయతో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగానే ఈ సోదాలు జరిగినట్టు ఆదాయపు పన్ను శాఖ వర్గాలు వెల్లడించాయి. సోదాలు జరిగిన కంపెనీల టర్నోవర్ అంతా కలిపి కూడా రెండు వేల కోట్ల రూపాయలు ఉండదనీ, సబ్ కాంట్రాక్టర్ల టర్నోవర్‌ను కూడా కలుపుకొని రెండు వేల కోట్ల రూపాయలు లెక్క చెబుతున్నారనీ ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఇక శ్రీనివాస్ ఇంట్లో రెండున్నర లక్షల రూపాయల నగదు మాత్రమే లభించిందనీ, నిబంధనల ప్రకారం ఎవరైనా మూడు లక్షల వరకు నగదు ఉంచుకోవచ్చుననీ, ఆ కారణంగా శ్రీనివాస్ ఇంట్లో లభించిన నగదును కూడా తిరిగి ఇచ్చివేయడం జరిగిందనీ ఐటీ శాఖ వర్గాలు తెలిపాయి. ఆయన ఇంట్లో లభించిన పత్రాలు, ఇతరత్రా సమాచారం ఆధారంగా చంద్రబాబుపై కేసు పెట్టలేమని ఆ వర్గాలు వివరించాయి. లోకేశ్ మిత్రుడు కిలారు రాజేశ్ ఇంట్లో ఆ మాత్రం నగదు కూడా లభించలేదని స్పష్టం చేస్తున్నాయి. కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి లక్ష్యంగా చేసిన ఫిర్యాదు మేరకు ఈ సోదాలు జరిగాయనీ, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సన్నిహితంగా ఉండే ప్రతిమా శ్రీనివాస్ కంపెనీలో కూడా సోదాలు జరిగాయనీ ఆ వర్గాలు వెల్లడించాయి. ప్రతిమా శ్రీనివాస్ విషయానికి వస్తే.. ఆయన సోదరుడు, మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌ను అధికారులు లక్ష్యంగా చేసుకున్నారని తెలిసింది. అయితే అన్నదమ్ముల మధ్య నగదు లావాదేవీలు జరిగినట్టు ఆధారాలు మాత్రం లభించలేదు. తెలుగుదేశం నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి కంపెనీలో మాత్రం పన్ను చెల్లించకుండా నగదు మార్పిడి జరిగినట్టు కొన్ని ఆధారాలు లభించాయని అధికారవర్గాలు తెలిపాయి. ఢిల్లీ నుంచి విడుదల అయిన ప్రకటనలో పేర్కొన్నట్టు రెండు వేల కోట్ల అక్రమ లావాదేవీలు జరిగాయని రుజువు చేయడానికి తగిన పత్రాలు కూడా లభించలేదని స్పష్టంచేస్తున్నారు. వాస్తవం ఇది కాగా.. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఇరికించడం కోసం బీజేపీ పెద్దల అనుమతితోనే ఈ సోదాలు జరిగినట్టు తొలుత ప్రచారం చేశారు. చంద్రబాబు మాజీ పీఎస్ శ్రీనివాస్ ఇంట్లో ఏకంగా రెండు వేల కోట్ల రూపాయలు దొరికాయని శుక్రవారం నుంచి ప్రచారం మొదలెట్టారు. దీంతో ఉలిక్కిపడిన తెలుగుదేశం నాయకులు అదంతా అవాస్తవం అని అంటూనే.. జగన్మోహన్‌రెడ్డిపై ఉన్న కేసుల చిట్టాను ఉటంకించారు. మొత్తం మీద ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన రాజకీయ పార్టీల నేతలు ఒకరిపై మరొకరు బురద జల్లుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పెద్దలకు కూడా ఇదే కావాలి. అవినీతి కేసులతో జగన్మోహన్‌రెడ్డి, అవినీతి ఆరోపణలతో చంద్రబాబు గబ్బుపట్టిపోతే, ఆ పరిస్థితిని ఆసరాగా చేసుకుని ఆంధ్రప్రదేశ్‌లో బలపడాలని బీజేపీ నాయకులు భావిస్తున్నారు. నిజానికి ఈ ఇరువురు నాయకులపై అవినీతి మరక అంటించడం వల్ల వారిద్దరికీ కొత్తగా వచ్చే నష్టం ఏమీ లేదు. జగన్మోహన్‌రెడ్డిపై అవినీతి కేసులు విచారణలో ఉన్న విషయం తెలిసి కూడా ప్రజలు ఆయనకు అధికారం అప్పగించారు. గత ప్రభుత్వంలో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని ప్రచారం జరగడంతో చంద్రబాబును ఓడించారు. ఇప్పుడు చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నారు. ఆయనపై కొత్తగా అవినీతి ఆరోపణలు చేసినా రాజకీయంగా కలిగే నష్టం ఏమీ ఉండదని గత అనుభవాలు చెబుతున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నవారిపై కేసులు పెట్టడం వల్ల వారికి సానుభూతి లభించడాన్ని మనం చూశాం. జగన్మోహన్‌రెడ్డి విషయంలో కూడా ఇదే జరిగింది. అవినీతికి పాల్పడని రాజకీయ నాయకులు ఉండరన్న అభిప్రాయానికి వచ్చిన ప్రజలు జగన్మోహన్‌రెడ్డిపైన రాజకీయ కక్షతోనే కేసులు పెట్టారన్న అభిప్రాయానికి వచ్చారు. చంద్రబాబు సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆయనపై అవినీతికి సంబంధించిన కేసులు ప్రత్యక్షంగా నమోదు కాలేదు. జగన్మోహన్‌రెడ్డిపైన మాత్రమే కేసులు ఉన్నాయి. ఈ కారణంగా తమ నాయకుడితోపాటు చంద్రబాబును ఒకే గాటన కట్టడానికై వైసీపీ నాయకులు తాజా ఐటీ సోదాలను వాడుకుంటున్నారు. 'దున్నపోతు ఈనిందంటే దూడను కట్టేయమన్నట్టు'గా ఐటీ శాఖ ప్రకటించిన రెండు వేల కోట్ల రూపాయలు శ్రీనివాస్ ఇంట్లోనే లభించాయని ప్రచారం చేశారు. రాజకీయ నాయకుల అవినీతిని నిరూపించడం అంత తేలిక కాదు. మన దేశంలో నగదు రూపంలో తీసుకునే లంచాలను లేదా రాజకీయ విరాళాలను రుజువు చేయలేని పరిస్థితి ఉంది. బ్లాక్ మనీని వైట్‌గా మార్చడానికి ప్రయత్నించిన సందర్భాలలోనే దొరికిపోతుంటారు. జగన్మోహన్‌రెడ్డి విషయంలో జరిగింది ఇదే! రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రభుత్వం నుంచి మేళ్లు పొందిన వారు ప్రతిఫలంగా జగన్మోహన్‌రెడ్డికి చెందిన మీడియా సంస్థలలో వైట్ రూపంలో పెట్టుబడులు పెట్టారు. ఈ కారణంగానే ఆయనపై సీబీఐ అధికారులు చార్జిషీట్లు దాఖలు చేయగలిగారు. జగన్మోహన్‌రెడ్డి, చంద్రబాబు దొందూ–దొందే అని ప్రజలను నమ్మించడానికై వైసీపీ నాయకులు ఇప్పుడు అందివచ్చిన అవకాశాన్ని వాడుకుంటున్నారు. ఐటీ శాఖ విచారణ పూర్తి అయ్యేనాటికి ఇప్పుడు జరుగుతున్న రాద్ధాంతాన్ని ప్రజలు మరిచిపోతారు. అప్పుడు వాస్తవం బయటకు వచ్చినా ప్రజలకు పట్టదు. రాజధాని తరలింపునకు వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రస్తుత వివాదం కొంతవరకు ఉపయోగపడవచ్చు. ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు జరపడం కొత్తేమీ కాదు. తమ వద్ద ఉన్న సమాచారం ఆధారంగా పలు కంపెనీలపై గతంలో కూడా సోదాలు నిర్వహించారు. ఎంతో కొంత పన్ను రాబట్టారు. ఇప్పుడు సోదాలు జరిపిన వారి జాబితాలో చంద్రబాబు మాజీ వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాస్, లోకేశ్ సన్నిహితుడు రాజేశ్ కూడా ఉండటంతోనే రాజకీయ ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నిజానికి శ్రీనివాస్ అసిస్టెంట్ సెక్రటరీ స్థాయి అధికారి మాత్రమే! చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన ఫైళ్లు కూడా చూసేవారు కాదు. ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యక్రమాలను సమన్వయం చేసేవారు. ముఖ్యమంత్రి వద్ద అపాయింట్‌మెంట్లను పర్యవేక్షించేవారు. అంతటి చిరుద్యోగి నివాసంలో ఐటీ శాఖ రోజుల తరబడి సోదాలు నిర్వహించడం సహజంగానే ఆసక్తి రేకెత్తిస్తోంది. మొత్తంమీద వ్యాపార ప్రత్యర్థులు చేసిన ఫిర్యాదు ఆధారంగా జరిగిన ఐటీ సోదాలు ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ దుమారం చెలరేగడానికి కారణమయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత పరిస్థితులు ఉప్పు–నిప్పుగా ఉన్నాయి. రాజకీయ వైరుధ్యాలు వ్యక్తిగత శత్రుత్వంగా రూపాంతరం చెందాయి. ఈ గట్టున ఉంటావా? ఆ గట్టున ఉంటావా? తేల్చుకో అన్నట్టు జగన్మోహన్‌రెడ్డి పాలన సాగుతోంది. రాజకీయ ప్రత్యర్థులను లొంగదీసుకోవడానికై దండోపాయం ప్రయోగించడం నిత్యకృత్యం అవుతోంది. ఈ క్రమంలో అధికారులు కూడా బాధితులుగా మిగిలిపోతున్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు వద్ద పనిచేసిన అధికారులు ఇప్పటి ప్రభుత్వానికి టార్గెట్‌గా మారారు. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు సస్పెన్షన్ ఈ కోవలోకే వస్తుంది. పదుల సంఖ్యలో అధికారులకు పోస్టింగులు ఇవ్వకపోవడమే కాకుండా జీతాలు కూడా చెల్లించడం లేదు. ఇదొక విపరిణామం! రాజధాని తరలింపు వంటి అంశాలతోపాటు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న పలు వివాదాస్పద నిర్ణయాలలో కేంద్రం జోక్యం చేసుకోకపోతుందా? అని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు గానీ, కేంద్రంలో అటువంటి కదలిక కనిపించడం లేదు. రాజధాని తరలింపు నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి లభిస్తుందని ఇటీవలే తనను కలిసిన 'ది హిందూ' పత్రిక చైర్మన్ ఎన్.రామ్ వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్పష్టం చేసినట్లు తెలిసింది. రాజధానిని మూడు ముక్కలు చేయాలన్న తన నిర్ణయానికి ముందు ప్రజల మద్దతు లభిస్తుందని కూడా ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారట!

జగన్.. వన్‌సైడ్ లవ్!?

ఇక జగన్మోహన్‌రెడ్డిపై చార్జిషీట్లు దాఖలు చేసి ఏడేళ్లు దాటినా ఇప్పటికీ విచారణ ప్రారంభం కాకపోవడం పట్ల సీబీఐ అధికారులు తాజాగా హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో నిర్వేదం వ్యక్తంచేశారు. నేరస్థులపై విచారణ ఏళ్ల తరబడి సాగుతూ ఉంటే వారిలో భయం ఎందుకు ఉంటుంది? అని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కూడా ఇటీవల వ్యాఖ్యానించారు. రాజమహేంద్రవరంలో దిశ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అత్యాచారాలకు పాల్పడేవారికి తక్షణ శిక్షలు విధించడానికై దిశ చట్టం తీసుకువచ్చినట్టు కూడా చెప్పుకొచ్చారు. కానీ ఇదే జగన్మోహన్‌రెడ్డి తనపై దాఖలైన అవినీతి కేసులలో విచారణ ముందుకు సాగకుండా అడ్డుకుంటూనే ఉన్నారు. జగన్మోహన్‌రెడ్డిపై ఉన్న కేసులు తీవ్ర ఆర్థిక నేరాలకు సంబంధించినవని సీబీఐ పదేపదే కోర్టుల దృష్టికి తీసుకువస్తున్నా విచారణ ముందుకు సాగకపోవడానికి జగన్ అండ్ కో అనుసరిస్తున్న ఎత్తుగడలే కారణం. నిజానికి ఈ కేసులలో విచారణ త్వరితగతిన పూర్తయి నిర్దోషిగా బయటపడితే జగన్ అండ్ కోకే మంచిది. అయితే ఆచరణలో అలా జరగకుండా కాలికి వేస్తే మెడకి, మెడకి వేస్తే కాలికి ముడిపెట్టినట్టుగా జగన్ అండ్ కో వ్యవహరిస్తోంది. రాజమహేంద్రవరంలో జగన్ అన్నట్టుగా అవినీతి కేసులలో కూడా విచారణ ఇలా ఏళ్ల తరబడి సాగుతుంటే ఆర్థిక నేరస్థులకు భయం ఉండదు కదా? అయితే తనపై నమోదైన కేసులలో ఏదో ఒక రోజు శిక్ష పడే ప్రమాదం ఉందన్న భయం ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డికి పట్టుకున్నట్టు ఉంది. ఈ కారణంగానే కేంద్రంలో బీజేపీతో.. అంటే ఎన్‌డీఏలో భాగస్వామి కావాలన్న ఆలోచనను వైసీపీ నాయకులు చేస్తున్నట్టు తెలుస్తోంది. 'ప్రతిపాదన వస్తే పరిశీలిస్తాం' అంటూ ఎన్‌డీఏలో చేరికపై మంత్రి బొత్స సత్యనారాయణ శుక్రవారం పరోక్ష సంకేతాలు పంపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏం చేయడానికైనా జగన్మోహన్‌రెడ్డి సిద్ధమని కూడా ఆయన వ్యాఖ్యానించారు. జగన్మోహన్‌రెడ్డి అనుమతి లేకుండా ఆయన ఆ ముక్క చెప్పలేరు. మంత్రులు ఏమి మాట్లాడాలో జగన్ నివాసం నుంచే నిర్దేశిస్తుంటారు కనుక ఎన్‌డీఏలో చేరాలన్న నిర్ణయానికి జగన్ వచ్చారన్న ప్రచారానికి ఊతం లభిస్తోంది. కేంద్ర ప్రభుత్వంలో వైసీపీ చేరుతుందనీ, విజయసాయిరెడ్డి కేంద్ర మంత్రి అవుతారనీ కొద్ది రోజులుగా విస్తృత ప్రచారం జరుగుతోంది. బొత్స వ్యాఖ్యలు ఈ ప్రచారానికి బలాన్నిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వంలో చేరడం ద్వారా తనపై విచారణ జరుగుతున్న కేసులలో నిర్దోషిగా బయటపడాలన్న ఆలోచనతో జగన్మోహన్‌రెడ్డి ఉన్నారని చెబుతున్నారు. నిజానికి గత ఎన్నికలలో వైసీపీకి అండగా నిలిచిన ముస్లింలు ఈ పరిణామాన్ని జీర్ణించుకోలేకపోవచ్చు. సీఏఏ విషయంలో ఏపీలో కూడా ముస్లింలు ఆగ్రహంగా ఉన్నారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని ముస్లింలు పట్టుబడుతున్నారు. ఈ నేపథ్యంలో జగన్ ఎన్‌డీఏలో చేరితే ముస్లింలు దూరమవుతారు. అయితే అవినీతి కేసులలో జగన్‌కు శిక్ష పడితే ఎదురయ్యే నష్టంతో పోల్చితే.. ముస్లింలు దూరమవడం వల్ల కలిగే నష్టం స్వల్పమేనని వైసీపీ ముఖ్యుడొకరు వ్యాఖ్యానించారు. జగన్‌కు శిక్ష పడితే ఆయన రాజకీయ జీవితమే కాకుండా.. పార్టీ భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకం అవుతుందని ఆయన విశ్లేషించారు. మరో నాలుగేళ్ల వరకు ఎన్నికలు లేనందున ఎన్‌డీఏలో చేరడం వల్ల ఇప్పటికిప్పుడు కలిగే నష్టం ఏమీ ఉండదనీ, కేంద్రంతో డీల్ కుదిరితే జగన్ నిర్దోషిగా బయటపడతారనీ, తమకు అంతకంటే కావలసింది ఏముందనీ ఒక సీనియర్ మంత్రి కూడా వ్యాఖ్యానించారు. అయితే ఈ ప్రతిపాదనపై బీజేపీ నాయకులలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జగన్‌ను చేర్చుకోవడం వల్ల ఆయనకే ఎక్కువ లాభమనీ, తమ పార్టీకి పెద్దగా ఒరిగేది ఏమీ ఉండదనీ బీజేపీ ప్రముఖుడొకరు విశ్లేషించారు. పలు అవినీతి కేసులలో ఏ–2గా ఉన్న విజయసాయిరెడ్డిని మంత్రిమండలిలో చేర్చుకుంటే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇమేజ్ దెబ్బతింటుందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ఎన్‌డీఏలో చేరే ప్రతిపాదన జగన్మోహన్‌రెడ్డి నుంచే వచ్చిందనీ, ప్రస్తుతానికి అది వన్‌సైడ్ లవ్ మాత్రమేననీ, తమ పార్టీ అగ్రనాయకత్వం ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదనీ బీజేపీకి చెందిన మరో ముఖ్యుడు చెప్పారు. జగన్‌ను చేర్చుకోవడం వల్ల ఎదురయ్యే లాభనష్టాలను బేరీజు వేసుకున్న తర్వాతే తమ పార్టీ తుది నిర్ణయం తీసుకుంటుందని ఆయన వివరించారు. జగన్‌తో చేతులు కలపడం వల్ల తక్షణం లాభపడేది ఆయనేననీ, తమ పార్టీకి ఒనగూరే ప్రయోజనం ఏమీ ఉండకపోవచ్చుననీ బీజేపీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. ప్రజలలో జగన్ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత పెరుగుతోందనీ, ఈ పరిస్థితులలో ఆయనతో జత కడితే తాము నష్టపోతామని కూడా వారు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. చంద్రబాబు బలహీనపడకుండా వైసీపీతో జత కడితే పవన్ కల్యాణ్ కూడా దూరమయ్యే ప్రమాదముందని వారు అంచనా వేస్తున్నారు. అయితే రాజ్యసభలో వైసీపీ సహకారం అవసరం కనుక బీజేపీ పెద్దలు జగన్ అండ్ కోను ప్రస్తుతానికి ప్రోత్సహిస్తున్నారన్న అభిప్రాయం ఉంది. కేంద్రంతో సత్సంబంధాలు అవసరం వైసీపీకి ఎక్కువగా ఉన్నందున రాజ్యసభలో మద్దతివ్వక తప్పని పరిస్థితిలో ఆ పార్టీ ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను ముఖ్యమంత్రి జగన్ కలుసుకోవడంపై రకరకాల వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. తనను కలిసిన వారు అడిగే అంశాలపై సానుకూల నిర్ణయం తీసుకోవడం ఇష్టం లేనప్పుడే "అమిత్‌షాను కలవండి.." అని ప్రధాని మోదీ సూచిస్తారని బీజేపీ నాయకులు చెబుతుంటారు. అయితే తమ ముఖ్యమంత్రి కేంద్ర పెద్దలను కలవడంపై ఎన్ని ప్రచారాలు జరిగినా, ఏమి జరగబోతున్నదన్నది వారం రోజుల్లో మీరే చూస్తారుగా అని మంత్రి బొత్స నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. ఎన్‌డీఏలో చేరే విషయమై వైసీపీ నాయకులు ఇస్తున్న సంకేతాలు నిజమయ్యే పక్షంలో శాసనమండలి రద్దుకు కేంద్ర ప్రభుత్వం సహకరించే అవకాశం ఉంది. ఈ రెండు పార్టీల కలయికపై స్పష్టత వచ్చిన తర్వాత ఏపీ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలు తెరపైకి వచ్చే అవకాశం లేకపోలేదు. రాజధాని వికేంద్రీకరణతోపాటు సీఏఏ, ప్రత్యేక హోదా వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి ప్రతిపక్షాలు ప్రయత్నిస్తాయి. బొత్స చెబుతున్న మాటలు నిజమయ్యే పక్షంలో రాష్ట్ర రాజకీయాలు ఎటువైపు పయనించబోయేది మరో వారం రోజుల్లో స్పష్టత వస్తుంది. అయితే ఇవేమీ ప్రజలకు ఉపయోగపడేవి మాత్రం కాదు. ప్రధానమంత్రితో జగన్ ఎంతసేపు సమావేశమయ్యారు, ఏమేమి కోరారు అన్నది ప్రజలకు అప్రస్తుతం. కేంద్రం నుంచి ఏమి సాధించారన్నదే ప్రజలకు ముఖ్యం. అంతవరకు ప్రధాని మోదీని జగన్ ఎన్ని పర్యాయాలు కలిసినా, ఎంత సమయం గడిపినా ప్రజలు పట్టించుకోరు. గతంలో చంద్రబాబు కూడా పలుమార్లు ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిశారు. చివరకు రాష్ట్రానికి సాధించింది ఏమీ లేకపోవడంతో ప్రజలు ఆయన పార్టీని ఓడించారు!

నేరస్థులపై విచారణ ఏళ్ల తరబడి సాగుతూ ఉంటే వారిలో భయం ఎందుకు ఉంటుంది? అని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇటీవల వ్యాఖ్యానించారు. ఇదే జగన్మోహన్‌రెడ్డి తనపై దాఖలైన అవినీతి కేసులలో విచారణ ముందుకు సాగకుండా అడ్డుకుంటూనే ఉన్నారు. జగన్మోహన్‌రెడ్డిపై ఉన్న కేసులు తీవ్ర ఆర్థిక నేరాలకు సంబంధించినవని సీబీఐ పదేపదే కోర్టుల దృష్టికి తీసుకువస్తున్నా విచారణ ముందుకు సాగకపోవడానికి జగన్ అండ్ కో అనుసరిస్తున్న ఎత్తుగడలే కారణం. నిజానికి ఈ కేసులలో విచారణ త్వరితగతిన పూర్తయి నిర్దోషిగా బయటపడితే జగన్ అండ్ కో కే మంచిది. అయితే ఆచరణలో అలా జరగకుండా కాలికి వేస్తే మెడకి, మెడకి వేస్తే కాలికి ముడిపెట్టినట్టుగా జగన్ అండ్ కో వ్యవహరిస్తోంది. జగన్ అన్నట్టుగా అవినీతి కేసులలో కూడా విచారణ ఇలా ఏళ్ల తరబడి సాగుతుంటే ఆర్థిక నేరస్థులకు భయం ఉండదు కదా?

అవినీతి కేసులతో జగన్మోహన్‌రెడ్డి, అవినీతి ఆరోపణలతో చంద్రబాబు గబ్బు పట్టిపోతే, ఆ పరిస్థితిని ఆసరాగా చేసుకుని ఆంధ్రప్రదేశ్‌లో బలపడాలని బీజేపీ నాయకులు భావిస్తున్నారు. నిజానికి ఈ ఇరువురు నాయకులపై అవినీతి మరక అంటించడం వల్ల వారిద్దరికీ కొత్తగా వచ్చే నష్టం ఏమీ లేదు. అవినీతికి పాల్పడని రాజకీయ నాయకులు ఉండరన్న అభిప్రాయానికి వచ్చిన ప్రజలు జగన్మోహన్‌రెడ్డిపైన రాజకీయ కక్షతోనే కేసులు పెట్టారన్న అభిప్రాయానికి వచ్చారు. చంద్రబాబు సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆయనపై అవినీతికి సంబంధించిన కేసులు ప్రత్యక్షంగా నమోదు కాలేదు. జగన్మోహన్‌రెడ్డిపైన మాత్రమే కేసులు ఉన్నాయి. ఈ కారణంగా తమ నాయకుడితో పాటు చంద్రబాబును ఒకే గాటన కట్టడానికై వైసీపీ నాయకులు తాజా ఐటీ సోదాలను వాడుకుంటున్నారు.

ఆ గట్టున ఉంటావా? తేల్చుకో అన్నట్టు జగన్మోహన్‌రెడ్డి పాలన సాగుతోంది. రాజకీయ ప్రత్యర్థులను లొంగదీసుకోవడానికై దండోపాయం ప్రయోగించడం నిత్యకృత్యం అవుతోంది. రాజధాని తరలింపు వంటి అంశాలతోపాటు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న పలు వివాదాస్పద నిర్ణయాలలో కేంద్రం జోక్యం చేసుకోకపోతుందా? అని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు గానీ, కేంద్రంలో అటువంటి కదలిక కనిపించడం లేదు. రాజధాని తరలింపు నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి లభిస్తుందని ఇటీవలే తనను కలిసిన 'ది హిందూ' పత్రిక చైర్మన్ ఎన్.రామ్ వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్పష్టంచేసినట్లు తెలిసింది.

అక్షర బద్ధుడు

రాయడమే తప్ప... బతకడం తెలీని బడుగు జర్నలిస్టు. అక్షరాన్ని ప్రేమించిన మంచి మనిషి.. సగటు మధ్యతరగతి మనిషి! ఇటీవల కన్నుమూసిన సీనియర్ సినీ జర్నలిస్టు పసుపులేటి రామారావు గురించి నాలుగు ముక్కల్లో చెప్పమంటే, తెలిసిన ఎవరైనా అనే మాట ఇదే! ఇంటి దగ్గర ఏ జిల్లా గ్రంథాలయానికో పొద్దున్నే తలుపు తెరిచే టైమ్‌కే వెళ్ళి 'విజయచిత్ర'లూ... 'ఆంధ్రప్రభ'లూ... 'ఆంధ్రజ్యోతు'లూ చదివిన రోజుల నుంచీ... బెజవాడలో ఏ సినిమా హాలు దగ్గరో గంటకు పావలా పెట్టి 'జ్యోతిచిత్ర'లూ, 'నితార'లూ, 'శివరంజను'లూ ఆబగా తిరగేసిన రోజుల నుంచీ నా లాంటి వేలమంది సినిమా పిచ్చోళ్ళకు ఆయన పేరు తెలుసు!

పాతికేళ్ళ క్రితం మద్రాసులో ఏ సినిమా ప్రెస్‌మీట్‌కు వెళ్ళినా... అర్జునరావు... జగన్... ఉమామహేశ్వరరావు... 'ట్రేడ్ గైడ్' వెంకటేశ్వరరావు... జగన్మోహనరావు... పాటిబండ్ల విజయలక్ష్మి... వ్యాస్‌చంద్... బి.కె. ఈశ్వర్... ఎం.ఎల్.నరసింహం... నారాయణవర్మ... బి. జయరాజు.. ఇలా ఎంతోమంది! వాళ్ళందరితో ఉంటూనే... అందరికీ కాస్తంత భిన్నంగా... తెల్ల ప్యాంటు తెల్ల చొక్కా... తలకు రుమాలు... చంకకు గుడ్డ సంచీ... సైకిలు (తరువాత ఎప్పటికో టీవీఎస్ ఫిఫ్టీ)... సీరియస్‌గా... ముందు వరుసలో వంచిన తల ఎత్తకుండా, కాగితం మీద పెన్ను ఆపకుండా... పెద్ద అక్షరాల కలిపిరాతతో రాసుకుంటూ పోతూ ఉండే సాదాసీదా మనిషి పసుపులేటి రామారావు! చివరి వరకు అదే పసితనపు ఉత్సాహం, అంతే నిబద్ధత. ఉదయాన్నే ఏడు గంటల కల్లా సైకిలెక్కి, స్టూడియో రౌండప్, సినిమా ఆఫీసుల విజిట్లతో... నట, దర్శక, నిర్మాతలతో మాట్లాడుతూ... సమాచారం, స్టిల్స్ సేకరిస్తూ... ఇంటర్వ్యూలు చేసేస్తూ... రాత్రి దాకా కష్టపడడం... ఒంటి చేతితో సంచిక మొత్తం వార్తలు రాసేయడం– అదీ ఆయన తత్త్వం. 'విశాలాంధ్ర', 'జ్యోతిచిత్ర' రోజుల నుంచి 'సంతోషం' మ్యాగజైన్ దాకా అదే పద్ధతి!!



రంగుహంగుల ప్రపంచంలో రోజూ తిరిగినా, వచ్చిన దారిని మర్చిపోని మనిషి ఆయన. పశ్చిమ గోదావరి జిల్లా ఉండ్రాజవరంలో నాన్న, అమ్మ, పిన్నమ్మల దిగువ మధ్యతరగతి వ్యవసాయ కష్టం మీద పెరిగినవాడు కనక, జీవితంలో కష్టసుఖాలు తెలుసు. విద్యార్థి దశలోనే నాటకాలు రాయడం, వేయడం, డైరెక్ట్ చేయడం, రంగుల బొమ్మలు గీయడం, ఎస్.ఎఫ

ఆంధ్రజ్యోతి
నవ్య
కుటుంబ కదంబం
ఆదివారం • 16 ఫిబ్రవరి 2020
navya@andhrajyothy.com

నితిన్ ఇల్లంతా సందడే సందడి...
పెళ్లి పనులు, హడావిడితో!
నితిన్ మనసంతా సంతోషమే..
ప్రేమ కబుర్లు, కహానీలతో!
ఓ వైపు ప్రేమికుల రోజు..
మరో వైపు పెళ్లి పనులు..
మధ్యలో కొత్త సినిమా ప్రచార కార్యక్రమాలు..
క్షణం తీరిక లేకుండా ఉన్నప్పటికీ వీలు చేసుకుని మరీ ప్రేమికుల రోజున తన ప్రేమకథ గురించి 'నవ్య'తో మనసు విప్పి మాట్లాడారు **నితిన్**.

ఫొటో: రాజకుమార్ బి

అలా ప్రేమలో పడిపోయా...

హాయ్ నితిన్ కంగ్రాట్స్! త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్నారు?

థ్యాంక్స్ అండీ! ఏప్రిల్ 16న షాలిని కందుకూరితో నా వివాహం జరగనుంది.

పెళ్లికి సిద్ధమవుతున్నారు. మరో పక్క 'భీష్మ'.. సింగిల్ ఫర్ ఎవర్' అంటున్నారు?

యాక్చువల్లీ ఈ సినిమా ఏడాది క్రితం మొదలవ్వాలి. కథ మీద ఎక్కువ వర్క్ చేయాలని కొంత టైమ్ తీసుకున్నాం. 'భీష్మ' తర్వాత పెళ్లి ప్లాన్ చేసుకున్నా. సినిమా కాస్త ఆలస్యం అయింది. ఇంకా పెళ్లి డిలే చేస్తే నాకు కాబోయే భార్య తంతుందని పెళ్లికి తొందరపడ్డా.

'భీష్మ' ఏం చేస్తాడు?

ఇందులో హీరోకి గర్ల్‌ఫ్రెండ్ ఉండాలని కోరిక. చిన్నతనం నుంచి అతని ప్రయత్నం ఏ రోజూ ఫలించలేదు. ఏ అమ్మాయి అతనికి పడేది కాదు. అలాంటి వ్యక్తికి ఓ అందమైన అమ్మాయి పరిచయమైతే.. ఆమెను ఎలా సాధించుకున్నాడు అన్నది ఈ సినిమా ఇతివృత్తం. అంతే కాకుండా ఆర్గానిక్ ఫార్మింగ్ అనే లేయర్ కూడా ఈ సినిమాలో ఉంది. 'దిల్' తర్వాత అలాంటి కమర్షియల్ జోన్‌లో చేస్తున్న సినిమా ఇది.

'లై', 'శ్రీనివాస కల్యాణం'.. ఫ్లాప్స్ తర్వాత ఇది కంఫర్టబుల్ జోన్ సినిమా అనుకోవచ్చా?

'లై', 'ఛల్ మోహనరంగా', 'శ్రీనివాస కల్యాణం' ఫ్లాపుల తర్వాత ఏడాది గ్యాప్ వచ్చింది. ఈ ఖాళీ సమయంలో నా బలం, బలహీనతలు ఏంటి? నేనేం చేయగలను? ప్రేక్షకులు నన్నెలా చూడాలనుకుంటున్నారు అన్న విషయాలపై దృష్టి పెట్టి, నాకు నేనే అనలైజ్ చేసుకున్నా. అప్పుడు ఈ కథ కరెక్ట్ అనిపించి ఓకే చేశా. ఫస్ట్ కాపీ కూడా చూసుకున్నాం. అందుకే కాన్ఫిడెంట్‌గా కనిపిస్తున్నా.

గ్యాప్ తీసుకున్నారా? వచ్చిందా?

'అల వైకుంఠపురములో' చెప్పినట్లు గ్యాప్ నేను తీసుకున్నది కాదు.. అలా ఇచ్చారంతే (నవ్వుతూ). వరుసగా మూడు ఫ్లాప్ సినిమాలు ఉన్నాయి కాబట్టి ఈ సారి కథ మీద బాగా వర్క్ చేశాం. షూటింగ్ మొదలుపెట్టాక మళ్లీ కథలో మార్పులు చేయడం లాంటివి లేకుండా బౌండెడ్ స్క్రిప్ట్‌తో సెట్‌కి వెళ్లాలనుకున్నా. ఆ పనులన్నీ పూర్తయ్యే దాకా వెయిట్ చేశా. ఈ గ్యాప్‌లోనే చంద్రశేఖర్ ఏలేటి, వెంకీ అట్లూరి 'రంగ్ దే' కథలు లాక్ చేశా. 'భీష్మ' సగం సినిమా షూటింగ్ పూర్తవగానే ఈ రెండు చిత్రాలు మొదలుపెట్టా.



నితిన్‌కి కాబోయే మావయ్యగారిది తెలంగాణలోని నాగర్ కర్నూల్. ఆయన పేరు సంపత్‌కుమార్. వృత్తిరీత్యా డాక్టర్. సంపత్‌కుమార్, నూర్జహాన్‌ల రెండో కుమార్తె షాలిని.

నితిన్‌ని పేరు విన్న ప్రతిసారీ పడిలేచిన కెరటంలా అనిపిస్తుంది. సక్సెస్, ఫెయిల్యూర్ రెండూ చూశారు. బ్యాడ్ ఫేజ్‌లో మీ ఆలోచనా రీతి ఎలా ఉంటుంది?

నిజమే! పడిలేచిన కెరటం అని నాకూ అనిపిస్తుంటుంది. కెరీర్ బిగినింగ్‌లోనే నేను చాలా పెద్ద విజయాలు చూశా. ఏడేళ్ల కాలంలో 11 ఫ్లాపు సినిమాలు నా ఖాతాలో ఉన్నాయి. ఆ టైమ్‌లో కొత్తదనం కోసం చాలా ప్రయత్నాలు చేశా. అయితే టైమ్ బాగోకపోతే ఏదీ కలిసి రాదని అర్థమైంది. హీరోగా ప్రేక్షకులు నన్ను అంగీకరించారు కాబట్టి కష్టపడితే మంచి రోజులు వస్తాయని గట్టిగా నమ్మాను. 'ఇష్క్' నుంచి 'అ..ఆ' వరకూ మళ్లీ మంచి టైమ్ నడిచింది. 'అ.ఆ' లాంటి పెద్ద హిట్ తర్వాత స్క్రీన్‌ప్లే బేస్డ్ సినిమా చేయాలని 'లై' చేశా. అది కొందమందికి నచ్చింది. మరికొందరికి అర్థం కాలేదు. నేనైతే మంచి ప్రయత్నం అని ఫీలై చేశా. కానీ ఆడలేదు. కొత్త జానర్ సినిమా నాకు సెట్ కాదని, నాకు సేఫ్ జోన్ అయిన లవ్‌స్టోరీతో 'ఛల్ మోహనరంగా' చేశా. అదీ బెడిసికొట్టడంతో.. ఎప్పుడూ ట్రై చేయని ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'శ్రీనివాస కల్యాణం' కమిట్ అయ్యా. అదీ ఆడలేదు. అందుకే ఆరు నెలలు బాగా ఆలోచించి.. 'బిల్', సై సినిమా నుంచి నాకు ఫ్యాన్ అయిన వెంకీ కుడుముల చెప్పిన 'భీష్మ' అంగీకరించా. కమర్షియల్ అంశాలతో చిన్న సందేశం, పక్కా ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఈ చిత్రాన్ని చక్కగా తెరకెక్కించాడు. నేను లో ఫేజ్‌లో ఉన్న ప్రతిసారీ నా కుటుంబ సభ్యులే నాకు అండగా నిలిచేవారు.

నాన్నగారు ఎలాంటి సలహాలిచ్చేవారు?

'అ ఆ'తో రూ.50 కోట్ల మార్కెట్‌కు చేరుకున్నా. ఆ తర్వాత ఫ్లాపులతో మళ్లీ పడిపోయా. ఇప్పుడు నా మార్కెట్ పెంచుకునే ప్రయత్నంలో ఉన్నా. అందుకు నాన్న చాలా సలహాలిస్తున్నారు. 'సాఫ్ట్ సినిమాలు చేయడం నీ స్ట్రెంగ్త్ కాదురా. క్యారెక్టర్ సాఫ్ట్‌గా ఉన్నా ఎనర్జీ కూడా ఉండాలి, మరీ అమాయకమైన పాత్రలు నీకు సెట్ కావు' అని నాన్న సలహా ఇచ్చారు. నా స్నేహితులు కూడా అలాగే చెప్పారు. వాటిని సీరియస్‌గా తీసుకుని ముందడుగు వేస్తున్నా. టైమ్ బాగోకపోతే ఎంతమంది ఎన్ని సలహాలిచ్చినా, మనం ఎంత జాగ్రత్తగా ఉన్నా ఫ్లాపులు తప్పవు.

> ప్రపోజల్ విషయానికొస్తే... నిజాయతీగా చెప్పాలంటే నేనే చేశా. అది కూడా వెరైటీగా. అందరూ మోకాలి మీద కూర్చుని పువ్వు ఇచ్చి ప్రపోజ్ చేస్తారు కదా. నేను కొత్త స్టైల్లో.. ఒంటి కాలు పైకిలేపి ఒంగి ప్రపోజ్ చేశా. షాలిని నవ్వుకుంటూ నా ప్రేమను అంగీకరించింది.

ఇండస్ట్రీలో మీ క్లోజ్ ఫ్రెండ్స్ ఎవరు?

ఇండస్ట్రీ ఫ్రెండ్స్‌తో సినిమాల గురించి, వ్యక్తిగత విషయాల గురించి చర్చించను. నేను పర్సనల్‌గా ఏదన్నా షేర్ చేసుకోవాలంటే వరుణ్ తేజ్ ఉన్నాడు. మేమిద్దరం చాలాకాలంగా స్నేహితులం. ఆ స్నేహంతోనే 'గద్దలకొండ గణేశ్'లో కామియో రోల్ చేశా. వరుణ్‌తో ఏదైనా ఓపెన్‌గా మాట్లాడతా. వారానికి ఒకసారి కలిసి మాట్లాడుకుంటాం.

చొక్కాలు చింపుకోవడానికి రెడీ!

నా అభిమాన హీరో పవన్ కల్యాణ్‌గారు మళ్లీ సినిమాలు చేయడంపై ఒక అభిమానిగా ఎంతో ఆనందిస్తున్నా. మేమంతా చొక్కాలు, పేపర్లు చింపుకొని థియేటర్‌లో సందడి చేయడానికి రెడీగా ఉన్నాం.

నితిన్‌లో మంచి వ్యాపారవేత్త ఉన్నట్టున్నాడు?

లేదండీ! గతంలో స్నేహితులతో కలిసి టీ-గ్రిల్ రెస్టారెంట్ పెట్టా. అది నాకు సెట్ కాలేదు. సినిమాలతో బిజీగా ఉంటూ ఆ లెక్కలు చూసుకోవడం ఇబ్బందిగా ఉండి.. ఏడాది కాలంలో దాన్ని అమ్మేసా. ఇప్పుడు నాకూ, దానికి ఏ సంబంధం లేదు. టీ-గ్రిల్‌లో ఫుడ్ టేస్ట్ బాగున్నా, బాగోకపోయినా నాకు సంబంధం లేదు.

నితిన్ ఫుడీనా?

పిచ్చ ఫుడీని! ముఖ్యంగా ఇంటి ఆహారాన్నే ఎక్కువ ఇష్టపడతా. అన్నం తినడం స్టార్ట్ చేశానంటే తింటూనే ఉంటా. అన్నం, ఆవకాయ, ఆమ్లెట్, పప్పు అతి ఇష్టంగా తింటా. స్వీట్స్ అంటే ప్రాణం. ఇక బయటకు వెళ్తే చికెన్, మటన్, బటర్ చికెన్, బటర్ నాన్ ఇష్టంగా తింటా. వృత్తిరీత్యా స్లిమ్‌గా ఉండాలి కాబట్టి తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకుంటా. షూటింగ్ వర్క్ ఉందంటే చాలా లిమిటెడ్‌గా తింటా.

అప్పట్లో ఎయిట్ ప్యాక్ చేశారు కదా. అసలు జిమ్‌లో ఎన్ని గంటలు కష్టపడేవారు?

మనం ఎన్ని ప్యాక్‌లు చేసిన జిమ్ చేసేది మాత్రం గంట మాత్రమే. ఉదయం గంటసేపు వెయిట్స్, సాయంత్రం గంటపాటు ఆబ్స్, కార్డియో చేసేవాణ్ణి. అక్కడ ఫుడ్ డైట్ చాలా ముఖ్యం. 'విక్టరీ' సినిమా టైమ్‌లో ఏడాదిన్నరపాటు మూడు పూట్ల చికెన్, 18 ఎగ్స్ వైట్స్ తీసుకునేవాణ్ణి. మరో ఫుడ్ ఎలా ఉంటుందో నాకు తెలీదు. ఆ డైట్ అయిపోయాక నాకు చికెన్ ఐటమ్స్ చూస్తే డోకు వచ్చేది. నా ట్రైనర్ వంశీ పర్యవేక్షణలో ప్రతివారం నా డైట్ మారుతుంది. ఇప్పుడు వెయిట్స్ మానేసి, బాడీ లోపల ఫిట్‌గా ఉండేందుకు క్రాస్‌ఫిట్ ట్రైనింగ్‌లో ఉన్నా. పిల్లర్ స్ట్రాంగ్‌గా ఉంటే బిల్డింగ్ స్ట్రాంగ్‌గా ఉంటుందంటారు కదా? అందుకే కండలు పెంచడం తగ్గించి పిల్లర్ బలంగా ఉండేలా జిమ్ చేస్తున్నా. దానికి కావలసిన ప్రొటీన్స్, విటమిన్స్ అన్ని డైట్ రూపంలో వంశీ సజెస్ట్ చేస్తారు. నాకు సెలవు రోజున ఛీట్ మీల్స్ తీసుకోవాలి. కానీ ఆ రోజు మొత్తం ఛీట్ చేసి పొద్దున్నంచీ సాయంత్రం దాకా పిజ్జాలు, బర్గర్‌లు, స్వీట్లు ఇలా అన్నీ తినేస్తా.

పర్సనల్ లైఫ్ విషయానికొస్తే... నితిన్ ప్రేమలో పడ్డారంటే నమ్మశక్యంగా లేదు?

బేసిగ్గా నేను సిగ్గరిని కాబట్టి అందరికీ అలాగే అనిపిస్తుంది. ప్రేమలో పడడం అనేది అలా జరిగిపోయిందంతే! ఈ విషయం ఎవరికీ తెలీదు. తన పేరు షాలిని. తను పుట్టి, పెరిగిందంతా హైదరాబాద్‌లోనే! మధ్యలో బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ చేయడానికి లండన్ వెళ్లింది. 2012 అంటే దాదాపు 8 ఏళ్లుగా ఆమె తెలుసు. కామన్ ఫ్రెండ్ ద్వారా పరిచయమైంది. ఆ పరిచయం, స్నేహంగా మారింది. ఒకరినొకరం అర్థం చేసుకున్నాక కొన్నాళ్లకు ఆ స్నేహబంధం కాస్తా ప్రేమగా మారింది. మా ప్రేమ గురించి ఇరు కుటుంబాలకు తెలియకుండా ఏడేళ్లు మేనేజ్ చేశాం. ఏడాది క్రితమే ఈ విషయాన్ని నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లాలని మా ఇంట్లో చెప్పాను. సినిమాల్లోలాగా ఎటువంటి అడ్డంకులు, ట్విస్ట్‌లు, టర్న్‌లు లేకుండా కూల్‌గా అంగీకరించారు. అమ్మాయి వైపు కూడా ఓకే! మా ఇంట్లో అయితే నేను పెళ్లి చేసుకోవడమే ముఖ్యం. అందుకే మరో మాట లేకుండా ఓకే చేసేశారు.

అంత సీక్రెట్‌గా ఎలా ఉంచగలిగారు.

అలా ఇద్దరం ప్లాన్ చేసుకున్నాం. అన్నీ కలిసొచ్చాయి. నాకున్న ఇబ్బందుల వల్ల తనని బయటకు తీసుకెళ్లలేను. ఎవరన్నా చూశారంటే సోషల్ మీడియాలో రచ్చరచ్చే. నాకు షూటింగ్ లేని సమయంలో కార్లో లాంగ్ డ్రైవ్‌కి వెళ్లడం, డ్రైవ్ ఇన్స్‌లో కూర్చుని తినడం, హయత్ హోటల్‌లో పైన ఓ రెస్టారెంట్ ఉంది.. అక్కడ తప్ప ఇంక ఎక్కడా కలిసేవాళ్లం కాదు. జనరల్‌గా లవర్స్ అంటే సినిమాలకు వెళ్లాలి, ప్రియుడి చెయ్యి పట్టుకు తిరగాలి అని ఉంటుంది. పాపం షాలినికి అలాంటి ఛాన్స్ ఎక్కడా దొరకలేదు. చాలాసార్లు బయటికి తీసుకెళ్లమని అడిగింది. నాకున్న ప్రాబ్లమ్స్‌తో కుదరలేదు. ఇద్దరి ఇళ్లల్లో ఎవరికీ తెలీదు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. ఆ విషయాన్ని తనకు చెబితే అర్థం చేసుకుంది.

ఫొటో: రాజకుమార్ బి

మొదట ప్రపోజ్ చేసిందెవరు?

ప్రేమలో ఉన్నామనే విషయం ఇద్దరికీ తెలుసు. ప్రపోజల్ విషయానికొస్తే... నిజాయతీగా చెప్పాలంటే నేనే చేశా. అది కూడా వెరైటీగా. అందరూ మోకాలి మీద కూర్చుని పువ్వు ఇచ్చి ప్రపోజ్ చేస్తారు కదా. నేను కొత్త స్టైల్లో.. ఒంటి కాలు పైకిలేపి ఒంగి ప్రపోజ్ చేశా. తను నవ్వుకుంటూ నా ప్రేమను అంగీకరించింది. తను సినిమాలు చాలా తక్కువ చూస్తుంది. నేను పరిచయం అయ్యాక నా సినిమాలు చూడడం మొదలుపెట్టింది. ఇప్పుడు హిట్ సినిమాలన్నీ చూస్తుంది. 'ఇష్క్' సినిమా అంటే తనకు చాలా ఇష్టం.

ఫిష్మలో షాలిని, నితిన్

షాలినిలో మీకు బాగా నచ్చిన అంశం ఏంటి?

మొదట నన్ను బాగా అర్థం చేసుకుంది. ఎనిమిదేళ్లు ఎవరికీ తెలియకుండా, స్నేహితులకు చెప్పకుండా, నేను తన కోసం సమయం కేటాయించకపోయినా ఎంతో ఓర్పుగా ఉంది. నేను హీరోని కాబట్టి ప్రైవసీ సమస్య ఉంటుంది. తనకు అలా ఏం ఉండదు కదా? అయినా నా కోసం ఎంతో సహనంతో ఎదురు చూసింది. రోజులు గడుస్తున్న కొద్దీ అమ్మాయి పెళ్లి విషయంలో పెద్దలు ఒత్తిడి చేస్తారు కదా?

అసలు క్షమించరు!

మా అక్క, బావ నాకు బెస్ట్ క్రిటిక్స్. వీరిద్దరూ ఏదైనా మొహమాటం లేకుండా చెప్పేస్తారు. ప్రేమ కొద్దీ అక్క అప్పుడప్పుడూ కాస్త పాజిటివ్‌గా చెబుతుంది. కానీ మా బావ అయితే అసలు మొహమాటపడరు.. నా స్నేహితుడు క్రాంతి కూడా అంతే. 'ఏంట్రా ఫాల్తూగా చెత్త సినిమా చేసినవ్' అంటూ తిడతాడు. ఆ మాటలు హర్టింగ్‌గా ఉంటాయి కానీ అదే నిజం. అలాంటి వాళ్లు ఉంటేనే మన తప్పులు తెలుస్తాయి.

'క్రాస్‌చెక్'... ఎంతో మేలు!

పేరెంటుచ్

వేగంగా సాగే ప్రయాణంలో దారిలోని గతుకులేవీ పెద్దగా కనిపించవు. అదే దారిలో రెండోసారి వెళ్లినప్పుడు మాత్రం ఒక్కొక్కటిగా స్పష్టంగా తెలుస్తాయి. అందుకే 'కొన్ని విషయాల్లో వెనక్కి తిరిగి చూసుకోవడం చాలా అవసరం' అంటుంటారు. అదేవిధంగా పరీక్షలు రాసే పిల్లలు రాసిన సమాధానాల్ని ఒకసారి క్రాస్ చెక్ చేసుకుంటే మంచిది. లేదంటే, అక్కడో తప్పు ఇక్కడో తప్పు దొర్లిపోయి మార్కులు తగ్గే అవకాశం ఉంది. ఎంత బాగా చదివిన పిల్లలైనా, ప్రశ్నపత్రం చూడగానే వేగంగా జవాబులు రాసుకుపోయే క్రమంలో చాలా తప్పులే దొర్లుతాయి. భావమే ప్రధానంగా రాసే వేగంలో అక్షరదోషాలు దొర్లడం సహజం. జవాబుల్లో ఎంత విషయం ఉన్నా, అక్షర దోషాలు మూల్యంకనం చేసేవాళ్లను ఇబ్బంది పెడతాయి. ఫలితంగా ఎంత కష్టపడి రాశానని అనుకున్న మార్కులు మాత్రం పడవు. తప్పులు అంటే మరీ అంత పెద్ద తప్పులే కానవసరం లేదు. చిన్న చిన్న అక్షర దోషాలు కూడా మొత్తం అర్థాన్నే మార్చేస్తాయి. కొన్నిసార్లయితే ఒక ప్రశ్నకు రాయాల్సిన విషయం మరో ఆన్సర్‌లోకి వచ్చి వాలిపోతుంది.

కొంతమంది పిల్లలేమో నాలుగు ప్రశ్నలకు జవాబు రాయాల్సి ఉన్నా మూడింటికే రాసి 'అన్నీ రాసేశాం' అనుకుంటారు. ఇది మరీ నష్టదాయకం. అందువల్ల సమాధానాలన్నీ రాసిన తర్వాత మొత్తంగా ఒకసారి వాటిని రీ చెక్ చేసుకోవడం మేలు. దానివల్ల తొలివిడతలో దొర్లిన తప్పులు మలివిడతలో దొరికిపోతాయి. అయితే 'ఆన్సర్లన్నీ రాయడానికే టైమ్ సరిపోదు. ఇక క్రాస్ చెక్ చేసుకోవడం ఎలా సాధ్యం?' అన్న ప్రశ్న తలెత్తుతుంది. అలాంటప్పుడు పరీక్షల్లో 15 నిమిషాల ముందే ఆన్సర్స్ రాయడం పూర్తిచేసేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. ఈ ప్రణాళికను అమలు చేసే తొలి ప్రయత్నం కొంత కష్టమే అనిపించవచ్చు. కానీ, ఆ తర్వాత అదే అలవాటవుతుంది. ఒక్కో ప్రశ్నకు 5 నిమిషాల చొప్పున సమయాన్ని మిగుల్చుకోగలిగితే 15 నిమిషాలు సులభంగా మిగులుతాయి. అయితే కొంత ముందు నుంచే సాధన చేస్తే, వార్షిక పరీక్షల నాటికి ఆ విద్య బాగానే అబ్బుతుంది. ఎంత కష్టపడి చదివారు... పరీక్షల్లో ఎంత వేగంగా రాసారన్నదే కాదుగా! తప్పులు లేకుండా ఎంత చక్కగా రాసారన్నది కూడా ముఖ్యం! నిజానికి ఈ క్రాస్ చెక్ చేసుకోవడం వల్ల చదవడంలో పడ్డ కష్టానికి తగ్గ మార్కులు లభిస్తాయి. పైగా ఈ ధోరణితో మునుముందు జీవితంలో కూడా ఎక్కువ తప్పులు దొర్లకుండా జాగ్రత్త పడగలుగుతారు. అందుకే బాల్యం నుంచే క్రాస్‌చెక్‌ను పిల్లలకు నేర్పించడం తల్లిదండ్రులు ఒక పనిగా పెట్టుకోవాలి.

బైక్‌పై వెళుతున్నారా!

ఇలా చేయండి!

రయ్‌మంటూ బైక్ మీద రోడ్డు ట్రిప్ వెళ్లడం, ఎక్కువ దూరం ప్రయాణంచడం థ్రిల్లింగ్‌గా ఉంటుంది. అయితే అన్ని ప్రాంతాల్లో ఒకే వాతావరణం ఉండదు. ఎక్కువ సమయం తడి, పొడి గాలులు, ఎండకు ఎక్స్‌పోజ్ అవడం వల్ల చర్మం, కేశాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. కాబట్టి బైక్‌పై లాంగ్ జర్నీకి వెళ్లేవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటంటే...

చర్మం రక్షణ

- చలి తగ్గి ఎండలు పెరుగుతున్న సమయం ఇది. ఎక్కువ సమయం ఎండలో ప్రయాణించడం వల్ల చర్మం మీద దద్దుర్లు ఏర్పడడం, చర్మ కణజాలం దెబ్బతినడం, చర్మం రంగు మారడం వంటివి సాధారణం. అలాంటప్పుడు బయటకు వెళ్లే ముందు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవడం వల్ల ఎండ ప్రభావం నుంచి చర్మాన్ని కాపాడుకోవచ్చు.
- ప్రయాణ దూరం ఎక్కువ ఉన్నప్పుడు చర్మం నీటిని కోల్పోతుంది. అలా జరగకుండా క్లీన్సర్ వాడాలి. తరువాత హైడ్రేటింగ్ మాయిశ్చరైజర్ రాసుకోవాలి. నీళ్లు ఎక్కువ తాగాలి. దాంతో చర్మం తాజాగా, ఆరోగ్యంగా మారుతుంది.
- రోడ్డు మీది దుమ్ము చర్మ రంధ్రాల్లో చేరడం వల్ల అవి మూసుకుపోయి మొటిమలు ఏర్పడతాయి. జిడ్డు చర్మం ఉన్నవారిలో ఈ సమస్య మరీ ఎక్కువ. అప్పుడు వెట్ వైపర్స్ వెంట ఉంటే ఏ ఇబ్బంది లేకుండా సాగిపోవచ్చు. వీటితో తుడుచుకుంటే చర్మం పొడిగా, గరుకుగా మారదు.
- ప్రయాణ సమయంలో చర్మానికి గాలి తగిలేలా ఉండే దుస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలి. హెవీ మేకప్ మానుకోవాలి. దాంతో చర్మం తొందరగా అలసిపోయినట్టు కనిపించదు. అలానే మేకప్ కిట్‌లో లిప్‌బామ్ ఉండేలా చూసుకోవాలి.

కేశ సంరక్షణ

- బైక్ మీద ప్రయాణించే సమయంలో జుట్టును లూజుగా వదిలేయడం అంత మంచిది కాదు. తడి, పొడి గాలుల వల్ల కురులు చిక్కుపడి దెబ్బతినే అవకాశం ఉంది. అందుకే వెంట్రుకలను చక్కగా జడ లేదా కొప్పు వేసుకోవాలి.
- సూర్యరశ్మి కారణంగా వెంట్రుకలు దెబ్బతినకుండా హైడ్రేటింగ్ సీరమ్ రాసుకోవాలి. ఇది కేశాలకు వేడి తగలనీయదు. కురులను బలంగా మారుస్తుంది. గమ్యం చేరిన తరువాత షాంపూతో తలస్నానం చేయాలి. కండీషనర్ అప్లై చేసుకోవాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటే ప్రయాణాన్ని ఆస్వాదిస్తూ గమ్యం చేరుకోవచ్చు.

విత్‌ఇన్

చేసేయండి!

పేపర్ న్యాప్‌కిన్ చింపగలరా?

మెలిపెట్టిన పేపర్ న్యాప్‌కిన్‌ని రెండు చివరల పట్టుకుని లాగుతూ మధ్యకి చించేయాలి. మామూలుగా అయితే సాధ్యం కాదు. చిన్న ట్రిక్ ఫాలో అయితే సులువుగా చింపేయవచ్చు. అదెలా అంటే...

కావలసినవి

● ఒక పేపరు న్యాప్‌కిన్ ● గ్లాసు ● నీళ్లు

పేపరు న్యాప్‌కిన్‌ని తాడులా మెలికలు తిప్పండి. మీ స్నేహితులలో ఒకరిని పిలవండి. దాన్ని వాళ్ల చేతికిచ్చి మధ్యలోకి చింపగలరమో అడగండి. వాళ్లు చేయలేరు. ఈ లోపల దాహం వేస్తున్నట్టుగా నటించి గ్లాసులోని మంచి నీళ్లు తాగాలి. ఇక్కడ అసలు పని మరొకటి ఉంది. నీళ్లు తాగుతున్నప్పుడు మీ చేతి వేళ్లు తడపాలి. స్నేహితుల చేతుల్లో నుంచి న్యాప్‌కిన్ తీసుకునే సమయంలో మధ్యభాగం తడివేళ్లతో పట్టుకోవాలి. ఎవరైనా న్యాప్‌కిన్ తడిసింది అని గమనించే లోపు రెండు చివరలు పట్టుకుని లాగితే మధ్యకు చిరిగిపోతుంది.

5 తేడాలు గుర్తించండి

జవాబు

చుక్కలు కలిపి రంగులు వేయండి

పదాలు పూరించండి

డైలీ సుడోకు - 281

		5		6				3
			2			4		
	2	4	9			5		7
4		9			5			
		8				6		
			8			7		9
3		7			4	8	9	
		2			8			
5				9		3		

సుడోకు- 280 సమాధానం

6	3	7	9	4	2	1	5	8
2	5	8	1	3	7	6	4	9
1	4	9	5	6	8	3	2	7
5	1	2	6	9	4	7	8	3
8	6	4	7	1	3	5	9	2
7	9	3	8	2	5	4	1	6
9	8	6	3	5	1	2	7	4
3	2	1	4	7	9	8	6	5
4	7	5	2	8	6	9	3	1

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

రకుల్

ఓన్లీ వెజ్ ప్లీజ్!

రకుల్ ప్రీత్ సింగ్ మాంసాహారం తినడం మానేశారు. అదీ దాదాపుగా మూడు నెలల క్రితమే! ఆమె వీగన్‌గా మారారు. కేవలం శాఖాహారం మాత్రమే తింటున్నారు. తాను శాఖాహారిగా మారడం వెనుక ప్రత్యేక కారణాలు ఏవీ లేవని రకుల్ తెలిపారు. కాకపోతే... మాంసాహారం తినడం మానేసిన తర్వాత మరింత ఉత్సాహంగా ఉంటున్నానని చెప్పారు. తన డైట్ గురించి రకుల్ వివరించారిలా....

● నేను తిండి ప్రియురాల్ని. ఫుడ్ అంటే చాలా ఇష్టం. ప్రపంచంలో నేనెక్కడ ఉన్నా.... ఎక్కడ షూటింగ్ చేస్తున్నా... శుభ్రంగా తినడం నా జీవన విధానం. ప్రణాలిక ప్రకారమే నేను ప్రతిసారీ భోజనం చేస్తా. నేనేం తినబోయేదీ ముందుగానే డిసైడ్ అవుతుంది. అది రుచికరంగా, ఆరోగ్యవంతంగా ఉండేలా చూసుకుంటా!

● గతంలో నాన్‌వెజ్ ఇష్టంగా తినేదాన్ని. వెజ్ కూడా తినేదాన్ని. అయితే... డైట్‌లో భాగంగా చికెన్, ఎగ్స్ ఎక్కువ తినేదాన్ని. ఒకరోజు శాఖాహారిగా మారాలని అనిపించింది. వెంటనే మారిపోయా.

● ముంబయ్‌లో షూటింగ్ చేస్తే... ఇంటి నుండి భోజనం తీసుకువెళతా. విదేశాల్లో షూటింగ్ చేస్తే... అక్కడ దొరికే కాయగూరలు కొని నా స్టాఫ్ కిచిడీలా చేసి పెడతారు. అందులో నెయ్యి కలుపుకుని తింటా.

నయనతార, విఘ్నేశ్ శివన్

ప్రతిరోజూ... ప్రేమికుల రోజే!

"నయనతారా... ఎటువంటి షరతులు లేకుండా నువ్వు చూపించే ప్రేమ, ఆప్యాయతతో ప్రతిరోజూ నాకు ప్రేమికుల రోజే" అని తమిళ దర్శకుడు విఘ్నేశ్ శివన్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. కథానాయిక నయనతార, అతడు ప్రేమలో ఉన్న సంగతి తెలిసిందే. రహస్యంగా ప్రేమించుకోవాలని, తమ ప్రేమను గోప్యంగా ఉంచుకోవాలని వీరిద్దరూ ఎప్పుడూ అనుకోరు. సందర్భం వచ్చినప్పుడు సోషల్ మీడియా వేదికగా వ్యక్తం చేస్తుంటారు. ప్రేమికుల రోజు సందర్భంగా తమ ప్రేమకు ఐదేళ్లు నిండాయనీ, ఈ ప్రయాణంలో ఎన్నో అందమైన అనుభూతులు ఉన్నాయనీ శుక్రవారం రాత్రి విఘ్నేశ్ శివన్ తెలిపారు.

భయపెట్టే కాలం!

నయనతార

నయనతార ప్రధాన పాత్రలో నటించిన అనువాద చిత్రం 'వసంత కాలం'. భూమిక, ప్రతాప్ పోతన్, రోహిణీ హట్టంగడ్ ముఖ్య పాత్రల్లో సస్పెన్స్ హారర్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రాన్ని నిర్మాత దామెర వి.ఎస్.ఎస్. శ్రీనివాస్ తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నయనతార నటన, అందంతో పాటు యువన్ శంకర్ రాజా సంగీతం, చక్రి తోలేటి దర్శకత్వం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ. ఈ నెల 21న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం" అన్నారు.

చై... ఇంకో గిఫ్ట్ రెడీ చేస్కో!

శేఖర్ కమ్ముల, నాగచైతన్య

దర్శకుడు శేఖర్ కమ్ములకు యువ హీరో అక్కినేని నాగచైతన్య ప్రత్యేక బహుమతి ఇచ్చారు. ఖరీదైన కళ్లజోడును కానుకగా ఇచ్చారు. 'లవ్ స్టోరీ' టీజర్‌కు అద్భుత స్పందన లభించడంతో తన సంతోషాన్ని ఈ విధంగా వ్యక్తపరిచారు. నాగచైతన్య హీరోగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'లవ్ స్టోరీ'. సాయిపల్లవి హీరోయిన్. నారాయణ్ దాస్ కె. నారంగ్, పి. రామ్మోహన్‌రావు నిర్మాతలు. ప్రేమికుల రోజు సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం చిత్రంలో మొదటి పాట 'ఏయ్ పిల్లా'లో ఓ నిమిషం నిడివి కల టీజర్ విడుదల చేశారు. అందులో చైతన్యకు సాయి పల్లవి ముద్దు పెట్టడం, తర్వాత హీరో కళ్లు చెమ్మగిల్లడం, 'ఏంది... ముద్దు పెడితే ఏడుస్తారా అబ్బా?' అని సాయిపల్లవి అనడం... 'ఏయ్ పిల్లా' స్వరం... ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్నాయి. దాంతో దర్శకుడికి హీరో గిఫ్ట్ ఇచ్చారు. "నీ ప్రేమాభిమానాలకు థ్యాంక్యూ చై! టచ్ చేశావ్. నెక్స్ట్ టీజర్‌కి ఇంకో గిఫ్ట్ రెడీ చేస్కో" అని శేఖర్ కమ్ముల ట్వీట్ చేశారు. "నీకు ఎన్ని గిఫ్ట్స్ అయినా రెడీ చేస్తా. టీజర్‌కి, గిఫ్ట్‌కి లింక్ లేదు. థ్యాంక్యూ ఫర్ ఎవ్రీథింగ్ శేఖర్" అని నాగచైతన్య రిప్లై ఇచ్చారు. ఏఆర్ రెహమాన్ స్కూల్ నుండి వచ్చిన పవన్ సీహెచ్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. రాజీవ్ కనకాల, ఈశ్వరీ రావు, దేవయాని ముఖ్య పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి భాస్కర్ కటకం శెట్టి సహనిర్మాత.

చిరంజీవి నట జీవితానికి ఆయనే పునాది



రాజ్‌కుమార్ (ఫైల్ ఫొటో)

మెగాస్టార్ చిరంజీవి తొలిసారిగా కెమెరా ముందు నిలిచిన చిత్రం 'పునాదిరాళ్లు'. చెన్నై ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో చిరంజీవికి అవకాశం కల్పించి, కెరీర్‌కు పునాది వేసిన దర్శకుడు గూడపాటి రాజ్‌కుమార్ శనివారం ఉదయం హైదరాబాద్‌లో కన్నుమూశారు. రాజ్‌కుమార్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలిసి ఇటీవల మెగాస్టార్ ఆయనకు అపోలో ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. ఆమధ్య రాజ్‌కుమార్ పెద్ద కుమారుడు కూడా అనారోగ్యంతో కన్ను మూయడం, భార్య కూడా మరణించడంతో రాజ్‌కుమార్ మానసికంగా కుంగిపోయారు. హైదరాబాద్ లాలాపేటలోని ఓ అద్దె ఇంట్లో ఒంటరిగా ఉంటున్న రాజ్‌కుమార్ శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయన స్వగ్రామం కృష్ణాజిల్లా ఉయ్యూరు. అందుకే రాజ్‌కుమార్ భౌతికకాయాన్ని ఉయ్యూరు తీసుకెళుతున్నారు ఆయన చిన్న కుమారుడు.

'పునాదిరాళ్లు' రాజ్‌కుమార్‌కు కూడా తొలి సినిమానే. నియంతృత్వంతో ఒక గ్రామాన్ని తన గుప్పిట్లో ఉంచుకొని , అరాచకాలు చేసే ఒకానొక సర్పంచిపై అతని కొడుకే తిరుగుబాటు చెప్పే ఇతివృత్తంతో 'పునాదిరాళ్లు' చిత్రం రూపుదిదుకొంది. ఈ సినిమాలో సర్పంచిగా గోకిన రామారావు, ఆయన కొడుకుగా నరసింహరాజు నటించారు. నరసింహరాజు స్నేహ బృందంలో చురుకైనవాడిగా చిరంజీవి నటించారు. అయితే 'పునాదిరాళ్లు' చిత్రనిర్మాణం లేట్ అవడంతో, చిరంజీవి తొలి చిత్రంగా 'ప్రాణం ఖరీదు' విడుదల కాగా, ఆయన ఏడో సినిమాగా 'పునాదిరాళ్లు' విడుదలైంది. ప్రేక్షకుల ప్రశంసలే కాదు ఐదు నంది అవార్డులు కూడా ఈ చిత్రానికి లభించాయి. ఆ తర్వాత 'ఈ సామ్రాజ్యం మాకొదు', 'మనవూరి గాంధీ', 'ఇంకా తెలవారదేమి', 'తాండవకృష్ణ తారంగం', 'మా సిరిమల్లి' చిత్రాలకు రాజ్‌కుమార్ దర్శకత్వం వహించారు.

చిరంజీవితో...(ఫైల్ ఫొటో)

చాలా బాధాకరం : చిరంజీవి

దర్శకుడు రాజ్ కుమార్ మృతి తీరని లోటని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజ్ కుమార్ నన్ను కలసి తన దర్శకత్వంలో వస్తున్న"పునాది రాళ్లు"సినిమాలో వేషం వెయ్యమని అడిగారు. అప్పుడు నేను ఇనిస్టిట్యూట్లో శిక్షణ తీసుకుంటున్నాను పూర్తి కాకుండా ఎలాఅన్నా కూడా బలవంతంగా నువ్వే చేయాలి అని నాతో చేయించడం జరిగింది. అలా 'పునాది రాళ్లు' సినిమా షూటింగ్లో పాల్గొన్నాను. నా నట జీవితానికి అదే "పునాది రాళ్లు" వేసింది. ఈమధ్యనే మా ఇంటికి వచ్చి కలిశారు, అనారోగ్యంతో ఉన్నానని చెప్పడంతో అపోలో ఆస్పత్రికి పంపించి వైద్య పరీక్షలు కూడా చేయించడం జరిగింది ఆయన పూర్తి ఆరోగ్యంతో మళ్లీ నా దగ్గరకు వస్తారు అనుకున్నాను ఇంతలో ఇలా జరగటం చాలా బాధాకరం. రాజ్ కుమార్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను' అన్నారు.

రీతూ వర్మ, దుల్కర్ సల్మాన్

కనులు కనులను దోచాయంటే?

'ఓకే బంగారం', 'మహానటి' ఫేమ్ దుల్కర్ సల్మాన్, రీతూ వర్మ జంటగా నటించిన తమిళ చిత్రం 'కణ్ణుమ్ కణ్ణుమ్ కుళ్లయడిత్తా'. తెలుగులోకి 'కనులు కనులను దోచాయంటే'గా వస్తోంది. దేసింగ్ పెరియసామి దర్శకుడు. వయాకామ్ 18 స్టూడియోస్, ఆంటో జోసెఫ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ నిర్మించాయి. కెఎఫ్‌సి ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈ సినిమా తెలుగు రైట్స్‌ను సొంతం చేసుకుంది. ఈ నెల 28న సినిమా విడుదల కానుంది. శనివారం 'గుండెగిల్లి...' పాటను విడుదల చేశారు. మసాలా కాఫీ సంగీతం అందించిన ఈ బాణీకి సామ్రాట్ నాయుడు, పూర్ణాచారి సాహిత్యం అందించారు. దర్శకుడు మాట్లాడుతూ "హీరో ఓ మొబైల్ అప్లికేషన్ డెవలపర్. అతడి పేరు సిద్ధార్థ్. లగ్జరీ లైఫ్‌స్టైల్‌కు అలవాటు పడిన సిద్ధార్థ్, అతని స్నేహితుడు చేసిన తప్పుల వల్ల ఎటువంటి సమస్యల్లో చిక్కుకున్నారు? అందులో మీరా పాత్రమేటి? అనేది ఆసక్తికరం. మీరాగా రీతూ వర్మ నటించారు" అన్నారు. రక్షణ్, నిరంజని అహతియాన్, గౌతమ్ వాసుదేవ మీనన్ నటించిన ఈ చిత్రానికి స్వరాలు: మసాలా కాఫీ, నేపథ్య సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్.

ఫస్ట్ లుక్ : హిందీ చిత్రం 'సూరజ్ పే మంగళ్ భారీ'లో ఫాతిమా సనా షేక్

ఇతనెవరో గుర్తుపట్టారా?

ప్రభుదేవా

గుండు, మూడు అడ్డాల కళ్లజోడు, ముఖంపై రక్తంతో విభిన్నంగా కనిపిస్తున్న ఇతను ఎవరో గుర్తుపట్టారా? ప్రభుదేవా! ఇప్పటివరకూ ప్రేక్షకులు అతనిలో నృత్య దర్శకుణ్ణి, దర్శకుణ్ణి చూశారు. నటుడిగా రొమాంటిక్, కామెడీ, ఎమోషన్, డ్యాన్ చేయడాన్నీ చూశారు. అయితే... అతనిలో మరో కోణాన్ని చూపిస్తానంటున్నారు దర్శకుడు అధిక్ రవిచంద్రన్. ప్రభుదేవా హీరోగా అతడి దర్శకత్వంలో రూపొందుతున్న మిస్టరీ థ్రిల్లర్ 'బఘీరా'. ఆ సినిమా ఫస్ట్ లుక్ ఇది. 'జంగిల్ బుక్' చిత్రంలో బఘీరా స్ఫూర్తితో ప్రభుదేవా పాత్ర తీర్చిదిద్దారట. కళ్లజోడులో కనిపిస్తున్న 'జంగిల్ బుక్', '11:11', 'కార్' ఫొటోలకు సంబంధం ఉందని దర్శకుడు తెలిపారు.

మనసిక ఆగేలా లేదే!

సంజయ్, నిత్యాశెట్టి, విశ్వంత్

నటుడు బ్రహ్మాజీ తనయుడు సంజయ్ రావును హీరోగా పరిచయం చేస్తూ, భవ్య క్రియేషన్స్ పతాకంపై వి. ఆనందప్రసాద్ నిర్మిస్తున్న చిత్రం 'ఓ.. పిట్టకథ'. విశ్వంత్ దుద్దంపూడి మరో హీరో. నిత్యాశెట్టి హీరోయిన్. చెందు ముద్దు దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ సినిమా చిత్రీకరణ పూర్తయింది. ఇటీవల 'ఏమై పోతానే... మనసిక ఆగేలా లేదే!' పాటను పూజా హెగ్డే విడుదల చేశారు. ఈ పాట గురించి ఆనందప్రసాద్ మాట్లాడుతూ "చిత్రంలో సన్నివేశానికి తగ్గట్టు అమలాపురం, కాకినాడ పరిసర ప్రాంతాల్లో పాటను చిత్రీకరించాం. ఆ తర్వాతే ట్యూన్ కట్టాం. ఇంతకు ముందు 'లేడీస్ టైలర్'లో 'ఎక్కడ ఎక్కడ దాక్కున్నావే...' పాటలో దర్శకులు వంశీ ఈ విధమైన ప్రయోగం చేశారు. విజువల్స్ షూట్ చేశాక, ఇళయరాజాతో ట్యూన్ కట్టించారు. మేం ఆ విధంగా చేసిన ప్రయోగం ఆకట్టుకుంటుందని భావిస్తున్నాం. మార్చి 6న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం" అన్నారు. "ప్రతి సన్నివేశం నవ్విస్తూనే... మరోవైపు ఏం జరుగుతుందోననే ఉత్కంఠ కలిగిస్తుంది" అని చెందు ముద్దు అన్నారు.

నలుగురు కుర్రాళ్లు కలిసుంటే...

లాస్య శ్రీ, కార్తీక్

హరీశ్, వినోద్, కార్తీక్, వెంకట చరణ్, గీత్ షా, సంజన, లాస్య శ్రీ నటీనటులుగా రూపొందుతున్న చిత్రం 'పంక్చర్'. శ్రీరంగం శేషశ్రీ దర్శక నిర్మాత. శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దర్శక నిర్మాత మాట్లాడుతూ "నేటితరం కుర్రాళ్లు నలుగురు కలిసుంటే ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయన్న నేపథ్యంలో ఈ సినిమా ఉంటుంది. పూర్తి వినోదాన్ని పంచే చిత్రమిది" అని తెలిపారు.

పెళ్లయ్యాక మంచి చిత్రాల్లో నటిస్తున్నారు!

- జీవితా రాజశేఖర్

"ఆమని మంచి నటి. రాజశేఖర్‌గారితో 'అమ్మకొడుకు'లో నటించినప్పట్నుంచి నాకు పరిచయం. మంచి కథానాయికగా గుర్తింపు తెచ్చుకున్నారు. పెళ్లి తర్వాత కూడా మంచి చిత్రాల్లో నటిస్తూ తీరిక లేకుండా ఉన్నారు. ఈమధ్య మహిళా ప్రాధాన్య చిత్రాలు తగ్గాయి. సమంత, తాప్సీతో కొత్త దర్శకులు తీశారు. స్త్రీ శక్తిని ఎవరూ ఆపలేరు. ఈ సినిమా పెద్ద హిట్ కావాలి" అని జీవితా రాజశేఖర్ అన్నారు. ఆమని ప్రధాన పాత్రలో ఎత్తరి మారయ్య, చిన మారయ్య, గురవయ్య నిర్మించిన చిత్రం 'అమ్మ దీవెన'. శివ ఏటూరి దర్శకుడు. జీవితా రాజశేఖర్ ఈ సినిమా ట్రైలర్ విడుదల చేశారు. "మగదిక్కు లేని కుటుంబంలోని ఐదుగురు పిల్లల్ని ఒక మహిళ ఎలా చదివించింది? మంచి భవిష్యత్తు ఎలా ఇచ్చింది? అనేది చిత్రకథ" అని ఆమని అన్నారు. త్వరలో విడుదల తేదీ ప్రకటిస్తామని దర్శక-నిర్మాతలు తెలిపారు. ఈ చిత్రానికి వెంకట్ అజ్మీర సంగీత దర్శకుడు.

కలల్ని అమ్ముతాడు

అభిషేక్ బచ్చన్ హీరోగా కూకీ గులాటీ దర్శకత్వంలో అజయ్ దేవగణ్ నిర్మిస్తున్న 'ది బిగ్ బుల్' చిత్రాన్ని అక్టోబర్ 23న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. 'ది మ్యాన్ హూ సోల్డ్ డ్రీమ్స్ టు ఇండియా' (భారతదేశానికి కలల్ని అమ్మే వ్యక్తి) అనేది ఉపశీర్షిక. స్టాక్ బ్రోకర్ హర్షద్ మెహతా జీవితం స్ఫూర్తితో ఈ చిత్రం రూపొందించినట్టు సమాచారం.

మార్చిలో అంగ్రేజీ...

మూడేళ్ల క్రితం ప్రేక్షకులకు 'హిందీ మీడియమ్' చూపించిన ఇర్ఫాన్ ఖాన్, మార్చి 23న 'అంగ్రేజీ మీడియమ్' చూపించడానికి సిద్ధమయ్యారు. కరీనా కపూర్ ఖాన్, రాధికా మదన్, దీపక్ డోబ్రియల్, డింపుల్ కపాడియా తదితరులు నటించారు. ఇటీవల విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. విమర్శకులతో పాటు ప్రేక్షకుల ప్రశంసలు, భారీ వసూళ్లు సాధించిన 'హిందీ మీడియమ్'కి సాకేత్ చౌదరి దర్శకత్వం వహించగా... తాజా చిత్రానికి హోమీ అదజానియా దర్శకుడు.



నెంబర్ 2 సంపన్నుడు 'డీమార్ట్' దమానీ

1,780 కోట్ల డాలర్లకు చేరిన సంపద.. ఫోర్బ్స్ రియల్‌టైమ్ బిలియనీర్స్ ఇండెక్స్ వెల్లడి

దేశంలో నెంబర్ వన్ సంపన్నుడు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్ అంబానీ. మరి రెండో స్థానంలో ఉన్న సంపన్నుడు ఎవరో తెలుసా? ఆయన అవెన్యూ సూపర్ మార్ట్స్ వ్యవస్థాపకుడు, డీమార్ట్ ప్రమోటర్, ప్రముఖ ఇన్వెస్టర్ రాధాకృష్ణన్ దమానీ. దమానీతోపాటు ఆయన కుటుంబ సంపద 1,780 కోట్ల డాలర్లుగా ఉందని ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్స్ ఇండెక్స్ వెల్లడించింది. ఫిబ్రవరి 13న బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీలో అవెన్యూ సూపర్‌మార్ట్స్ షేరు ధర రూ.2,559 స్థాయికి చేరుకుంది. ఫలితంగా దమానీ కుటుంబ సంపద 9.6 కోట్ల డాలర్లు పెరిగి 1,780 కోట్ల డాలర్లకు చేరుకుంది. ఇటీవలే షేర్ల విక్రయం ద్వారా దాదాపు రూ.4,000 కోట్లు కంపెనీ సమీకరించింది. ఈ నేపథ్యంలో అవెన్యూ సూపర్ మార్ట్స్ షేరు జోరు పెరిగింది. ఇదే దమానీని రెండో అతిపెద్ద సంపన్నుడిని చేసింది. దమానీ కుటుంబంలో గోపీకృష్ణన్ ఎస్ దమానీ, శ్రీకాంతాదేవీ ఆర్ దమానీ, కిరణ్ దేవీ జీ దమానీ ఉన్నారు. వీరు కూడా అవెన్యూ సూపర్‌మార్ట్స్ ప్రమోటర్లుగా ఉన్నారు. తొలి డీమార్ట్ స్టోరు ముంబైలో 2002లో ప్రారంభించారు. 2018 వార్షిక నివేదిక ప్రకారం 11 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో 176 డీమార్ట్ స్టోర్లున్నాయి. అవెన్యూ సూపర్‌మార్ట్స్ రాబడి రూ.19,916 కోట్లు ఉండగా.. లాభం రూ.936 కోట్లుగా ఉంది. ఇదిలా ఉంటే.. ఫోర్బ్స్ రియల్‌టైమ్ బిలియనీర్ ఇండెక్స్ ప్రకారం.. ముకేష్ అంబానీ సంపద 5,740 కోట్ల డాలర్లుగా ఉంది. దమానీ తర్వాతి స్థానాల్లో హెచ్ సీఎల్ సారథి శివ్ నాడార్ (1,650 కోట్ల డాలర్లు), ఉదయ్ కోటక్ (1,490 కోట్ల డాలర్లు), గౌతమ్ అదానీ (1,410 కోట్ల డాలర్లు), లక్ష్మీ మిట్టల్ (1,210 కోట్ల డాలర్లు) ఉన్నారు.

స్టార్ హెల్త్ 'ఔట్‌పేషెంట్ కేర్' పాలసీ

ఔట్ పేషెంట్ సేవల కోసం స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కొత్త ఆరోగ్య బీమా పాలసీ తీసుకొచ్చింది.'స్టార్ ఔట్‌పేషెంట్ కేర్ ఇన్సూరెన్స్ పాలసీ' పేరుతో దీన్ని తీసుకువచ్చింది. కన్సల్టేషన్, వైద్య పరీక్షలు, మెడికల్ బిల్లులతో సహా పలు ఔట్‌పేషెంట్ వైద్య సేవలకు ఈ పాలసీ కింద బీమా రక్షణ లభిస్తుంది. ఆస్పత్రుల్లో చేరాల్సిన అవసరం లేని వైద్య సేవల ఖర్చుల కవరేజీ కోసం ఈ పాలసీ తీసుకువచ్చింది.

- పాలసీని 18- 50 ఏళ్ల వయస్కులు తీసుకోవచ్చు.
- 25 ఏళ్ల వయసు వరకు డిపెండెంట్ పిల్లలకు బీమా రక్షణ
- ఒక కుటుంబంలో గరిష్ఠంగా ఆరుగురు బీమా రక్షణ పొందవచ్చు
- పాలసీ గడువు ఒక సంవత్సరం
- అందుబాటులో వ్యక్తిగత, ఫ్యామిలీ ఫ్లోటర్ పథకాలు
- రూ.లక్ష వరకు ఔట్‌పేషెంట్ వైద్య సేవలకు బీమా రక్షణ
- వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఫిజియోథెరపీ, ఔషధాల ఖర్చులకు కవరేజీ
- ప్రమాదాలతో తలెత్తే నేత్ర చికిత్సల ఖర్చులకూ బీమా రక్షణ

బజాజ్ అలియాంజ్ 'హెల్త్ ఇన్ఫినిటీ'

బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ సరికొత్త ఆరోగ్య బీమా పాలసీ 'హెల్త్ ఇన్ఫినిటీ'ని విడుదల చేసింది. ఈ పాలసీ కింద అపరిమిత సమ్ ఇన్సూరెన్స్‌ను కంపెనీ అందిస్తోంది. ఇలాంటి పాలసీ పరిశ్రమలోనే మొదటి సారిగా అందుబాటులోకి తీసుకువచ్చినట్టు కంపెనీ చెబుతోంది. రోజువారీ గది అద్దె ప్రాతిపదికన ఈ పాలసీని తెచ్చినట్టు పేర్కొంది. ఈ పాలసీని ఏడాది, రెండు లేదా మూడేళ్లకాలానికి తీసుకోవచ్చు. రోజువారీ గది అద్దె శ్రేణి (రూ.3,000 నుంచి రూ.50,000) ఆధారంగా ఒక వ్యక్తి కవరేజీ పరిమితిని ఎంచుకోవచ్చు. వ్యక్తి వయసు, ఎంచుకున్న రోజువారీ గది అద్దె, కో-పేమెంట్ ఆప్షన్ వంటి వాటిని బట్టి ప్రీమియం ఆధారపడి ఉంటుంది. 60 రోజుల ప్రీ హాస్పిటలైజేషన్, 90 రోజుల పోస్ట్ హాస్పిటలైజేషన్ వ్యయాలు, ప్రతి హాస్పిటలైజేషన్‌కు రూ.5,000 వరకు రోడ్ అంబులెన్స్ వ్యయాలు, డే కేర్ ప్రొసీజర్స్ వంటివి ఈ పాలసీ కింద కవర్ అవుతాయని కంపెనీ పేర్కొంది.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

15వ తేదీకి..		విజయవాడ	413
హైదరాబాద్	401	విశాఖపట్నం	417
16వ తేదీకి..		వరంగల్	404
చిత్తూరు	448	డజను గుడ్లు రూ. 60	
గోదావరి	413		

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	54	విజయవాడ	60
వరంగల్	54	గుంటూరు	60
మహబూబ్‌నగర్	54	ఒంగోలు	62
కరీంనగర్	55	చిత్తూరు	74
కర్నూలు	54	నెల్లూరు	74
విశాఖపట్నం	60	అనంతపురం	63
గోదావరి	54		

ప్రముఖ ఫుట్‌వేర్ బ్రాండ్ వాక్‌మేట్ ప్రచారకర్తగా టాలీవుడ్ నటి నయనతారను నియమించుకుంది. ఈ సందర్భంగా నయనతారకు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బాస్టియన్ జోసెఫ్ శుభాకాంక్షలు తెలిపారు.

పెట్టుబడులపై బడ్జెట్ ప్రభావం ఎంత?

ఈ నెల ఒకటో తేదీన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించిన బడ్జెట్‌లో ఆదాయ పన్ను విధానంలో ఒక రకంగా భారీ మార్పులే ప్రతిపాదించారు. బడ్జెట్ పత్రాల ప్రకారం ఐటీ పరిధిలోకి వచ్చే వారికి రెండు ఆప్షన్లు సమాంతరంగా అందుబాటులో ఉంటాయి. వాటిలో ఏదో ఒకటి ఎంచుకోవచ్చు. అలాగే ఇతర సెక్షన్లలో కూడా మరి కొన్ని మార్పులు ప్రకటించారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఇవి అమల్లోకి రానున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఎలాంటి వైఖరి అవలంబించాలో 'ఆంధ్రజ్యోతి బిజినెస్‌ప్లస్' పాఠకులకు వివరిస్తున్నారు బ్యాంక్ బజార్ సీఈఓ అదిల్ శెట్టి.

20% మినహాయింపులతో..

కొత్త విధానం పన్ను వ్యవస్థను మరింత సరళం చేస్తుందని ప్రకటించినప్పటికీ అదే మీకు మంచిదని అనుకోవాల్సిన అవసరం లేదు. కొన్ని పరిస్థితుల్లో పాత విధానమే లాభదాయకం కావచ్చు. అధిక శాతం మంది ఐటీ మదింపుదారులను దృష్టిలో ఉంచుకుని పరిశీలిస్తే 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.20 లక్షల వరకు ఆదాయం ఉన్న వారు 20 శాతం మినహాయింపులపై దృష్టి పెట్టవచ్చు. ఉదాహరణకు రూ.10 లక్షల ఆదాయంపై స్టాండర్డ్ డిడక్షన్ (రూ.50 వేలు), సెక్షన్ 80సీ (రూ.1.5 లక్షల వరకు), 80డీ (రూ.25,000-రూ.1 లక్ష), 24బీ (రూ.2 లక్షలు), ఇతరత్రా మినహాయింపులేవైనా ఉంటే అవి అన్నీ వర్తిస్తాయి. ఈ ఆదాయం శ్రేణిలో పాత విధానం ప్రకారం ఎలాంటి మినహాయింపులు లేకుండా రూ.1.17 లక్షల పన్ను భారం పడుతుంది. కొత్త విధానం ప్రకారం పడే పన్ను భారం రూ.78 వేలు. ఈ శ్రేణిలోని వారు పాత విధానం ఎంచుకుని మినహాయింపులన్నీ పొందితే పన్ను భారం రూ.75,400కి తగ్గుతుంది. ఈ లెక్క ప్రకారం చూస్తే మినహాయింపులన్నీ వర్తింపచేసుకుంటూ, తగినంత బీమా ప్రయోజనం పొందుతూ పన్ను ఆదా చేసుకునే వ్యూహం మంచిది.

ఎఫ్‌డీలు మంచివే.. రాబడులే తక్కువ

డిపాజిట్ బీమా, క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ (డీఐసీజీసీ) కింద బ్యాంకు డిపాజిట్లపై బీమాను రూ.1 లక్ష నుంచి రూ.5 లక్షలకు బడ్జెట్‌లో పెంచారు. అంటే వాణిజ్య, సహకార బ్యాంకుల్లో మనం చేసే డిపాజిట్లపై ఆయా బ్యాంకులు దివాలా తీసిన పక్షంలో రూ.5 లక్షల వరకు పరిహారం అందుతుంది. మిగులు సొమ్మును అధిక వడ్డీ ఆశ చూపే బ్యాంకుల్లో డిపాజిట్ చేయడానికి ఇది ఆకర్షణీయంగా ఉంటుంది. కాని వీటిపై పన్ను చెల్లింపు అనంతర రాబడి చాలా తక్కువగా ఉంటుంది. ఉదాహరణకి 7 శాతం వడ్డీ ఇచ్చే డిపాజిట్‌పై గిట్టుబాటయ్యే చివరి వడ్డీ రేటు 5.6 శాతం మాత్రమే అవుతుంది. యువతరం అయితే లిక్విడిటీ అవసరాల కోసం ఇలాంటి డిపాజిట్లలో ఇన్వెస్ట్ చేయవచ్చు తప్పితే దీర్ఘకాలంలో సంపద కూడబెట్టాలనుకునే వారికి మాత్రం ఇవి అంత అనుకూలం కాదు.

బడ్జెట్ హౌసింగ్‌కు ప్రోత్సాహకాలు

మధ్యతరగతికి చెందిన ఇంటి యజమానులకు క్రెడిట్ అనుసంధానిత సబ్సిడీలను బడ్జెట్‌లో రెన్యూ చేయలేదు. కానీ 80 ఈఈఏ సెక్షన్ కింద అందిస్తున్న ప్రయోజనాలను మాత్రం మరో ఏడాది పొడిగించారు. మనకు పన్ను లాభాలందించే అద్భుతమైన మార్గం గృహ రుణాలే. మీ గృహ రుణం 80 ఈఈఏ సెక్షన్‌కు అర్హత గలదైతే మినహాయింపులు రూ.5 లక్షల వరకు పెంచుకునే ఆస్కారం ఉంటుంది. ఈ రకంగా చూస్తే పాత ఐటీ శ్లాబ్‌లు లాభదాయకం. ప్రస్తుతం రియల్ ఎస్టేట్‌లో భారీ ఇన్వెంటరీ అందుబాటులో ఉండడం, తక్కువ వడ్డీ రేట్ల శకం, భారీ పన్ను మినహాయింపులను పరిగణనలోకి తీసుకుంటే బడ్జెట్ గృహాల కొనుగోలు మంచి ఆప్షన్.

ఎంఎఫ్‌లు ఆకర్షణీయమే

మ్యూచువల్ ఫండ్ల (ఎంఎఫ్) పై వచ్చే డివిడెండుపై 10 శాతం టీడీఎస్‌ను బడ్జెట్‌లో ప్రతిపాదించారు. అయితే ఈ సందర్భంగా వాడిన పదజాలం కొంత గందరగోళానికి దారి తీసింది. దానిపై ఐటీ శాఖ ఇచ్చిన వివరణ ప్రకారం ఏడాదికి డివిడెండ్లపై వచ్చే ఆదాయం రూ.5 వేలు దాటితే ఆ డివిడెండు మొత్తం మీదనే పన్ను పడుతుంది. కొత్త పన్ను విధానంలోకి మారాలనుకునే వారి కోణంలో దీన్ని పరిశీలించినట్టయితే పన్ను ఆదాను మరిచిపోయి కేవలం సంపద సృష్టిపై దృష్టి పెట్టడం మంచిది. ఇందుకు క్రమానుగత పెట్టుబడులు (సిప్) మంచి సాధనం. ఒకవేళ పాత పన్ను విధానంలోనే ఉంటే పన్ను మినహాయింపుతో పాటు సంపద సృష్టికి ఈఎల్ఎస్ఎస్ చక్కగా ఉపయోగపడుతుంది.

బీమాను నిర్లక్ష్యం చేయొద్దు

జీవిత, ఆరోగ్య బీమా ఏదైనా పన్ను ఆదా కోణంలోనే చూస్తారు. ఇది చాలా తప్పు. బీమా అనేది ఆర్థిక రక్షణ కల్పించే సాధనంగానే పరిగణించాలి. పన్ను ఆదా అనేది ద్వితీయ ప్రాధాన్యం గల అంశం. అందువల్ల కొత్త, పాత పన్ను విధానాల్లో దేన్ని ఎంచుకున్నప్పటికీ తీవ్ర అనారోగ్యాల పాలై కుటుంబ ఆర్థిక స్థితి తలకిందులు కాకుండా ఉండాలంటే రెండు రకాల బీమా తప్పనిసరి. భార్య, పిల్లల కోసం ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్, తల్లిదండ్రుల కోసం మరో ప్లాన్ తీసుకోవడం మంచిది.

పంజాబ్ పాఠశాల వ్యాన్‌లో మంటలు..

నలుగురు విద్యార్థుల సజీవ దహనం

చండీగఢ్, ఫిబ్రవరి 15: పంజాబ్‌లోని సంగ్రూర్ జిల్లాలో ఘోరం చోటుచేసుకుంది. పాఠశాల వ్యాన్‌లో అకస్మాత్తుగా మంటలు రేగడంతో శనివారం నలుగురు విద్యార్థులు సజీవ దహనమయ్యారు. కాసేపట్లో ఇంటికి చేరాల్సిన వారు విగతజీవులుగా మారారు. దుర్ఘటన సమయంలో బస్సులో 12 మంది విద్యార్థులుండగా.. 8 మందిని స్థానికులు రక్షించారు. వీరంతా 10-12 ఏళ్ల మధ్య వయసు పిల్లలు. వ్యాన్ డ్రైవర్ తలుపులు తెరిచి విద్యార్థులను రక్షించేందుకు యత్నించినా ఫలితం లేకపోయింది.

టేకాఫ్ సమయంలో రన్‌వేపై జీపు

▸▸ పుణెలో ఎయిర్ ఇండియా విమానానికి తప్పిన ముప్పు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: పుణె విమానాశ్రయంలో ఎయిర్ ఇండియాకు చెందిన ఏ321 విమానానికి పెనుప్రమాదం తప్పింది. శనివారం ఉదయం విమానం టేకాఫ్ సమయంలో రన్‌వే మీద ఓ జీపు, మనిషి ఉండటంతో పైలట్ వెంటనే విమానాన్ని గాల్లో ఎగిరేలా చేశారు. ఆ సమయంలో విమానం 120 నాట్స్ వేగంతో ఉంది. ఒక్కసారిగా పైకి ఎగరడంతో విమానం బాడీ దెబ్బతింది. ప్రయాణికులకు ఎలాంటి నష్టం జరగలేదు. విమానాన్ని ఢిల్లీ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రాథమిక విచారణ జరుగుతోందని డీజీసీఏ అధికారులు తెలిపారు.

డబ్ల్యూహెచ్‌ఓ యోగా నిపుణుడిగా వర్సిటీ వీసీ

హరిద్వార్, ఫిబ్రవరి 15: హరిద్వార్‌లోని సంస్కృత విశ్వవిద్యాలయ (డీఎస్‌వీవీ) ఉప కులపతి చిన్మయ్ పాండ్యాను యోగా నిపుణుడిగా ప్రపంచ ఆరోగ్యసంస్థ(డబ్ల్యూహెచ్‌ఓ) ఎంపిక చేసింది. యోగాలోని సాధారణ నియమాలను తెలుసుకోవడానికి డబ్ల్యూహెచ్‌ఓ అభివృద్ధి చేస్తున్న మొబైల్ హెల్త్ అప్లికేషన్‌పై పాండ్యా సలహాలిస్తారని డీఎస్‌వీవీ తెలిపింది.

14 ఏళ్లు జైలుకు వెళ్లి.. ఎంబీబీఎస్ చదివి!

సుభాష్ పాటిల్

కలబురిగి, ఫిబ్రవరి 15: చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తి పేరు సుభాష్ పాటిల్. కర్ణాటకలోని కలబురిగికి చెందిన అతడు డాక్టర్ కావాలని చిన్నప్పటి నుంచే లక్ష్యంగా పెట్టుకున్నాడు. 1997లో ఎంబీబీఎస్‌లో చేరాడు. అయితే అనుకోకుండా 2002లో ఓ హత్య కేసులో జైలు కెళ్లాడు. కోర్టు అతనికి జీవిత ఖైదు విధించింది. 2016 లో విడుదలయ్యాడు. 14 ఏళ్లు జైలులో గడిపినప్పటికీ సుభాష్ తన లక్ష్యాన్ని మరువలేదు. 40 ఏళ్ల వయస్సులో మళ్లీ చదవడం ప్రారంభించాడు. కష్టపడి ఎంబీబీఎస్ పూర్తి చేశాడు. డాక్టర్ అయ్యాడు.

మే 4 నుంచి టీ ఎంసెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్‌తో పాటు పలు కోర్సుల్లో ప్రవేశానికి తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే ఎంసెట్ కోసం దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 21న ప్రారంభం కానుంది. అపరాధ రుసులు లేకుండా మార్చి 30వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. పరీక్ష నోటిఫికేషన్‌ను ఈనెల 19న జారీ చేయనున్నారు. మే 4నుంచి 11వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఇంజనీరింగ్ విభాగం పరీక్షను మే 4, 5, 7 తేదీల్లో, అగ్రికల్చర్ విభాగం పరీక్షను మే 9, 11 తేదీల్లో నిర్వహిస్తారు. రోజూ రెండు సెషన్లలో పరీక్షలు ఉంటాయి. ఈ మేరకు శనివారం జేఎన్‌టీయూలో భేటీ అయిన సెట్ కమిటీ పరీక్షల తేదీలను ఖరారు చేసింది.

పేలిపోనున్న అరుణ తార?

▸▸ కోటి సంవత్సరాల వయసులో చివరిరోజులు లెక్కిస్తున్న బిటెల్‌జ్యూస్ నక్షత్రం

▸▸ సూపర్‌నోవాగా మారి పేలడమే తరువాయి?

మసక బారుతున్న బిటెల్‌జ్యూస్

న్యూయార్క్, ఫిబ్రవరి 15 : ఓరియన్ నక్షత్ర మండలంలో ఎరుపు రంగులో అత్యంత ప్రకాశవంతంగా ఉండే బిటెల్‌జ్యూస్ నక్షత్రం అంతరించబోతోందా? త్వరలోనే అది సూపర్‌నోవాగా మారి పేలబోతోందా? ఈ ప్రశ్నలకు అమెరికాలోని విల్లనోవా వర్సిటీ ఖగోళ శాస్త్రవేత్తలు ఔననే సమాధానమే చెబుతున్నారు. ఈనేపథ్యంలో సూర్యుడి పరిమాణం కంటే వెయ్యిరెట్లు పెద్దగా.. సూర్యుడి కంటే 60 శాతం ఎక్కువ(3200 డిగ్రీల) ఉపరితల ఉష్ణోగ్రత ఉండే ఈ నక్షత్రం పేలితే ఏమవుతుందనే చర్చ సర్వత్రా జరుగుతోంది. బిటెల్‌జ్యూస్ భూమికి 700 కాంతి సంవత్సరాల దూరంలో ఉంటుంది. అక్కడి నుంచి భూమికి కాంతి ప్రసరించాలంటే దాదాపు 650 ఏళ్లు పడుతుంది. ఒకవేళ అది పేలితే ప్రమాదకరమైన గామా కిరణాలు వెలువడతాయని.. అయితే అవి భూమిని చేరేలోపే చెల్లాచెదురైపోతాయని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఒకప్పుడు ఓరియన్ నక్షత్ర మండలంలో 12వ అత్యంత ప్రకాశవంతమైన నక్షత్రంగా పేరొందిన బిటెల్‌జ్యూస్ ఇప్పుడు ఆ విషయంలో 23వ స్థానానికి తగ్గింది. కోటి సంవత్సరాల వయసును పూర్తి చేసుకున్న ఈ అరుణ వర్ణపు తార చివరి రోజులను లెక్కిస్తోంది. ప్రస్తుతం అది 430 రోజుల పల్సేషన్ పీరియడ్ దశలో ఉంది. ఇప్పటికే బాగా తగ్గిపోయిన దాని ప్రకాశక శక్తి ఈనెల 21కల్లా మరింత తగ్గి.. అది కాంతివిహీన స్థితికి చేరుకొనే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఇదే జరిగితే దాని ఉపరితలంపై జరిగే మార్పుల కారణంగా బిటెల్‌జ్యూస్ సూపర్‌నోవాగా మారి పేలుతుందని విశ్లేషించారు. మరోవైపు ఆ నక్షత్రం పేలే దృశ్యాన్ని మనం చూడగలమా? చూడలేమా? అనేదానిపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది.

3 గంటలు.. రూ. 100 కోట్లు

ఇదీ ట్రంప్ పర్యటన ఖర్చు!.. అహ్మదాబాద్‌లో శరవేగంగా పనులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారత పర్యటనలో భాగంగా అహ్మదాబాద్‌లో ప్రధాని మోదీతో కలిసి ఉపన్యసించనున్నారు. ఆయన మూడు గంటల పాటు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గడపనున్నారు. ఈ మూడు గంటల పర్యటన కోసం అధికారులు రూ. 100 కోట్లు వెచ్చిస్తున్నారు. ఇందులో సింహభాగం అహ్మదాబాద్ నగర పాలక సంస్థ (ఏఎంసీ), అహ్మదాబాద్ పట్టణాభివృద్ధి సంస్థ (ఏయూడీఏ) భరిస్తుండగా.. కేంద్ర ప్రభుత్వం రూ. 14 కోట్లు అందజేయనుందని అధికారులు తెలిపారు. కొత్త రోడ్ల ఏర్పాటు, రోడ్ల మరమ్మతుకు రూ. 80 కోట్లు కేటాయించగా.. పనులు శరవేగంగా సాగుతున్నాయి. ట్రంప్ భద్రతకు రూ. 12 కోట్ల నుంచి రూ. 15 కోట్ల దాకా.. మోటేరా స్టేడియంలో దాదాపు లక్ష మంది అతిథుల కోసం రూ. 7 కోట్ల నుంచి రూ.10 కోట్ల దాకా, రోడ్ల మధ్యలో ఈత జాతి చెట్ల ఏర్పాటుకు రూ.6 కోట్లు, మోదీ-ట్రంప్ రోడ్‌షో వెంబడి సాంస్కృతిక కార్యక్రమాలకు రూ. 4 కోట్లను వెచ్చిస్తున్నారు. ట్రంప్ రోడ్‌షోకు సుమారు 10 వేల మంది పోలీసులతో భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా.. ఫేస్‌బుక్‌లో తానే నంబర్-1 అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్వీట్ చేశారు. నంబర్-2 స్థానంలో భారత ప్రధాని మోదీ ఉన్నారని ఆయన పేర్కొన్నారు. అయితే.. ఇది వాస్తవ విరుద్ధమని నెటిజన్లు తేల్చారు. ట్రంప్ అధికారిక పేజీని 2.59 కోట్ల మంది లైక్ చేశారని.. మోదీ పేజీకి 4.46 కోట్ల లైక్స్ ఉన్నాయన్నారు. ఎఫ్‌బీలో ఫుట్‌బాల్ ఆటగాడు క్రిస్టియానో రొనాల్డో నంబర్-1 అని.. అతడి పేజీని 12.24 కోట్ల మంది లైక్ చేశారన్నారు.

భారత్.. అభివృద్ధి చెందిన దేశం!

భారత్ ఇకపై అభివృద్ధి చెందుతున్న దేశం కాదా? మన దేశానికి అభివృద్ధి చెందిన దేశం అనే హోదా వచ్చేసిందా?? శివసేన అధికార పత్రిక సామ్నాలో శనివారం ప్రచురితమైన సంపాదకీయం ఔననే అంటోంది. ట్రంప్ పర్యటన నేపథ్యంలో అమెరికా వాణిజ్య ప్రతినిధులు (యూఎస్‌టీఆర్) భారత్ చేరుకున్నారని పేర్కొంది. ఈ క్రమంలో.. భారత్‌కు అభివృద్ధి చెందిన దేశం అనే హోదా ఇచ్చేసిందని, దీనివల్ల చాలా విషయాల్లో ఇకపై లబ్ధి పొందలేమని పేర్కొంది. విద్య, ఆరోగ్యం, ఉపాధి, స్వచ్ఛత, పేదరిక నిర్మూలన వంటి అంశాల్లో నిర్ణీత పరామితులను చేరుకోకముందే ఇలాంటి హోదా రావడం మనకు నష్టమేనని అభిప్రాయపడింది.

ఎన్‌పీఆర్‌పై ఠాక్రే ముందుకే!

▸▸ మిత్రపక్షాల అభ్యంతరాలు బేఖాతరు

ముంబై, ఫిబ్రవరి 15: దేశవ్యాప్త ఆందోళనలు, మిత్రపక్షాల అభ్యంతరాలను పట్టించుకోకుండా సీఏఏ, ఎన్నార్సీ, ఎన్‌పీఆర్‌లపై ముందుకే వెళ్లాలని మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్ ఠాక్రే నిర్ణయించుకున్నారు. స్థానిక పత్రికల కథనాల ప్రకారం.. ఎన్‌పీఆర్‌ను రాష్ట్రంలో మే ఒకటి నుంచి జూన్ 15వ తేదీ వరకు నిర్వహించాలని మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించిన విధివిధానాలను 20 జిల్లాల కలెక్టర్లు, 15 మునిసిపల్ కార్పొరేషన్ చీఫ్‌లకు జనగణన డైరెక్టర్ రష్మీ జగ్దే, పరిపాలనా విభాగం ప్రధాన కార్యదర్శి వల్సా నాయర్ ఈ నెల 6వ తేదీన వివరించారు. సంకీర్ణ ప్రభుత్వం త్వరలో నోటిఫికేషన్ కూడా జారీ చేస్తుంది. సీఏఏ, ఎన్నార్సీ, ఎన్‌పీఆర్‌లను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, మహారాష్ట్రలో వీటికి అనుమతి ఇవ్వబోమని శివసేన మిత్రపక్షాలైన ఎన్సీపీ, కాంగ్రెస్ పార్టీలు ఇప్పటికే ప్రకటించాయి. శరద్‌పవార్ తీసుకున్న నిర్ణయాన్ని మిత్రపక్షాలన్నీ అమలు చేస్తాయని ఎన్సీపీ నేత మాజిద్ మెమన్ తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారమే నిర్ణయం తీసుకుంటామని అసెంబ్లీలో సీఎం ఉద్ధవ్ ఠాక్రే కూడా చెప్పారు. మహారాష్ట్రలో ఎన్‌పీఆర్ నిర్వహించేది లేదని ఉద్ధవ్ స్పష్టం చేశారు. కానీ ఏర్పాట్లు మాత్రం చాపకింద నీరులా ముందుకు సాగుతూనే ఉన్నాయి. కాగా, ఎన్నార్సీ, ఎన్‌పీఆర్‌లపై ప్రజల ప్రయోజనాల మేరకే నిర్ణయం తీసుకుంటామని ఠాక్రే హామీ ఇచ్చారని ఎన్సీపీ మంత్రి జితేంద్ర అహద్ చెప్పారు. మే ఒకటో తేదీ నుంచి రాష్ట్రంలో ఎన్‌పీఆర్ అమలు చేసేందుకు అధికారులను ప్రభుత్వం పురమాయించిందన్న వార్తలు నిరాధారమన్నారు.

కొత్త రోగం.. సంప్రదాయ వైద్యం

▸▸ కరోనాకు చైనా మందులతో చికిత్స

బీజింగ్/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: చైనాలో కరోనా మరణాల సంఖ్య 1,523కి చేరింది. వైరస్ కేంద్ర స్థానమైన హుబెయ్ ప్రావిన్స్‌లోనే శనివారం 143 మంది మృతి చెందారు. కొత్తగా 2,420 కొవిడ్-19 కేసులు నమోదయ్యాయి. దీంతో వైరస్ నిర్ధారణ కేసుల సంఖ్య 66 వేలు దాటింది. హుబెయ్ ప్రావిన్స్‌లో కరోనా కేసుల చికిత్సలో చైనా 3 వేల ఏళ్లనాటి సంప్రదాయ వైద్య విధానాన్ని అనుసరిస్తోంది. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఉన్న 2,200 మంది సంప్రదాయ వైద్య సిబ్బందిని హుబెయ్‌కు పంపారు. మరోవైపు కరెన్సీ ద్వారా వైరస్ వ్యాపించకుండా చైనా జాగ్రత్తలు తీసుకుంటోంది. వినియోగంలో ఉన్న యువాన్‌లను అతి నీల లోహిత కిరణాల వెలుగు ప్రసరింపజేయడం లేదా వైరస్ నశించేంత వేడిమికి గురి చేస్తోంది. అనంతరం నీల్ వేసి ప్రత్యేక గోదాంలలో 7-14 రోజులు వేరుగా ఉంచుతోంది. కాగా, విమానాశ్రయాల్లో స్క్రీనింగ్ ప్రారంభం కాకముందు.. కరోనా ప్రభావిత దేశాల నుంచి ఢిల్లీ వచ్చిన 17 మంది వైరస్ లక్షణాలతో ఆస్పత్రుల్లో చేరారు.

అట్టుడికిన తమిళనాడు

సీఏఏ వ్యతిరేక నిరసనపై లాఠీచార్జి

చెన్నైలో ఆందోళనకారులను అడ్డుకుంటున్న పోలీసులు

చెన్నై/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)కు వ్యతిరేకంగా చెన్నైలో చేపట్టిన ధర్నా ఉద్రిక్తతకు దారితీసింది. నిరసనకారులపై పోలీసులు లాఠీచార్జి జరపడంతో ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. బాధ్యులపై చర్యలకు డిమాండ్ చేశాయి. రాష్ట్రవ్యాప్తంగా శనివారం 200కుపైగా ప్రాంతాల్లో రాస్తారోకోలు నిర్వహించారు. చెన్నైలోని వాషర్‌మెన్‌పేట లాలాగుంట ప్రాంతంలో సీఏఏకు వ్యతిరేకంగా శుక్రవారం ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. రాత్రి పది గంటల వరకూ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. అనుమతి లేదంటూ నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జి జరిపారు. దీంతో ఆందోళనకారుల్లో కొందరు పోలీసులపై రాళ్లురువ్వారు. పరిస్థితి అదుపు తప్పడంతో సుమారు 300 మంది పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకుని ఆందోళనకారులను తరిమికొట్టారు. పలువురిని రోడ్డుపై ఈడ్చుకెళ్లి లాఠీలతో చితకబాదారు. 120 మందిని నిర్

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు

VIP MATRIMONY
(కమ్మ వారికి మాత్రమే)

కమ్మ వారి వివాహ సంబంధాలకై ప్రత్యేకముగా నడుపబడుచున్న సంస్థ

✆ : 8143538383, 9381579992

వధువు కావలెను

★ కమ్మ (BUSINESS). 28 / 5'11" / MBA (USA) / Business / 300 Cr. ★ 29 / 6'2"/ BBM / Business / 150 Cr. Ph: 8143538383

★ కమ్మ (BUSINESS). 27/6'1"/ MBA (ISB) / Business / Hyd / 200 Cr. ★ 26 / 5'10"/ M.Tech / Business / Hyd / 30 Cr. Ph: 8143538383

★ కమ్మ (DOCTOR). 26 / 6'1" / V.Fair / MD (GM) / 25 Cr. ★ 31 / 6'1"/ DM (Cardiology) / Jipmer / 20 Cr. Ph: 8143538383

★ కమ్మ (Now India) / 29/5'9"/ MS / $120K / Face Book / 100 Cr. గల వరునికి India నుండి వధువు కావలెను. Ph: 8143538383

★ కమ్మ (USA). 28/6'/ BE (Bits) / MS / $ 200 K / 50 Cr. ★ 27 / 5'10"/ MS / $ 100 K / 50 Cr. Ph: 8143538383

★ కమ్మ (USA). 27/5'8"/ MS / $150 K / 50 Cr. ★ 29 / 5'7"/ MS / $ 180 K / 40 Cr. Ph: 8143538383

★ కమ్మ (USA). 27/6'0"/ BE (IIT) / MS / $180K / 15 Cr. ★ 28 / 5'11"/ BE (NIT) / MS / $90K / 7 Cr ★ Ph: 8143538383

★ కమ్మ (INDIA). 28/5'10"/ IIT / IIM / 50 LPA / 15 Cr. ★ 28 / 5'11"/ BE (IIT) / 30 LPA / 5 Cr. ★ Ph: 8143538383

★ కమ్మ (INDIA). 28/6'2"/ MS / 12 LPA / 20 Cr. / Hyd. ★ 28 / 5'9"/ MS / 70K / 10 Cr. Ph: 8143538383

★ కమ్మ (WIDOW). 42/5'7"/ MBA / Business / 40 Cr. / Hyd గల వరునకు వధువు కావలెను. Ph: 8143538383

వరుడు కావలెను

★ కమ్మ (BUSINESS). 27 / 5'7"/ V.Fair / MBBS / 50 Cr. వధువుకు Doctor / Business వరుడు కావలెను. Ph: 8143538383

★ కమ్మ (BUSINESS). 27 / 5'7"/ V.Fair / BE / 50 Cr. / Hyd ★ 25 / 5'7"/ V.Fair / MBA / 30 Cr. Ph: 8143538383

★ కమ్మ (DOCTOR). 24/5'6"/ Beautiful / MD (GM) / 30 Cr. ★ 25 / 5'8"/ MS (GS) / 20 Cr. Ph: 8143538383

★ కమ్మ (USA). 25/5'3"/ V.Fair / MS / $120K / 20 Cr. ★ 24 / 5'4"/ V.Fair / MS / $110K / 10 Cr. Ph: 8143538383

★ కమ్మ (USA). 27/5'8"/ MS / $80K / 50 Cr. ★ 28 / 5'6"/ V.Fair / MS / $90K / 15 Cr. Ph: 8143538383

★ కమ్మ (USA). 28/5'5"/ BE (IIT) / MBA / $150 K / 25 Cr. ★ 29 / 5'7"/ V.Fair / BE (IIT) / MS / $ 120K / 5 Cr. Ph: 8143538383

★ కమ్మ (USA-CITIZEN). 24/5'5"/ V.Fair / MS / $100K / 6 Cr. ★ 28 / 5'6"/ V.Fair / MBA / $150K / 25 Cr. Ph: 8143538383

★ కమ్మ (INDIA). 24/5'5"/ V.Fair / BE / 6 LPA / 20 Cr. ★ 25 / 5'3"/ V.Fair / MBA / 9 LPA / 10 Cr ★ Ph: 8143538383

★ కమ్మ (INDIA). 26/5'8"/ V.Fair / M.Sc / 25 Cr. ★ 25 / 5'6"/ V.Fair / MBA / 50 Cr. Ph: 8143538383

★ కమ్మ (INDIA). 28/5'7" / BE (JNTU) / M.Tech (NIT) / 35 LPA / 4 Cr. వధువుకు Suitable వరుడు కావలెను. Ph: 8143538383

కస్తూరి మ్యారేజ్ లైన్స్

30 సం॥ నుండి తుమ్మల సుజాత, సునీత సిస్టర్స్ ఆధ్వర్యంలో అన్ని కులములకు దేశ, విదేశీ సంబంధాలు వేలాదిగా కుదిర్చి అందరి ఆదరాభిమానాలతో నడుపుచున్న అతిపెద్ద సేవాసంస్థ.

Cell: 98482 17771; 81217 95786
Ph : 0866-2433788; 0866-2438222
E-mail: kasturimarriages@gmail.com

వధువు కావలెను

Kapu: B.Tech, IIT, 5.9, 27, 33 L/A, 5Cr ★ B.Tech Bits MS, 5.9, 28, 150K$, 10Cr ★ IRS, 5.11, 31 ★ M.Tech, 5.11, 27, BEL (Govt.), 10Cr ★ MS Ortho, 27, 15Cr. ★ కస్తూరి మ్యారేజెస్: 98482 17771, 0866-2433788

Vysya: CA, 5.10, 27, 18 L/A ★ B.Tech, MBA, IIM, 5.9, 26, 18 L/A, 6Cr ★ B.Tech, MBA, IIM, 5.8, 28, 24 L/A, 20Cr ★ B.Tech, IIT, 5.7, 25, 18 L/A, 5Cr ★ కస్తూరి మ్యారేజెస్: 99632 32758, 0866-2433788

Padmasali: B.Tech, IIT, 5.7, 26, 24L/A ★ B.Tech, IIT, 5.8, 27, HPCL, 24L/A ★ B.Tech, 5.9, 27, AE(Govt) ★ B.Tech, MBA, IIM, 5.8, 27, 24L/A ★ కస్తూరి మ్యారేజెస్: 81217 95786, 0866-2438222

Velama: B.Tech, MBA, IIM, 5.10, 26, 24L/A ★ B.Tech, NIT, 6.0, 26, AE (Govt) ★ B.Tech, IIT, 5.8, 26, Bank PO, 10Cr ★ B.Tech, 5.10, 28, BEL (Govt) ★ కస్తూరి మ్యారేజెస్: 98482 17771, 0866-2433788

Mala: B.Tech, MBA, IIM, 5.8, 26, 24L/A ★ B.Tech, IIT, 5.8, 26, ONGC, 18L/A ★ B.Tech, 6.0, 26, HPCL ★ B.Tech, 28, BHEL ★ కస్తూరి మ్యారేజెస్: 99632 32758, 0866-2438222

Madiga: M.Tech, 5.7, 28, AE (Govt) ★ B.Tech, IIT, MBA, IIM, 5.8, 28, 24L/A ★ IES, 5.11, 28 ★ B.Tech, 5.8, 26, Incometax ★ M.Tech, 5.7, 30, DRDO ★ కస్తూరి మ్యారేజెస్: 81217 95786, 0866-2438222

Kamma: B.Tech, MBA, IIM, 5.10, 28, 48L/A, 25Cr ★ B.Tech Bits, MBA, IIM, 6.0, 27, 24L/A, 10Cr ★ B.Tech, IIT, 5.9, 27, 48L/A, 5Cr ★ B.Tech, 6.0, 28, 10L/A, 30Cr ★ తుమ్మల సుజాత: 81217 95786, 0866-2438222

Kamma: B.Tech, IIT, MS, 5.8, 27, 150K$, 20Cr ★ B.Tech, MS, 5.9, 27, 140K$, 25Cr ★ B.Tech, MBA, IIM, MS, 6.0, 29, 180K$, 15Cr ★ B.Tech, MS, 5.11, 27, 250K$, 20Cr ★ తుమ్మల సుజాత: 98482 17771, 0866-2433788

Kamma: DM, Nuroo, 5.10, 31, 6Cr ★ MD, Genl, 6.0, 26, 50Cr ★ MS, Genl 5.11, 29, 60Cr ★ MD, Pedia 6.0, 30, 100Cr ★ MD, Radiyo, 5.8, 29, 200Cr ★ MDS, 6.0, 29, 12Cr ★ తుమ్మల సుజాత: 99632 32758, 0866-2438222

Kamma: M.Tech, NIT, 26, HPCL, 18L/A, 5Cr ★ M.Tech, NIT, 6.0, 26, AEE (Govt), 3Cr ★ Group-1, 5.9, 30 ★ Group-II, 6.0, 28, 10Cr ★ B.Tech, 6.0, 29, CAG, 10Cr ★ తుమ్మల సుజాత: 81217 95786, 0866-2438222

Kamma: All Business / B.Tech, 6.0, 27, 80Cr ★ B.Tech, 6.0, 26, 100Cr ★ B.Tech, 6.0, 29, 35Cr ★ Pharm-D, 6.0, 24, 50Cr ★ తుమ్మల సుజాత: 98482 17771, 0866-2433788

వరుడు కావలెను

Kapu: B.Tech, 5.4, 25, MNC, 50Cr ★ BE, MS, 5.5, 24, 90K$, 5Cr ★ B.Tech, MS, 26, 100K$, 4Cr ★ B.Tech, MS, 24, 100K$, 10Cr ★ MD, Genl, 5.3, 26, 2Cr ★ కస్తూరి మ్యారేజెస్: 98482 17771, 0866-2433788

Vysya: B.Tech, 5.6, 24, Infosis, 1Cr ★ B.Tech, 5.3, 24, Accenture, 50L ★ B.Tech, 5.3, 21, TCS, 25L ★ B.Tech, MBA, IIM, 5.3, 25, 18L/A ★ B.Tech, 5.3, 24, 10Cr ★ కస్తూరి మ్యారేజెస్: 99632 32758, 0866-2438222

Padmasali: M.Tech Bits, 5.6, 26, 15L/A ★ B.Tech, NIT, 5.4, 23, 12L/A ★ B.Tech, MS, 5.5, 24, 100K$ ★ CA, 5.3, 24, MNC ★ B.Tech, 5.3, 23, TCS, 3Cr ★ కస్తూరి మ్యారేజెస్: 81217 95786, 0866-2433788

Velama: B.Tech, MBA, 24, 14L/A ★ B.Tech, 5.4, 25, Bank PO, 5Cr ★ Group-II, 5.2, 25 ★ CA, 5.4, MNC 12L/A ★ B.Tech, 5.6, 24, CTS, 1Cr ★ కస్తూరి మ్యారేజెస్: 98482 17771, 0866-2433788

Mala: B.Tech, 5.3, 24, HPCL, 12L/A ★ B.Tech, 5.4, 24, Google ★ B.Tech, 5.6, 26, Andhra Bank ★ B.Tech, 5.4, 26, DRDO ★ B.Tech, MS, 26, 100K$, ★ కస్తూరి మ్యారేజెస్: 99632 32758, 0866-2438222

Madiga: B.Tech, 5.5, 24, Andhra Bank ★ B.Tech, NIT, 5.4, 22, MNC ★ MBBS, 24, 5Cr ★ M.Tech, IIT, 5.4, 25, ISRO ★ B.Tech, 24, AE (Govt) ★ కస్తూరి మ్యారేజెస్: 81217 95786, 0866-2433788

Kamma: B.Tech, NIT, 5.5, 22, Intel, 13L/A, 5Cr ★ B.Tech, 5.5, 2.4, Infosis, 15Cr ★ B.Tech, IIIT, 5.6, 23, Infosis, 10Cr ★ MBA, 24, 50Cr ★ తుమ్మల సుజాత: 81217 95786, 0866-2438222

Kamma: B.Tech, MS, 5.7, 24, 90K$, 2Cr ★ B.Tech, MS, 5.4, 25, 120K$, 20Cr ★ B.Tech Bits, MS, 5.7, 25, 180K$, 5Cr ★ B.Tech, MS, 5.4, 25, 70K$, 3Cr ★ తుమ్మల సుజాత: 98482 17771, 0866-2433788

Kamma: MD, Radio, 5.5, 26, 80Cr ★ MD, Derma, 5.6, 25, 15Cr ★ MS, ENT, 5.4, 26, 100Cr ★ MS, Genl, 5.8, 25, 25Cr ★ MS, Gynic, 5.7, 25, 20Cr ★ తుమ్మల సుజాత: 99632 32758, 0866-2438222

Kamma: LLB, 5.8, 24, 35Cr ★ BBM, 5.6, 23, 20Cr ★ B.Tech, 5.5, 24, 35Cr ★ B.Tech, 5.5, 24, 40Cr ★ B.Tech, MS, 5.4, 26, 40Cr ★ BDS, 5.6, 25, 40Cr ★ తుమ్మల సుజాత: 98482 17771, 0866-2433788

Kamma: BE, MS, 5.4, 25, 65K$, 3Cr ★ BE, MS, 5.7, 25, 80K$, 2Cr ★ BE, MS, 5.5, 25, 90K$, 3Cr ★ BE, MS, 5.5, 25, 80K$, 6Cr ★ BE, MS, 5.7, 25, 25Cr ★ తుమ్మల సుజాత: 81217 95786, 0866-2438222

పర్వతనేని (కమ్మ) వివాహ వేదిక

గమనిక: డిగ్రీలోపు వధువులకు ఉచిత రిజిస్ట్రేషన్ నెలరోజులపాటు కలదు.

కమ్మవారికొరకు అనుభవజ్ఞులైన పర్వతనేని రామబ్రహ్మం

సత్య అపార్ట్‌మెంట్, మురళి ఫార్చ్యూన్ రోడ్డు, విజయవాడ.
✆ 9849350056, 8019350056
mail: pmc.brahmam@yahoo.com

పర్వతనేని శ్రీకాంత్ - హైదరాబాద్
219, పద్మావతి ప్లాజా, కె.పి.హెచ్.బి. మెయిన్ రోడ్డు.
✆ 8886664567, 7036063577
mail: pmc_kammamarriages@yahoo.com

వధువు కావలెను

కమ్మ- 30 5'11 MS $140K 3cr; 29 5'10 MS $73K 25cr; 27 5'7 MS $160K 10cr; 30 5'11 MS $90K 15cr; 26 5'11 MS $75K 35 cr

కమ్మ- 29 5'11 Ms $ 140K 3cr (citizen); 29 6'2 MS $100K 3Cr; 28 5'9 MS $70K 5cr; 24 MS 6' $120K 20cr; 39 MS 5'10 $80K 20Cr

కమ్మ- 31 6' MS $120K 5cr; 32 5'8 MS $345K 6cr; 29 5'11 MS $100K 15cr; 30 5'11 MS $140K; 30 6'2MS $80K 20cr

కమ్మ-30 5'7 LLb 10L 10cr; 29 5'11 MS 5L 4cr; 29 5'10 BE govt 9L 3cr; 31 5'9 BE 17L 4cr; 29 5'9 BE 5L 20cr; 30 5'9 BE 34L 3cr

కమ్మ-26 5'8 MS $65K 200Cr; 28 5'10 BE 125cr; 27 5'8 MS 100cr; 30 6'1 BE 100cr; 28 6'1 BE 14L 25cr; 30 5'9 BE 7L 15cr

Business: 31 5'7 LLB 18.5Cr; 25 6'0 PG 8Cr; 36 5'10 ICWA 5Cr 32 6' M.pharmacy 8Cr; 35 5'10 LLB 8Cr; 31 5'11 M.Ph 12L 10Cr

Business: 28 6' BE 35cr; 31 5'7 BE 18L 4cr; 32 5'5 MBA 10cr; 30 5'10 BE 10cr; 35 MS 6'0 10cr; 33 6' MBA 300cr.

Doctors: 29 5'11 (Gen.S) 50cr; 30 5'9 MBBS 55Cr; 25 MBBS 5'9 100Cr; 30 5'10 MD (GM) 40Cr; 31 5'7PG(GM) 18L 10Cr

Divorcee: 40 5'8MS $130K 20cr; 35 6'1B Pham $100K 5cr (citiz); 38 6'2 (Dr Cardio) 35L 60cr; 32 5'10 BE18L10cr; 29 5'6 BE $145K

వరుడు కావలెను

కమ్మ- 29 5'6 MS $90K 15Cr; 26 5'4 MS $72K 15Cr; 27 MS 5'5 $60K 8Cr; 31 5'6 MS $125K 50 Cr; 31 5'6 MS $125K 50Cr

కమ్మ-32 5'4 MS $110K 2Cr; 33 5'8 MS $147K3Cr; 23 5'6" B.S Biol (Citizen) 10Cr; 31 5'8 B.Pham 50cr; 31 5'5 MS $120K 2Cr

కమ్మ- 24 5'4 MS $60K 10Cr; 26 5'7 MS $105K 3Cr; 28 MS 5'7 $180K 2Cr; 27 $130K 5'5 MS 8cr; 29 5'5 MS 50 cr.

కమ్మ- 28 5'6 BE 8L 10cr; 28 5'5 BE 18L 1cr; 27 30BE 5'5 11L3cr; 22 5'6 BE 14L 9cr; 24 5'3 BE10cr; 32 5'6 ME10cr.

కమ్మ- 33 5'4 BE 23L 10cr; 23 5'7 BE 40L 2cr; 25 5'7 BE 10L 15cr; 35 5'7 BE 12L 30cr; 22 5'3 (Hotel M) 200Cr.

కమ్మ-24 5'3 Pharm-D 4cr; 28 5'3 MBA 3L 4cr; 27 5'3 MBA 5cr; 30 5'4 M.Sc 5cr; 24 5'3 MBA 60L 10cr

కమ్మ- 25 5'3 B.tech 10cr; 25 5'6 14L10cr; 26 5'4 M.com 10cr; 28 5'1 CA 15cr; 26 5'2 LAW 20cr; 29 5'6 CA 20cr.

Doctors: 29 5'3 MS (Op) 15Cr; 27 5'4 MBBS (Gync) 5Cr; 30 5'9 MS (G) 30Cr; 24 5'6 PG 25Cr; 30 5'6 MBBS 20Cr; 31 5'7 MD (R) 20Cr.

Divorcee: 35 5'4 MS $60K 1cr; 26 5'8MS $80K 20cr; 30 5'5 BE 5L 4cr; 31 5'4 MBBS 10cr; 30 BE 5'4 5cr; 30 5'2 BE 7L 2cr.

అన్నపూర్ణ మ్యారేజెస్

● అన్ని కులముల వారికి పెళ్ళి సంబంధములు కుదర్చబడును, ఉన్నతమైన కుటుంబాల ఎంపిక ●

www.annapurnamarriages.com
ప్రవేశం ఉచితం

గుంటూరు -77 99 389 555, విజయవాడ - 93 97 97 97 10
హైదరాబాద్ మియాపూర్ Near మెట్రో స్టేషన్- 93 97 97 97 70
ఒంగోలు - 93 97 97 97 60, తెనాలి - 93 97 97 97 20, నెల్లూరు - 93 97 97 97 40.

పెళ్ళి కావలసిన వరుడు, వధువు మీ పూర్తి వివరములను FREE గా ఇచ్చి ID గా రిజిస్టర్ చేసుకోగలరు. 93 97 97 97 10, 93 97 97 97 50

వధువు కావలెను

కమ్మ:93 97 97 97 60
★(AM65455)-A-31;H-5'8";MS(Engg); 1Cr/Pa;
★(AM64947)-A-30;H-5'11";PG(Doctor); 18La/Pa;
★(AM51520)-A-30;H-5'6"; B.Pharmacy; 70 La/Pa;
★(AM61577)-A-31;H-5'7";MCA; 12La/Pa;
★(AM63973)-A-31;H-5'9";MCA; 24La/Pa;
★(AM65126)-A-31;H-6';M.B.A; 8.4La/Pa
కాపు:93 97 97 97 10
★(AM61855)-A-31;H-6'1";MBA; 15La/Pa;
★(AM49389)-A-33;H-5'8";MBBS; 6La/Pa;
★(AM58349)-A-32;H-5'4";M.S(Engg); 67La/Pa.
★(AM41218)-A-28;H-5'11";MS(Engg);1Cr/Pa
★(AM54905)-A-32;H-5'4";MCA; 11La/Pa;
★(AM61808)-A-29;H-5'9";B.Tech; 26La/Pa;
రెడ్డి:83310 11333
★(AM52583)-A-32;H-5'6";MS(Engg); 83La/Pa;
★(AM44688)-A-31;H-5'6";Govt.Doctor; 21La/Pa;
★(AM62021)-A-31;H-5'5";MCA; 9La/Pa;
★(AM64764)-A-31;H-5'7";MBA; 12La/Pa;
వడ్డెర:93 97 97 97 40
★(AM65381)-A-28;H-5'7";B.Tech; 20La/Pa;
★(AM53190)-A-33;H-5'8";B.Tech; 12La/Pa;
★(AM55472)-A-27;H-5'7";MBA; 9La/Pa;
యాదవ:93 97 97 97 60
★(AM34754)-A-30;H-5'5";M.B.A; 12La/Pa;
★(AM59116)-A-31;H-5'9";MS(Engg); 80La/Pa;
★(AM46459)-A-28;H-5'4";B.Pharmacy; 15La/Pa;
శెట్టిబలిజ:93 97 97 97 70
★(AM52754)-A-32;H-5'5";MS(Engg); 1Cr/Pa;
★(AM44276)-A-29;H-5'8";B.Tech; 12La/Pa;
★(AM64093)-A-28;H-5'10";MBA; 30La/Pa;
క్రిస్టియన్ మాల:93 97 97 97 60
★(AM56387)-A-32;H-5'6";MD(Doctor);
★(AM27632)-A-30;H-5'6";MBA; 72La/Pa, 30Crores.
★(AM45557)-A-28;H-6';MS(Engg); 24La/Pa;
హిందూ మాదిగ:83673 55577
★(AM60198)-A-25;H-5'8";BE;4.8La/Pa
★(AM49391)-A-33;H-5'6";Govt.Doctor;5.6La/Pa
★(AM57530)-A-31;H-5'4";Doctor;12La/Pa

వరుడు కావలెను

కమ్మ:93 97 97 97 50
★(AM27554)-A-27;H-5'3"; MD; 15crores.
★(AM28639)-A-26;H-5'1";MBA; 10 crores.
★(AM50428)-A-27;H-5'4";MBA; Bank Job; 3.3La/Pa;
★(AM56178)-A-26;H-5'8";MBA; 22La/Pa;
★(AM16699)-A-28;H-5'2";Govt.Job; 6.3La/Pa;
★(AM61182)-A-27;H-5'2";MS(Engg) 78La/Pa;
కాపు:88869 43666
★(AM58662)-A-27;H-5'4";MS(Engg); 57La/Pa;
★(AM58318)-A-25;H-5'4"; BDS;
★(AM41213)-A-30;H-5'6";MD(Doctor);12La/Pa;
★(AM42862)-A-27;H-5'3";10th;
★(AM65592)-A-23;H-5'3";Inter.
★(AM56680)-A-29;H-5'3";B.Com;
రెడ్డి:93 97 97 97 40
★(AM31201)-A-28;H-5'4";MS(Engg); 52La/Pa;
★(AM65739)-A-25;H-5'6"; BDS; 2Crores;
★(AM65479)-A-25;H-5'4";M.Pharm;2.8La/Pa;
★(AM63315)-A-22;H-5'3";B.Sc;
బ్రాహ్మణ:93 97 97 97 70
★(AM64762)-A-27;H-5'4";MBA;11La/Pa;
★(AM64896)-A-22;H-5'4";B.Sc;
★(AM63862)-A-26;H-5'6";Govt.Job; 4.2La/Pa;
వడ్డెర:81849 11555
★(AM50627)-A-23;H-5'2";Inter;
★(AM52354)-A-22;H-5'5";Inter;
ముస్లిం :93 97 97 97 40
★(AM64198)-A-23;H-5'2";Pharm.D;
★(AM58120)-A-26;H-5'4";B.Tech;
★(AM59664)-A-24;H-5';Diploma;
శెట్టిబలిజ:93 97 97 97 10
★(AM52521)-A-22;H-5'5";B.Tech;
★(AM44255)-A-29;H-5'3";Bank Job; 5.5La/Pa;
★(AM45425)-A-32;H-5'2";MD;
హిందూ మాల:88869 53666
★(AM60454)-A-35;H-5'4";M.Tech; 9La/Pa;
★(AM57015)-A-31;H-5'5";MD;
క్రిస్టియన్ మాదిగ:88869 43666
★(AM58051)-A-27;H-5'3";MBA; 7.5La/Pa;

వధువు కావలెను

★ 5'6" / 40 సం॥ / 72 K / బ్రాహ్మణ / వివాహము కాని అబ్బాయికి 1, 2వ చదువుకున్న అమ్మాయి కావలెను. డైరెక్ట్ : ఫోన్: 7702272536, 9912736916
AJH-910

★ రెండవ పెళ్ళి/విడోవర్/50 /విజయవాడ /Govt. Contractor/Own Business /3 L P.M. /Well Settled వరునికి కుల, ధనిక, పేద బేదం లేని సాంప్రదాయ వధువు కావలెను. ఫోన్: 9912038880
AJH-910

★ డైవర్స్ / కమ్మ / 5'11" / 29 / ఫెయిర్ / సెటిల్డ్ బిజినెస్ / వరునికి అందమైన సాంప్రదాయకమైన వధువు కావలెను. ఆస్తి పట్టింపు లేదు. ఫోన్: 9948078933
AJH-910

★ కమ్మ ప్రత్యేకం / 1 to 100 Cr. above /25 to 45 / B.Tech / MS /MBA /CA /డాక్టర్స్ /ఆస్తిగల అందమైన India/USA వరులకు వధువు కావలెను. 1వ, 2వ లేటు Matchelకై సం॥ శారద. 9849413031
AJH-265

★ కుమ్మరి / B.TECH/C.GOVT./ క్యాషియర్ & క్లర్క్ /SBI బ్యాంక్ / 35,000/- pm / 5'10" ఎత్తు, 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్: 9908222406
AJH-910

★ 60 / ఎరుపు / 5'6" / డైవర్స్‌డ్/ పెన్షనర్ / వరుడికి 48 సం॥ పై ఎరుపుగల ప్రైవేట్ నర్సు / హౌస్ వైఫ్ / పిల్లలు లేని మహిళ కావలెను. అర్జెంట్. ఇల్లరికం ఒకే. డైరెక్ట్ ఫోన్:8639238457
AJH-910

★ వన్నెరెడ్డి (కాపు) కుల ప్రసక్తిలేదు, ఫస్టు మ్యారేజ్, వయస్సు 34 (1985) ఎత్తు 5.6., M.Sc., B.Ed., గెజిటెడ్ ఆఫీసర్, పంచాయితి రాజ్ నెలకి జీతం 70 వేలు (నోబ్రోకర్స్). సం.ప్ర. సెల్: 93813 60442, వాట్సాప్: 72869 36387
AJR-546143

వరుడు కావలెను

★ కుల పట్టింపు లేదు / 45y / లేట్ మ్యారేజ్ / Govt. Emp. / ఆంధ్ర / Own House Rents / వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7386390129
AJH-910

★ రెడ్డి /ఏకైక కుమార్తె / M.Sc / C. Govt. P.O. / ఆంధ్రా బ్యాంక్ / 40,000/- P.M. / 5'4" ఎత్తు / 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9059903159
AJH-910

★ రెండవ పెళ్ళి /విడో / 55 / 5'4" / Hyd / Own House, Shops (Rents) / Hyd లో ల్యాండ్ లీజ్ / Well Settled అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్: 9948070006
AJH-910

★ కులపట్టింపు లేదు /విడో / 50 / Guntur / Govt. Teacher / 60,000/- P.M. / Own Complex (Rents), Lands / (1) పాప Married / అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9010391757
AJH-910

★ కులపట్టింపు లేదు /విడో / 48 / తిరుపతి / Govt. Employee / 80,000/- P.M. / Own House, Lands / అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9010411547
AJH-910

★ కుల, ఆస్తి పట్టింపు లేదు /డైవర్సీ / 39 / 5'6" / ఫ్యాషన్ డిజైనర్ కోచింగ్ సెంటర్ / టెక్స్‌టైల్స్ షోరూం / 4 L P.M. / Own House కలిగిన అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9676380983
AJH-910

★ కుల, ఆస్తి పట్టింపు లేదు / విడో / 50 / 5'6" / పంచాయతీ రాజ్ Dept. / ఇంజినీర్ / 2 L P.M. / Own Villa & Lands కలిగిన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8790649228
AJH-910

★ నాయుడు / Unmarried / 28 / 5'4" / Own ట్రాన్స్‌పోర్ట్ బిజినెస్ గల అందమైన వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. ఫోన్: 9963825259
AJH-910

★ కులపట్టింపు లేదు / విడో / 55 / డిగ్రీ / Pvt. Job / 35,000/- P.M. / సొంత ఇల్లు / మంచి ప్రాపర్టీ కలిగిన అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 6309730059
AJH-910

★ రెండవపెళ్ళి / విడో / 45 /Hydలో Own Complex (Rents) / BHEL /4 Cr. ప్రాపర్టీ గల పిల్లలు లేని హ్యాండీక్యాప్డ్ / అందమైన వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్: 9581187172
AJH-910

★ కాపు /విడో / 55 / 5'4" / Fair / M.A., B.Ed / Govt. Teacher (VRS) / Own House Rents / అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్: 9912916046
AJH-910

★ రెడ్డి / విడో / 45 / Fair / MBBS / Govt. Doctor / Hydలో Own Complex (Rents) / పిల్లలు లేరు / Well Settled వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్: 9394288881
AJH-910

★ 2వ పెళ్ళి /49Y / ఫ్యామిలీ పెన్షనర్ / 38 వేలు PM / సొంత ప్రాపర్టీ గల వధువుకి బాదర బందీలేని వరుడు కావలెను. ఫోన్: 8096308906
AJH-4272

★ పెరిక / B.TECH/C.GOVT. Asst. / మేనేజర్ / ఆంధ్రాబ్యాంక్ / 45,000/-PM / 5'5" ఎత్తు. 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9966760501
AJH-910

★ పద్మశాలి / B.TECH/GOVT. Asst. ఇంజినీర్ / జన్‌కో / 60,000/-PM / 5'5" ఎత్తు. 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8297439565
AJH-910

★ వాల్మీకి బోయ / B.TECH/GOVT. Asst. ఇంజినీర్ / ఎలక్ట్రికల్ Dept. / 50,000/-PM / 5'5" ఎత్తు. 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9618007823
AJH-910

★ యాదవ / 53y / విడో / ఫ్యామిలి పెన్షన్ 18000/-PM / సొంత పొలాలు, ఇల్లు, బిజినెస్ చూసుకొనే సంప్రదాయమైన కుల ఆస్తి పట్టింపులేని వరుడు కావలెను. ఫోన్: 9542945493
AJH-910

★ కుల పట్టింపు లేదు / 50y / విడో / పిల్లలు U.S.A.Settled / Proper విజయవాడ / Own Complex Rents వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7287976418
AJH-910

★ చౌదరి /కుల ఆస్తి పట్టింపు లేదు / విడో /34 / 5'5" / Full Fair / డిగ్రీ / ఒన్ రైస్ మిల్స్ / 3 L P.M. / 27 Cr. ప్రాపర్టీ గల అందమైన వధువుకు 1వ, 2వ వరుడు కావలెను. వాట్సాప్: 9505947429
AJH-910

★ చౌదరి /కుల ఆస్తి పట్టింపు లేదు / విడో /32 / 5'5" / Fair / MBA / 2 సినిమా థియేటర్స్ / 30 Cr. ప్రాపర్టీ గల అందమైన వధువుకు 1వ, 2వ వరుడు కావలెను. వాట్సాప్: 8340969479
AJH-910

★ రెడ్డి / 45 / విడో / 5'3" / Fair / డిగ్రీ / ఫెన్షనర్ / ఫార్మా కంపెనీ / 20 ఎకరాల తోటలు / మంచి ఆస్తి కలిగిన వధువుకు వరుడు కావలెను. (నో బ్రోకర్స్) (CNB) 7730915235/7287045913
AJH-910

★ కమ్మ / విడో /49 / 5'3" /ప్రాపర్ ఆంధ్రా /Hyd లో సొంత టైల్స్ షో రూం /పొలాలు /తోటలు /రెంట్స్ /మంచి ఆస్తిగల వధువుకు కుల ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. (అర్జెంట్) (నో బ్రోకర్స్) 9581776711/9581151051
AJH-910

★ కమ్మ ప్రత్యేకం / 1 to 100 Cr. above / 24 to 45 / B.Tech / MS / MBA / CA / డాక్టర్స్ / ఆస్తిగల అందమైన India/USA వధువులకు వరుడు కావలెను. 1వ, 2వ లేటు Matchelకై సం॥ శారద. 9849413031
AJH-265

★ రెండవ పెళ్ళి, లేట్ మ్యారేజ్,ఇల్లరికం తిరుపతి,అనంతపురం, నెల్లూరు, ఒంగోలు, బెంగళూరు, హైదరాబాదు,కడప, కరీంనగర్ లలో ఉన్న వధువులకు ఇల్లరికం వరుడు కావలెను. (Age 35-52) Cont: 9160386413
AJA-580838

★ CNB, కాపు, డైవర్స్, 32, 5.2, M.Sc. Microbiology Settled వధువునకు జాబు, బిజినెస్ వరుడు కావలెను. సెల్ : 98851 44375 (అర్జంట్)
AJB-584200

★ కమ్మ / లేట్ మ్యారేజ్ / 40 / 5'6" / 5 కోట్ల ఆస్థిగల అందమైన వధువుకి కుల ప్రసక్తిలేని పెళ్ళికై తగిన వరుడు కావలెను. WhatsApp No: 91778 72645
AJB-571425

★ విశ్వబ్రాహ్మణ లేట్ మ్యారేజ్ 34/5.3 B.Tech., Job బెంగుళూరు, ఫ్యాకేజీ 11.5 అందమైన వధువుకు వరుడు కావలెను. కులప్రసక్తి లేదు. (నోబ్రోకర్స్) సం.ప్ర. సెల్: 90106 90942, 80748 74597
AJR-546142

కళ్యాణ వేదిక

★ కాశ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ లేట్ మ్యారేజెస్, డైవర్సీస్, విడోస్, విడోయర్స్, పెన్షనర్లకు అన్ని కులముల వారికి ఫాస్ట్ సెటిల్‌మెంట్ (స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 7416303057
AJH-910

★ లక్ష్మీ మ్యారేజ్ బ్యూరో: కేవలం చౌదరి కులస్తులకు మాత్రమే పెళ్ళి సంబంధాలు చూడబడును. ప్రో॥ జాస్తి సైదారావు. ఫోన్: 9705588313 / 9182731506
AJH-910

★ దేవీ మ్యారేజ్ బ్యూరో: అన్ని కులాల, మతాల వారికి సంబంధాలు వెంటనే కుదుర్చబడును. 2వ సంబంధాలు 15 రోజుల్లో చూడబడును. లేట్, డైవర్సీ సంబంధాలు కూడా చూడబడును. స్త్రీలకు ఫ్రీ. ఫోన్: 6302541321
AJH-910

★ 1st March 2020 బ్రాహ్మణ వధూ వరుల వివాహ పరిచయ వేదిక జ్యోతి గార్డెన్స్, ECIL, Hyd.లో జరుగును. Time : 1 PM TO 6 PM / Cell : 9704656103/9533608887
AJH-910

★ ముదిరాజ్ మహా కళ్యాణ వేదిక: ముదిరాజ్ కులస్తులకు మాత్రమే పెళ్ళి సంబంధాలు చూడబడును. ఎం.పవన్‌కుమార్ ముదిరాజ్. ఫోన్: 7093222727 Org. by ముదిరాజ్ సేవా సమితి
AJH-910

★ వాల్మీకి బోయలకు శుభవార్త: అందమైన యువతీ, యువకుల కోసం మార్చి 8న బోయ వాల్మీకి సింగిల్స్ డాట్‌కాంచే వివాహ పరిచయ వేదిక-2020 హైదరాబాద్‌లో వివరాలకై. ఫోన్: 8919175794 / 8247461851
AJH-12731

★ Kamma Decent Mat

జంగారెడ్డిగూడెం: చీకటయితే చెక్‌పోస్టులు నిద్రపోతాయి. సిబ్బంది గేట్లు ఎత్తేస్తారు.. ఆంధ్రా ఇసుక తెలంగాణకు రాజమార్గంలో చేరిపోతుంది! పోలవరం ప్రాంత గోదావరి తీరం నుంచి ఏజెన్సీ మీదుగా ఆంధ్రా సరిహద్దులు దాటి తెలంగాణకు ఇసుక తరలిపోతోంది. నూతన ఇసుక విధానంలో నిబంధనలు కఠినంగా ఉన్నా ఆచరణలో లేకపోవడంతో.. ఈ గ్రామాల మీదుగా అక్రమ రవాణాను ఆపలేకపోతున్నాయి. నిబంధనల ప్రకారం.. ఇసుకను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలించాలంటే ముందుగా. ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేసుకోవాలి. ఆధార్, ఫోన్ నంబర్లు ఇవ్వాలి. తర్వాత నిర్మాణం వివరాలను పొందుపరచాలి. విస్తీర్ణం ప్రకారం ఎంత ఇసుక అవసరమో అధికారులు నిర్ధారిస్తారు. టన్నుకు నిర్దేశించిన రుసుము చెల్లిస్తే పర్మిట్ ఇస్తారు. ఇలా ఒక పర్మిట్ తీసుకొని 2, 3 ట్రిప్పులు వెళుతున్నట్టు ఆరోపణలున్నాయి. ఉదయం ఒక పర్మిట్‌పై లారీ ఇసుకను లోడ్ చేసుకుని వేరే ప్రాంతంలో అన్‌లోడ్ చేస్తుంది. మళ్లీ అదే వాహనం రీచ్‌లోకి వెళ్లి మరలా లోడ్ చేసుకుని బయటకొస్తుంది. అలా వేరేచోట డంప్ చేసినవాటిని దర్జాగా తరువాత బయట రాష్ట్రాలకు, ముఖ్యంగా తెలంగాణకు రవాణా చేస్తున్నారు. దీనికోసం రీచ్‌ల వద్ద ఉన్న సిబ్బందిని కాంట్రాక్టర్లు బాగా సంతృప్తిపరుస్తున్నట్టు చెబుతున్నారు. పైగా వారిపై రాజకీయ ఒత్తిళ్లు బాగా పనిచేస్తున్నాయి. రాష్ట్ర సరిహద్దు జీలుగుమిల్లి మండలంలోని కామయ్యపాలెం, జీలుగుమిల్లి, రాచన్నగూడెం గ్రామాల్లో ఇసుక చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. అలాగే ఇసుక ర్యాంపుల్లో కూడా ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకే ఇసుక రవాణా చేసేందుకు నిబంధనలు ఉన్నాయి. అయితే ఎక్కువగా అర్ధరాత్రి సమయంలోనే ఇసుకను సరిహద్దులు దాటించేస్తున్నారు.

సరిహద్దులు దాటించేస్తున్నారు..

అందినంత దోచెయ్!

(మొదటి పేజీ తరువాయి)

కాంట్రాక్టర్ల ముసుగులో చాలాచోట్ల అధికార పార్టీ నేతల బినామీలే తిష్ఠవేసి తమ జేబులు నింపుకొంటుంటే.. ఈ పరిణామం సామాన్యుల్లో గుబులు రేపుతోంది. గతం కన్నా రెట్టింపు రేటు ఉండటంతో ఇసుక తోలించుకోడానికి తటపటాయిస్తున్నారు. గతంలో ట్రాక్టరు ఇసుక(4 టన్నులు) రూ.2000కు దొరికేది. లారీ ఇసుక(10 నుంచి 15 టన్నులు) రూ.5వేలు నుంచి 8వేలుకు లభించేది. నూతన ఇసుక పాలసీ వల్ల సామాన్యుడికి ఒరిగింది శూన్యం. పైగా గతంలో కన్నా రెట్టింపు ధరలకు ఇసుకను కొనుగోలు చేయాల్సి వస్తోంది.

ఇసుక లెక్క	గతంలో	ప్రస్తుతం
ట్రాక్టర్ (4 టన్నులు)	రూ.2000	రూ.4300 (3.5 టన్నులే)
లారీ (10-15 టన్నులు)	రూ.5000-8000	రూ.8750 (10 టన్నులు)

ప్రస్తుతం ట్రాక్టరు ఇసుక (3.5 టన్నులే) కావాలంటే తక్కువలో తక్కువ రూ.4300 (ఇసుక ఖరీదు రూ.1312, రవాణా చార్జీ కనిష్ఠంగా రూ.3000) చెల్లించాలి. అదే లారీ ఇసుక (10 టన్నులు) కావాలంటే.. కనిష్ఠంగా రూ.8750 చెల్లించాలి. అదే ఇసుక రీచ్ కాస్త దూరంలో ఉంటే అది రూ.10 నుంచి రూ.12వేలు అవుతుంది. ఇది చాలదన్నట్టు, రీచ్‌ల్లో లోడింగ్.. అన్‌లోడింగ్ కాంట్రాక్టర్ల పేరుతో మంత్రులు, ప్రజాప్రతినిధుల బినామీలు తిష్ఠ వేశారు. అందినకాడికి ఇసుకను దోచుకుంటున్నారు. కృష్ణా జిల్లాలో శ్రీకాకుళం, లంకపల్లి, రొయ్యూరు, శనగపాడు, మాగల్లు(పట్టాల్యాండ్), గణాత్కూరు, చెవిటికల్లు(పట్టాల్యాండ్), ఆల్లూరుపాడు (పట్టాల్యాండ్), కన్నెవీడు, చింతలపాడు (పట్టాల్యాండ్) రీచ్‌ల్లో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. పట్టా ల్యాండ్ మినహా మిగిలిన రీచ్‌లన్నింటిలోనూ లోడింగ్ అన్‌లోడింగ్ కాంట్రాక్టర్లకు ఏపీఎండీసీ టన్నుకు రూ.90 చెల్లిస్తుంది. ఒక ట్రాక్టరులోకి నాలుగు టన్నులు లోడ్ చేశారనుకుంటే ఏపీఎండీసీ కాంట్రాక్టరుకు రూ.360 చెల్లిస్తుంది. నదిలో ఇసుకను ట్రాక్టరులోకి ఎత్తినందుకు ట్రాక్టరుకు రూ.250 తీసుకుంటున్నారు. ట్రాక్టరు ఇసుకను నదిలో నుంచి స్టాక్‌పాయింట్‌కు చేర్చినందుకు ట్రాక్టరు కిరాయి.. మళ్లీ స్టాక్ పాయింట్‌లో ఉన్న ఇసుకను డోర్‌డెలివరీ చేసే లారీల్లోకి యంత్రాల ద్వారా ఎత్తినందుకు ఖర్చు రూ.100 అవుతుందనుకుంటే మొత్తం కాంట్రాక్టరు ఖర్చు రూ.350 అవుతుంది. అంటే నాలుగు టన్నుల మీద మిగిలేది రూ.10 మాత్రమే. ఈ మాత్రం లాభానికి పోటీలు పడి లోడింగ్ అన్‌లోడింగ్ కాంట్రాక్టులను దక్కించుకోవాల్సిన అవసరం లేదు. కేవలం రీచ్‌ల్లో తిష్ఠవేసి ఇష్టారాజ్యంగా ఇసుకను తవ్వుకునేందుకే మంత్రులు, ప్రజాప్రతినిధులు తమ అనుచరులకు ఆ కాంట్రాక్టులను కట్టబెట్టారు.

యథేచ్ఛగా తవ్వేస్తున్నారు..

కృష్ణాజిల్లాలోని రీచ్‌ల నుంచి రోజుకు 3వేల టన్నుల ఇసుక అనధికారికంగా తరలిపోతుందని సమాచారం. ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలించడంపై నిషేధం ఉన్నా వందలాది లారీలు హైదరాబాద్‌కు మళ్లుతున్నాయి. టన్ను ఇసుక తక్కువలో తక్కువ రూ.వెయ్యికి అమ్ముకున్నా రోజుకి రూ.30 లక్షల ఆదాయం అధికార పార్టీ నేతల జేబుల్లోకి వెళుతోంది. ఇంత జరుగుతున్నా ఏపీఎండీసీ అధికారులు మాత్రం తమకెలాంటి ఫిర్యాదులు రావడం లేదని, వస్తే చర్యలు తీసుకుంటామంటూ చేతులు దులిపేసుకుంటున్నారు.

ఒక్కరోజే రూ.30 లక్షలు

ప్రభుత్వలెక్కల ప్రకారం టన్ను ఇసుక రూ.375. సామాన్యుడు ఆన్‌లైన్‌లో 18 టన్నులు బుక్ చేసుకుంటే, ఇసుక ఖరీదు రూ.6750తోపాటు రవాణా చార్జీలు చెల్లించాలి. కృష్ణాజిల్లా లంకపల్లి రీచ్ నుంచి 10 టైర్ల లారీకి కిరాయి రూ.6043 అంటే మొత్తం రూ.12,793 ప్రభుత్వానికి చెల్లించాలి. రీచ్‌లోని కాంట్రాక్టరుకు టన్నుకు రూ.100 చెల్లిస్తే అదనంగా 10 టన్నుల వరకు, అదే లారీలో లోడ్ చేస్తారు. ఇది అనధికారికం. ఇలా రోజుకి లంకపల్లి రీచ్‌లోనే 500 నుంచి 1000 టన్నుల వరకు అనధికారికంగా లోడింగ్ జరుగుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. అంటే ఈ ఒక్క రీచ్‌లోనే ఒకరోజు అనధికార ఆదాయం రూ.50వేల నుంచి రూ.లక్ష అన్నమాట!

ఖర్చు 80 టెండరు 15

ఇసుకలో కాంట్రాక్టర్ల మస్కా

అమరావతి, ఫిబ్రవరి 15 (ఆంధ్ర జ్యోతి): రాష్ట్రంలో ఇసుక బంగారమే అయింది. కొందామంటే వెంటనే దొరకడం లేదు. రీచ్‌లను చేతిలో పెట్టుకొన్న మాఫియాకు మాత్రం లాభాలు కురిపిస్తోంది. తవ్వకం నుంచి రవాణా వరకూ ప్రభుత్వంలోని కొంతమంది పెద్దలు, వారి అనుయాయులు అందినకాడికి దోచుకుంటుంటే, ఏజెన్సీలు, ఏజెంట్లు, వాహనాల సరఫరాల కాంట్రాక్టర్లు క్షేత్రస్థాయిలో చెలరేగిపోతున్నారు. ఏజెన్సీకి అనుబంధంగా కొంతమంది ఏజెంట్లు ఉంటారు. భవిష్యత్తులో పర్మనెంట్ అవుతాయంటూ ఒక్కొక్కరి నుంచి రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకూ వసూలుచేసినట్టు తెలుస్తోంది. లారీ కాంట్రాక్టర్లు జీపీఎస్ అమర్చిన వాహనాలను వినియోగించాలనే నిబంధనను కాలదన్నుతున్నారు. ఇసుక పాలసీ కొనుగోలుదారులకు భారంగా మారినప్పటికీ కాంట్రాక్టర్లకు కాసుల వర్షం కురిపిస్తున్నదన్న మాట వినిపిస్తోంది. 'ఇంటింటికి ఇసుక' పథకం చివరకు కొంతమందికి 'ఇంటి' పథకంగా మారిపోయిందన్న అభిప్రాయం బలపడుతోంది.

టన్నుకు 65 నష్టానికి చేసినా ఎక్కడా తగ్గని సిరుల నిల్వలు

ఏటా 1800 కోట్లు జేబులోకి

పర్మనెంట్ పేరిట 3లక్షలదాకా వసూలు చేస్తున్న ఏజెంట్లు

ఇదీ పద్ధతి..

రీచ్‌లో ఒక ట్రాక్టర్ మాత్రమే పెట్టి ఇసుకను మనుషులతోనే తవ్వించి లోడ్ చేయాలి. లోడ్ చేసిన ట్రాక్టర్‌ను సమీపంలోని ఇసుకయార్డు వద్దకు తీసుకువెళ్లి అక్కడ తూనిక యంత్రం మీద పెట్టి అన్‌లోడ్ చేయాలి. యార్డు నుంచి ఇసుక పాయింట్లకు తరలించే సమయంలో మళ్లీ అదే కాంట్రాక్టర్ లారీల్లోకి లోడ్ చేయాలి. ఎవరైనా ఇసుక కావాలని ఆన్‌లైన్‌లో ఆర్డరు పెడితే వారివద్ద...ఇసుక పాయింట్ నుంచి నిర్ణయించిన మొత్తాన్ని వసూలు చేయాలి. రీచ్‌లలోనూ, యార్డు వద్ద మార్గమధ్యంలోనూ చెక్‌పోస్టులు ఏర్పాటుచేయాలి. సీసీ కెమెరాలు అమర్చాలి. ఇవన్నీ కాంట్రాక్టర్‌కు పెట్టిన నిబంధనలు. వీటిని జిల్లా కేంద్రంలోని జిల్లా ఇసుక సరఫరా అధికారి లేదా ఖనిజాభివృద్ధి శాఖ అధికారులతోపాటు అమరావతిలోని ఆ శాఖ ఉన్నతాధికారుల కార్యాలయాలకు అనుసంధానించడంతో ఎక్కడైనా అక్రమాలు జరిగితే సకాలంలో గుర్తించి చర్యలు తీసుకునేందుకు వీలుంటుంది. ఈ ప్రక్రియనంతా జీవో 151లో స్పష్టంగా పొందుపరిచారు.

జరుగుతున్నది ఇదీ..

తవ్వకం నుంచి రవాణా ఉండే ప్రక్రియలో ముఖ్య పాత్ర పోషించే కాంట్రాక్టర్లు ఒక్కో రీచ్‌లో బాధ్యతలు దక్కించుకున్నారు. 3టన్నుల సామర్థ్యం కలిగిన ట్రాక్టర్‌కు లోడ్ చేసేందుకు కూలీలు ఎంతలేదన్నా రూ.120వసూలు చేస్తారు. రీచ్ నుంచి యార్డుకు రవాణా కోసం ఇంధనం, వాహనం నిర్వహణ, డ్రైవర్ వేతనం కలిపి కనీసం రూ.45ఖర్చు (టన్నుకు) అవుతుంది. రీచ్‌లోకి వాహనాలు వెళ్లి వచ్చేందుకు వీలుగా రోడ్డు ఏర్పాటు చేసి.. దానికి నిత్యం దానిని కొబ్బరిమట్టలు, రాళ్లు, మట్టి వేసి నిర్వహించాల్సి ఉంటుంది. కాబట్టి ట్రిప్పుకి రూ.75వరకూ పడుతుంది. కాబట్టి 3టన్నుల ట్రాక్టరు రీచ్ నుంచి యార్డుకు రావడానికి రూ.240వరకూ అవుతుంది. అంటే ఒక టన్నుకు రూ.80 అవుతుందన్నమాట. అయితే రాష్ట్రంలోని కొన్నిచోట్ల ఒక టన్ను ఇసుకను రీచ్ నుంచి యార్డుకు చేరవేయడానికి రూ.15కే కాంట్రాక్టర్లు టెండరు వేసి దక్కించుకోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. టన్నుకు రూ.65 నష్టానికి కాంట్రాక్టర్లు ఎలా చేరవేస్తున్నారనే విషయం ఖనిజాభివృద్ధి శాఖ అధికారులకు సైతం అంతుబట్టడం లేదు. అనేక కారణాలతో రాత్రిపూట ఇసుక రవాణాపై నియంత్రణ కొరవడింది. ఇదే అదునుగా చీకటిమాటున కాంట్రాక్టర్లు తమ పని కానిచ్చేస్తున్నారు. అలాగే, రిటర్న్ మార్కెట్ లారీలతో యార్డులకు ఇసుకను తరలిస్తూ మరింత లాభపడుతున్నారు.

ఉదాహరణకు రీచ్ నుంచి ఇసుక చేరవేయాల్సిన ప్రాంతం 200 కిలోమీటర్లు దూరంలో ఉందనుకుందాం. 30 టన్నుల ఇసుక రవాణాకు ప్రభుత్వం సుమారు రూ.30 వేలు చెల్లిస్తుండగా, రిటర్న్ లారీలకు కాంట్రాక్టర్లు రూ.11 వేల నుంచి రూ.12 వేలు మాత్రమే చెల్లిస్తున్నారు. అంటే ట్రిప్పుకు రూ.18 వేల వరకూ కాంట్రాక్టర్‌కు మిగులుతున్నాయి. ఈ వ్యవహారంలో స్థానిక లారీ సరఫరా బ్రోకర్లనుంచి లారీల యజమానుల దాకా లాభపడుతున్నారు.

రాష్ట్రంలో ఏడాదికి సగటున 1.8 లక్షల టన్నుల ఇసుక రవాణా అవుతున్నందున సగం మొత్తానికే రిటర్న్ లారీలతో ఇసుకను తరలించడం వల్ల కాంట్రాక్టర్లకు ఏడాదికి రూ.1800 కోట్లు వరకూ మిగులుతోందంటున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించినట్టయితే ఆ మొత్తం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు చేరుతుంది. ప్రజలపై ఆ మేరకు భారం తగ్గించేందుకు ఉపయోగపడుతుందని పలువురు సూచిస్తున్నారు.

జరుగుతున్నది ఇదీ..

తవ్వకం నుంచి రవాణా ఉండే ప్రక్రియలో ముఖ్య పాత్ర పోషించే కాంట్రాక్టర్లు రీచ్‌లో బాధ్యతలు దక్కించుకున్నారు. 3టన్నుల సామర్థ్యం కలిగిన ట్రాక్టర్‌కు లోడ్ చేసేందుకు కూలీలు ఎంత లేదన్నా రూ.120 వసూలు చేస్తారు. రీచ్‌నుంచి యార్డుకు రవాణా కోసం ఇంధనం, వాహనం నిర్వహణ, డ్రైవర్ వేతనం కలిపి కనీసం రూ.45 ఖర్చు (టన్నుకు) అవుతుంది. రీచ్‌లోకి వాహనాలు వెళ్లి వచ్చేందుకు వీలుగా రోడ్డు ఏర్పాటు చేసి.. దానికి నిత్యం దానిని కొబ్బరిమట్టలు, రాళ్లు, మట్టి వేసి నిర్వహించాల్సి ఉంటుంది. కాబట్టి ట్రిప్పుకి రూ.75వరకూ పడుతుంది. వీటన్నింటినీ కలుపుకుంటే 3టన్నుల ట్రాక్టరు రీచ్ నుంచి యార్డుకు రావడానికి రూ.240వరకూ అవుతుంది. అయితే కొన్నిచోట్ల టన్ను ఇసుకను రీచ్ నుంచి యార్డుకు చేరవేయడానికి రూ.15కే కాంట్రాక్టర్లు టెండరు వేసి దక్కించుకోవడం ఖనిజాభివృద్ధి శాఖ అధికారులకు సైతం అంతుబట్టడం లేదు.

ప్రతి రీచ్‌లో ఐదుగురు, ఇసుక యార్డుల వద్ద 9మంది చొప్పున సిబ్బందిని నియమించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం ఒక ఏజెన్సీకి అప్పగించింది. అందులో అటెండర్‌గా పనిచేసేవారికి రూ.13వేలు, డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు రూ.15వేలు ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకుంది. అయితే నియమించేసుకున్నారు. ఉద్యోగంలో చేరిన వారి విద్యార్హతలుగానీ, వ్యక్తిగత చరిత్ర వంటి వివరాలుగానీ ఖనిజాభివృద్ధి శాఖ జిల్లా స్థాయి అధికారులకు సైతం అందుబాటులో లేవు. పైగా ఏజెన్సీ ప్రతినిధులు నెలనెలా రూ.కోట్లలో బిల్లులు డ్రా చేసేసుకుంటున్నా, వాస్తవంగా విధుల్లో ఉన్న సిబ్బంది సంఖ్య ప్రభుత్వానికి నివేదించిన సంఖ్యలో సగం కూడా ఉండదని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది హాజరు వ్యవహారాల బాధ్యతనూ ఏజెన్సీకే అప్పగించడంతో 'దొంగచేతికే తాళాలు' ఇచ్చినట్టయిందంటున్నారు. ప్రభుత్వం కొత్తగా ఏర్పాటుచేసిన అవుట్‌సోర్సింగ్ కార్పొరేషన్‌లో నమోదు చేస్తున్నామని, దీనివల్ల ఉద్యోగాలు పర్మనెంట్ అయిపోతాయంటూ ఒక్కొక్కరి నుంచి రూ.లక్ష- 3లక్షల వరకూ ఏజెన్సీ ప్రతినిధులు వసూలు చేసినట్టు తెలిసింది.

ఏజెన్సీల ఇష్టారాజ్యం

ఏజెన్సీ వెనుక అధికార పార్టీకి చెందిన కొంతమంది నేతలు, వారి అనుయాయులే ఉన్నట్టు ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మానవ వనరుల సరఫరాకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న ఏజెన్సీ.. వేలాది మందిని ఒకేసారి నియమించుకోవడం సాధ్యం కాదంటూ కొంతమందికి సబ్ కాంట్రాక్టు ఇచ్చింది. అలాంటివారంతా తమకు తెలిసినవారిని, డబ్బులు ఇచ్చినవారిని, నేతల సిఫారసులతో వచ్చినవారిని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా

ట్విటర్‌లో టీడీపీ

1.80లక్షల కోట్ల పెట్టుబడులు హుష్‌కాకి

▸▸ వైసీపీ వేధింపులు, బెదిరింపుల ఫలితమిది: చంద్రబాబు

అమరావతి, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): "గత ఐదేళ్ల టీడీపీ హయాంలో పెట్టుబడుల ఆకర్షణలో మహారాష్ట్ర, గుజరాత్‌లతో మనం పోటీపడ్డాం. వైసీపీ ప్రభుత్వంలో పీపీఏల రద్దు, వాటాల కోసం బెదిరింపులు, డీలర్‌షిప్‌ల కోసం వేధింపులు తట్టుకోలేక గత 9నెలల్లోనే రూ.1.80లక్షల కోట్ల పెట్టుబడులు వెనక్కిపోయాయి" అని ప్రతిపక్షనేత చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ట్విటర్‌లో ఆవేదన వ్యక్తం చేశారు. "ఇటీవల దావోస్‌లో కూడా పారిశ్రామికవేత్తలు ఆంధ్రలో రివర్స్ పాలనపై ఆందోళన వ్యక్తంచేశారు. ఇకనైనా వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిపై, భావితరాల భవిష్యత్తుపై దృష్టి సారించాలి" అని ట్వీట్ చేశారు. "గతఏడాది... 2018-19లో అత్యధిక పెట్టుబడులు 11.8శాతం ఆకర్షించి దేశంలోనే ఏపీ అగ్రస్థానంలో ఉంది. 2014-19 మధ్య దేశవ్యాప్తంగా రూ.7,03,103 కోట్ల పెట్టుబడులు వస్తే, అందులో ఏపీకి రూ.70వేల కోట్లు వచ్చాయి. అందుకు ఆర్బీఐ తాజా బులెటిన్ వివరాలే ప్రత్యక్ష సాక్ష్యం" అని చంద్రబాబు ట్వీట్ చేశారు.

ఎన్డీఏలోకి కేసుల మాఫీకేనా!: బుద్దా

"అత్యధిక ఎంపీలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి హోదా సాధిస్తాం అన్న జగన్ ఇప్పుడు కేంద్రం ముందుకు ఎందుకు మోకరిల్లారో మంత్రి బొత్స సమాధానం చెప్పాలి" అని టీడీపీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ట్వీట్ చేశారు. "కేసుల మాఫీ కోసమా? బెయిల్ రద్దు అవ్వకుండా ఉండేందుకు ఎన్డీఏ తీర్థం పుచ్చుకుంటున్నారా? దేని కోసం ఎన్డీఏలో చేరుతున్నారో? తలవంచి, కాళ్లు పట్టుకుని ఎన్డీఏలో చేరి సాధించబోయేది ఏంటో బొత్స వివరించాలి" అని బుద్దా డిమాండ్ చేశారు.

ఎంపీడీవో సరళకు న్యాయం ఎప్పుడు? పంచుమర్తి

"దిశ చట్టం ద్వారా న్యాయం ఎక్కడ? నెల్లూరులో వైసీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మహిళా ఎంపీడీఓ సరళపై దారుణంగా దాడి చేశారు. మహిళ అని చూడకుండా ఇంటికి వెళ్లి మరీ దౌర్జన్యానికి దిగారు. ఈ ఘటన జరిగి నేటికి 4నెలలు అవుతోంది. ఒక మహిళా అధికారికి అర్ధరాత్రి పోలీస్ స్టేషన్ ముందు కూర్చొని దీక్ష చేసే పరిస్థితి తీసుకొచ్చిన వైసీపీ ప్రభుత్వం దిశ చట్టం ద్వారా ఎపుడు న్యాయం చేస్తుంది?" అని టీడీపీ అధికార ప్రతినిధి పంచుమర్తి అనూరాధ ప్రశ్నించారు.

ఇప్పుడు 'టొరే'పైనా అబద్ధాలు: లోకేశ్

జరగాలి పెళ్లి.. మళ్లీ మళ్లీ.. అనే కాన్సెప్ట్ జగన్‌ను చూసే పెట్టారేమోనని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ ట్వీట్ చేశారు. 'కియ విషయంలో... లెటర్ చదువుతూ అధ్యక్షా అంటూ ఆర్థికమంత్రి బుగ్గన బుర్రకథ వినిపించారు. చంద్రబాబు హయాంలో కష్టపడి తెచ్చిన టీసీఎల్‌ని వాళ్ల ఖాతాలో వేసుకున్నారు. ఇప్పుడు టొరే వంతు. టీడీపీ హయాంలో భూమిపూజ అయిపోయిన కంపెనీ... ఇప్పుడు వాళ్లే తెచ్చినట్లు హడావుడి చేస్తున్నారు' అని ఎద్దేవా చేశారు. కియ మోటార్స్‌ను బెదిరించినట్టు దీనిని కూడా బెదరగొట్టి తరిమేయకండి అన్నారు.

నాడు ఆకర్ష్- నేడు వికర్ష్

▸▸ రిజర్వుబ్యాంకు రిపోర్టుపై చర్చ

అమరావతి, ఫిబ్రవరి 15 (ఆంధ్ర జ్యోతి): రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణ విషయంలో ప్రస్తుతం నెలకొన్న పరిణామాల నేపథ్యంలో గత ప్రభుత్వ హయాంలో పెట్టుబడులపై రిజర్వుబ్యాంకు విడుదల చేసిన బులెటిన్ చర్చనీయాంశంగా మారింది. చంద్రబాబు ప్రభుత్వం పెట్టుబడుల పరుగులో 2018-19లో నంబరు వన్‌గా నిలిచిందని ఆర్‌బీఐ నివేదిక స్పష్టం చేసింది. ఆ ప్రభుత్వం కొనసాగిన మిగతా సంవత్సరాల్లోనూ తొలి మూడు స్థానాల్లో ఏదో ఒకదానిని నిలబెట్టుకొంటూనే ఉన్నదని పేర్కొంది. అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లో ఈ వాతావరణాన్ని కాపాడటం మాట అలాఉంచి.. ఇప్పటికే వచ్చిన పెట్టుబడులనూ ప్రస్తుత ప్రభుత్వం వెనక్కి పంపించి వేస్తోంది. ఆశాజనకంగా ఉన్న ఆర్థిక పరిస్థితిని పతనం దిశగా నడిపిస్తోంది. ఇటీవల రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు సంగతి అంతంత మాత్రంగా ఉండగా... గతంలో వచ్చిన పలు కంపెనీలు వెళ్లిపోతున్నాయి. కొన్నింటిని రాష్ట్ర ప్రభుత్వమే పంపించివేస్తోంది. లులు గ్రూప్, అదానీకి చెందిన డాటా సెంటర్ ప్రాజెక్టు, రిలయన్స్ సెజ్ అటకెక్కాయి. ఏపీ కొత్తగా ఏర్పడిన సందర్భంలో పారిశ్రామికవేత్తలను ఆకర్షించడం కష్టం. కొత్త రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కొరత, బ్రాండ్‌విలువ లేకపోవడం, అప్పటికే ప్రాచుర్యం ఉన్న రాష్ట్రాల్లో పెట్టుబడి పెట్టడం మేలన్న భావన ఉంటుంది. వాటన్నిటినీ అధిగమించి 2014-19 మధ్య పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే తొలి మూడు రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచింది. ఇక్కడున్న అవకాశాలను ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ చేసి, పెట్టుబడిదారులకు అవసరమైన రాయితీలు, అనుమతులు వేగంగా ఇవ్వడంతో...అధిక పెట్టుబడులను పెట్టే వాతావరణం ఏర్పడింది. ఈ కాలంలో దేశవ్యాప్తంగా రూ.7,03,103కోట్ల పెట్టుబడులతో 2,112 ప్రాజెక్టులు రాగా... అందులో రూ.70వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు ఏపీకే వచ్చాయి. ఆ ఐదేళ్ల కాలానికి తీసుకుంటే మహారాష్ట్ర, గుజరాత్ తర్వాత అత్యధిక పెట్టుబడులు ఆకర్షించిన రాష్ట్రం మనదే. ఆర్‌బీఐ బులెటిన్ దీన్నే స్పష్టం చేసింది. 2018-19లో దేశవ్యాప్తంగా వచ్చిన పెట్టుబడుల్లో 11.8% ఏపీకే వచ్చాయని తెలిపింది. ఆ ఏడాది దేశంలో పెట్టిన పెట్టుబడుల్లో అత్యధిక శాతం ఆకర్షించి రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచింది. దక్షిణాదిలో పెట్టుబడుల కేంద్రాలుగా ఉన్న కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, కేరళలను తోసిరాజని అగ్రస్థానంలో నిలిచింది.

ఉండాలా.. సర్దుకోవాలా..

ప్రస్తుతం ఏపీలో పరిస్థితి రివర్స్‌లో ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు పారిశ్రామికవేత్తలు, అధికారులు, రాజకీయ నాయకులు కూడా... రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితిపై పెదవి విరుస్తున్నారు. రాజకీయ కక్ష, పెట్టుబడిదారులను చులకనగా చూడడం, కొన్ని నిర్ణయాల కారణంగా రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతిందనే భావన కలగలిపి పెట్టుబడిదారులు ఇటువైపు రావాలంటే పదేపదే ఆలోచించుకునేలా చేస్తున్నాయంటున్నారు. అత్యంత భారీ పెట్టుబడితో వచ్చిన కియ పరిశ్రమపైనా ఇటీవల కాలంలో రకరకాల ప్రచారాలు జరిగిన విషయం తెలిసిందే. ఇలాంటి అనుభవాలు పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు దోహదపడవని మేధావులు అభిప్రాయపడుతున్నారు. కియలాంటి దిగ్గజ కంపెనీ వచ్చిన రాష్ట్రానికి...మరిన్ని ఆటోమొబైల్ పెట్టుబడులను ఆకర్షించడం తేలిక కావాలి. అయితే ఆ మేరకు రాష్ట్రంలో పెట్టుబడులు సురక్షితం అనే భావన మాత్రం కచ్చితంగా కలిగించాలని అంటున్నారు.

చంద్రబాబు, లోకేశ్‌లను అరెస్టు చేయాలి

▸▸ బయట ఉంటే వ్యవస్థలను ప్రభావితం చేస్తారు

▸▸ మంత్రులు శంకరనారాయణ, బుగ్గన విమర్శ

కదిరి, కర్నూలు(వ్యవసాయం), ఫిబ్రవరి 15: మాజీ సీఎం చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేశ్‌ను ముందస్తుగా అరెస్టు చేయాలి. లేకపోతే ఐటీ దాడుల్లో దొరికిన సాక్ష్యాధారాలను తారుమారు చేస్తారు" అని ఉప ముఖ్యమంత్రి శంకరనారాయణ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. శనివారం అనంతపురం జిల్లా కదిరిలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరావు ఇంట్లో జరిగిన ఐటీ సోదాల్లో బయటకు వచ్చిన రూ.2వేల కోట్ల లావాదేవీలన్నీ ఆలైన్‌లైన్‌లోనే జరిగాయని ఆరోపించారు. ఇవన్నీ చంద్రబాబు, లోకేశ్ బినామీ లావాదేవీ లేనని పేర్కొన్నారు. బయట ఉంటే ఎలాంటి వ్యవస్థలనైనా మాయచేసి, మభ్యపెట్టగల సమర్థులని, వారిద్దరినీ ముందస్తుగా అరెస్టు చేయాలని కోరారు. వీరు నల్లధనాన్ని విదేశాలకు తరలించి, అక్కడ నుంచి తిరిగి రాష్ట్రానికి తీసుకొస్తున్నారని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వంలో ముఖ్య నేతలు ప్రజాధనాన్ని అక్రమ మార్గాల్లో ఎలా మళ్లించారో ఐటీ అధికారుల దాడుల్లో వెలుగు చూసిందని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కర్నూలులో అన్నారు. చంద్రబాబు వద్ద పనిచేసిన శ్రీనివాస్‌తోపాటు ఆ పార్టీకి చెందిన ముఖ్యనేతల ఇళ్లు, కార్యాలయాల్లో ఐటీ అధికారులు సోదాలు చేసి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారన్నారు. దాదాపు రూ.2 వేల కోట్లను బోగస్ కంపెనీల ద్వారా విదేశాలకు చేరవేశారని ఐటీ అధికారులు ప్రకటించారన్నారు. త్వరలోనే పూర్తి వివరాలు బయటకి వస్తాయని, అంతవరకు టీడీపీ నాయకులు ఓపిక పట్టాలని కోరారు. రాష్ట్రాభివృద్ధి కోసం అంటూ లక్షల కోట్లు అప్పులు చేసి, ఆ ధనాన్నంతా విదేశాలకు మళ్లించారని బుగ్గన ఆరోపించారు. అప్పు తెచ్చి బోగస్ కంపెనీల పేరుతో దోచుకున్నారని ధ్వజమెత్తారు. అమరావతిలో రాజధానిని అని ప్రకటించి రైతులు, ప్రజల్ని ముంచారని మండిపడ్డారు. చంద్రబాబు బండారాలు ఒక్కోటిగా వెలుగు చూస్తున్నాయన్నారు.

వ్యతిరేకతను మళ్లించేందుకే అసత్య ప్రచారాలు

▸▸ ఐటీ సోదాలపై బహిరంగ చర్చకు రావాలి

▸▸ మాజీ మంత్రులు కాల్వ, ఆలపాటి, కొల్లు, ఎమ్మెల్సీ బచ్చుల విమర్శ

అనంతపురం, మంగళగిరి, ఫిబ్

ముమ్మాటికీ అమరావతే!

'రాజధానికి నిధులు అడిగామని సీఎం జగన్ అంటున్నారు...! ఏ రాజధానికి నిధులు అడిగారో సమాధానం చెప్పాలి.'

'3 రాజధానులకు అంగీకారం తెలుపుతూ ప్రధాని ఏమైనా లేఖ పంపారా..? పంపితే చూపాలని వైసీపీ వాళ్లను ప్రశ్నించండి.'

అనంతవరంలో జరిగిన పవన్ సభకు హాజరైన మహిళా రైతులు, ప్రసంగిస్తున్న పవన్ కల్యాణ్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన శనివారం యర్రబాలెం, కృష్ణాయపాలెం, రాయపూడి, అనంతవరం, తుళ్లూరు, వెలగపూడి, మందడం గ్రామాల్లో పర్యటించారు. రైతులు, మహిళలు గత 60 రోజులుగా చేస్తున్న దీక్షలకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా పలువురు మహిళా రైతులు తమ ఆవేదనను ఆయనకు నివేదించారు. దీనిపై ఆయన సూటిగా స్పందించారు. జనసేన, బీజేపీ అమరావతికే కట్టుబడి ఉన్నాయని కుండబద్దలు కొట్టారు. రాజధాని అంశం రాష్ట్ర పరిధిలోనిదేనన్నది సుస్పష్టమని.. అయితే ఆ నిర్ణయం 2014లో అప్పటి ప్రభుత్వం తీసేసుకుందని గుర్తుచేశారు. 'దానికి ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న జగన్‌రెడ్డి మద్దతిచ్చారు. ఒకసారి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నాక.. తదుపరి ప్రభుత్వాలు దానిని ముందుకు తీసుకెళ్లాలి తప్ప.. మార్చడం కుదరదు. మార్చుకుంటూ పోతే ఈరోజు అమరావతి.. రేపు కర్నూలు, విశాఖ.. ఇలా అంతుండదు. మూడు రాజధానులనేది వంకర వాదన. మన దేశంలో ఎక్కడా లేదు. మన రాజధాని అమరావతే. ఎక్కడకూ పోదు. ఇక్కడ అన్ని మతాలు, కులాలు ఉన్నాయి. అందరూ కలిసి భూములు ఇచ్చారు. టీడీపీ వాళ్లతో వైసీపీకి గొడవ ఉంటే మీరు మీరు చూసుకోవాలి తప్ప ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు' అని హితవు పలికారు. రాజధానికి నిధులు అడిగామని సీఎం జగన్ అంటున్నారని.. ఏ రాజధానికి నిధులు అడిగారో సమాధానం చెప్పాలని నిలదీశారు. ఇంకా ఏమన్నారంటే..

ప్రాంతీయ విభేదాలు సృష్టించాలని..

'మనది 13 జిల్లాలతో కూడుకున్న చిన్న రాష్ట్రం. ప్రాంతీయ విభేదాలు సృష్టించాలని చూస్తున్నారు. ప్రజాక్షేమం కోరే వారెవరూ రాజధాని తరలింపును అంగీకరించరు. కర్నూలు వెళ్లినప్పుడు కొందరు న్యాయవాదులు నాకు నల్లజెండాలు చూపించారు. వాళ్లకు ఒక్కటే చెప్పాను. మీరు హైకోర్టు గురించి ఆలోచిస్తున్నారు.. నేను రాయలసీమ సమగ్రాభివృద్ధి గురించి మాట్లాడుతున్నానని చెప్పాను. దాంతో సాధారణ ప్రజలంతా హర్షించారు.

వైసీపీ వాళ్లను ప్రశ్నించండి

'రాజధాని విషయంలో కేంద్రం తక్కువగా మాట్లాడొచ్చు. కానీ బీజేపీ మాట్లాడుతోంది. ఇక్కడ కన్నా లక్ష్మీనారాయణ బాగా బలంగా మాట్లాడతారు. ఢిల్లీలో కొంతమంది పెద్దల మాటలు సందేహాలు కలిగిస్తాయి. వాటిని పట్టించుకోవాల్సిన పని లేదు. నేను ఢిల్లీ వెళ్లినప్పుడు ఇక్కడి రైతులపై జరిగిన దాడుల ఫొటోలు చూపించాను. మూడు రాజధానుల విషయంలో కేంద్రంతో మాట్లాడామని వైసీపీ వాళ్లు తప్పుదోవ పట్టిస్తున్నారు. మూడు రాజధానులకు అంగీకారం తెలుపుతూ ప్రధాని ఏమైనా లేఖ పంపారా..? పంపితే చూపాలని వైసీపీ వాళ్లను ప్రశ్నించండి. రాజధాని విషయంలో ప్రధానిని, అమిత్‌షాను అపార్థం చేసుకోవద్దు.'

హైకోర్టు విషయంలో మాటివ్వలేను

'అమరావతి నుంచి రాజధాని ఎక్కడికి పోదు. అయితే హైకోర్టు విషయంలో మాత్రం మాటివ్వలేను. శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం హైకోర్టును రాయలసీమలో పెట్టడానికి బీజేపీ సానుకూలంగా ఉంది. దీని దృష్ట్యా మమ్మల్ని అర్థం చేసుకోవాలి. జై అమరావతి అని నేననలేను. జై ఆంధ్రప్రదేశ్ అని అంటాను. జై అమరావతి అంటే.. వెంటనే జై అనంతపురం, జై కర్నూలు, జై వైజాగ్ అనాలని అక్కడి ప్రజలను రెచ్చగొడతారు. ఈ నెల 2న నిర్వహించాల్సిన లాంగ్‌మార్చ్ వాయిదాకు కారణం ఢిల్లీ ఎన్నికలే. త్వరలో ఢిల్లీ నుంచి పెద్దలు వస్తారు. వారితో కలిసి లాంగ్‌మార్చ్ నిర్వహించి అమరావతిని పరిరక్షిస్తాం.'

ఆ ఎమ్మెల్యే ఉన్నారో లేదో..

'నాకు అధికారం లేదు.. ఉన్న ఒక్క ఎమ్మెల్యే ఉన్నారో లేదో తెలియదు.. నేను ఓట్ల కోసం రాలేదు. మీకు ఆసరాగా ఉండాలని వచ్చాను. రైతులపై జరిగిన దాడిని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాను. రాజకీయ క్రీడల్లో పోలీసులు భాగం కాకూడదు.'

అహంకారం నెత్తికెక్కితే..

ఎంత గొప్పవాడైనా అహంకారం నెత్తికెక్కి నిర్ణయాలు తీసుకుంటే ఏదో ఒక రోజు కూలిపోక తప్పదు. కత్తులు, గొడ్డళ్లతో నరికి చంపనవసరం లేదు.. ఒక్క కలం పోటుతో 42 మంది రైతులను వైసీపీ ప్రభుత్వం చంపేసింది. రైతులు చేస్తున్న పోరాటానికి నా సంపూర్ణ మద్దతు ఉంటుంది. వాళ్లు అమరావతి కోసం కాదు.. ఆంధ్రప్రదేశ్ కోసం పోరాటం చేస్తున్నారు. ప్రజలు హైదరాబాద్‌లో ఆస్తులు అమ్ముకుని అమరావతిలో భూములు కొనుగోలు చేసింది రియల్ ఎస్టేట్ కోసం కాదు. మా రాజధానిలో మేం నివాసం ఉండాలని కొన్నారు. అమరావతి ఉద్యమం ప్రారంభమై.. రోజులు గడిచే కొద్దీ మనలో మనం కొట్టుకుంటామేమోనన్న భావన కలిగింది. అయితే రాష్ట్ర ప్రజలంతా అర్థం చేసుకుంటున్నారు. ఇక్కడి రైతులు కన్నీళ్లు పెడుతుంటే ఆ రాజధానులు మాకొద్దని తేల్చిచెబుతున్నారు. ఎవరైనా అమరావతిని వ్యతిరేకిస్తున్నారంటే వాళ్లు కచ్చితంగా వైసీపీ వాళ్లే. రాజధాని గ్రామాలకు చెందిన ఏ ఒక్క రైతూ జగన్‌రెడ్డిని కలవలేదు. ఆయన్ను కలిసిన వాళ్లు రైతులే కాదు. ప్రజలను మభ్యపెట్టేందుకు రైతులు మా భూములు తిరిగిచ్చేయాలని అడిగినట్లు చిత్రీకరిస్తున్నారు. ఇక్కడ ఎవరూ భూములు వెనక్కి తీసుకోవడానికి సిద్ధంగా లేరు.'

పెదపరిమిలో జరిగిన వివాహ వేడుకలో అమరావతి రాజధానికి మద్దతుగా ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వధూవరులు, బంధువులు

అమరావతితోనే మా బతుకు

- తుళ్లూరులో ఖాళీ ప్లేట్లతో మహిళల నిరసన
- వేంకటేశ్వర స్వామికి పొంగళ్లు, ముడుపులు
- కృష్ణాయపాలెంలో 60గంటల నిరాహార దీక్ష
- 60వ రోజు రాజధాని రైతుల ఆందోళనలు

గుంటూరు, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): "రాజధాని అంశం రాష్ట్రం పరిధిలోదని చెబుతున్న సీఎం జగన్... ఢిల్లీకి వెళ్లి మూడు రాజధానులపై ప్రధాని, కేంద్ర హోంమంత్రితో మాట్లాడి అనుమతి ఎందుకు తీసుకుంటున్నారు? బీజేపీ నేతలు ఏ రోటి కాడ పాట ఆ రోటి కాడ అన్నతీరుగా వ్యవహరిస్తున్నారు" అని అమరావతి ప్రాంత రైతులు మండిపడ్డారు. రాజధాని తరలింపు నిర్ణయాన్ని నిరసిస్తూ రైతులు చేస్తున్న ఆందోళనలు శనివారంకు 60వ రోజుకు చేరాయి. అమరావతితోనే మా బతుకంటూ తుళ్లూరు దీక్షా శిబిరంలో మహిళలు ఖాళీ ప్లేట్లతో తమ నిరసన తెలిపారు. వెలగపూడి, మందడంలో రైతులు, రైతుకూలీలు రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. పెదపరిమి, యర్రబాలెం, కృష్ణాయపాలెం, తాడికొండ, గుంటూరు కలెక్టరేట్ ఎదురు రిలే నిరాహార దీక్షలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. తాడికొండ అడ్డరోడ్డు నుంచి తాడికొండ, పొన్నెకల్లు, రావెల, నిడముక్కల, మొతడక, బడేపురం ప్రాంతాల మహిళలు రాజధాని రైతులకు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. తొలుత అడ్డరోడ్డు నుంచి ప్రభలు కట్టుకొని పెద్దఎత్తున ట్రాక్టర్లలో నెక్కల్లు వరకు ర్యాలీ చేశారు. అక్కడినుంచి కాలినడకన 'సేవ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్' నినాదాలు చేస్తూ అనంతవరం కొండఎక్కి వేంకటేశ్వరస్వామికి పొంగళ్లు, మొక్కులు చెల్లించారు. అమరావతిని ఏకైక రాజధానిగా కొనసాగించాలంటూ పూజలుచేసి ముడుపులు కట్టారు. వీరితోపాటు రైతులు, యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. హరిశ్చంద్రాపురంలో గ్రామదేవతకు గ్రామస్థులు, మహిళలు పెద్దఎత్తున పొంగళ్లు పెట్టుకొని తప్పెట్లతో తుళ్లూరు దీక్షా శిబిరానికి చేరుకున్నారు. కూరగాయలపై 'జై అమరావతి' అని రాసి నిరసన తెలిపారు. తాడేపల్లి మండలం పెనుమాకలో దీక్షలు 60రోజుకు చేరుకున్నాయి. సింగరాయకొండ నుంచి సినీనటుడు కోటి దీక్షా శిబిరానికి వచ్చి, రైతులకు మద్దతు పలికారు. మంగళగిరిలో రిలే నిరాహార దీక్షలు 56వ రోజుకు చేరుకున్నాయి. విజయవాడ తెలుగు మహిళా నాయకురాలు యార్లగడ్డ సుజాత దీక్షకు హాజరై సంఘీభావం తెలిపారు. పాత బస్టాండు సెంటరులో మహిళలు రోడ్లు ఊడ్చి నిరసన తెలిపారు. కృష్ణాయపాలెం, యర్రబాలెం, నిడమర్రు, నవులూరు గ్రామాల్లో రైతులు, రైతుకూలీలు, జేఏసీ నేతలు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. కృష్ణాయపాలెంలో రైతులు 60గంటల నిరాహార దీక్ష చేపట్టారు. ఆదివారం తుళ్లూరు దీక్షా శిబిరంలో ప్రజా కళాకారులతో "ధూం.. ధాం.." నిర్వహించనున్నట్లు జేఏసీ నేతలు తెలిపారు. మేము సైతం అంటూ కళాశాల విద్యార్థినులు రాజధాని రైతులకు అండగా నిలిచి వారి ఆందోళనలకు సంఘీభావం తెలిపారు. సీఎం జగన్ మనసు మారాలని మందడం దీక్షా శిబిరంలో ముస్లింలు, మహిమ ప్రార్థన మందిర పాస్టర్ పొట్లూరి రత్నబాబు ప్రార్థనలు నిర్వహించారు.

గుండెపోటుతో రాజధాని రైతు మృతి

తుళ్లూరు, ఫిబ్రవరి 15: రాజధాని తరలింపు నిర్ణయానికి మరో రైతు ప్రాణం బలైపోయింది. ప్రభుత్వం మూడు రాజధానుల ప్రకటన చేయడంతో తీవ్ర మనోవేదన చెందిన తుళ్లూరుకు చెందిన హుస్సేన్(78) శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. భూ సమీకరణకు ఎకరం 50సెంట్ల ఇచ్చిన ఆయన అమరావతి తరలిపోతుందనే బాధతోనే 60రోజులుగా దిగులుగా ఉంటున్నాడని బంధువులు తెలిపారు. రోజూ మంత్రులు, వైసీపీ నాయకులు చేస్తున్న ప్రకటనలతో ఆవేదన చెందేవాడు. ఈ క్రమంలో ఆరోగ్యం దెబ్బతినడంతో హుస్సేన్ మంచం పట్టాడు. ఆ దిగులుతో, మనోవేదనతో మృతి చెందాడని బంధువులు పేర్కొన్నారు.

తుళ్లూరు శిబిరంలో 60వ రోజు నిరాహార దీక్షలో పాల్గొని, నినాదాలు చేస్తున్న మహిళా రైతులు, తాడికొండ అడ్డరోడ్డు నుంచి అనంతవరం వెంకటేశ్వరస్వామి దేవాలయానికి ట్రాక్టర్లపై తరలివస్తున్న మహిళా రైతులు

జగనే వెళ్లారా.. వాళ్లు పిలిపించారా?

ఏ బేరసారాలకు ఢిల్లీ వెళ్లారు?.. సీఎం అయ్యాక 9 సార్లు వెళ్లొచ్చారు

ఒక్కసారైనా వివరాలు చెప్పలేదు.. టీడీపీ ఎంపీ కనకమేడల ఆక్షేపణ

మంగళగిరి, ఫిబ్రవరి 15: 'జగన్ ఢిల్లీకి తానే వెళ్లారా..? లేక వాళ్లే పిలిపించారా..? సీఎం అయినప్పటి నుంచి 9 సార్లు ఢిల్లీ వెళ్లి వచ్చారు. ఒక్కసారి కూడా మీడియా ముందుకు వచ్చి తన పర్యటన వివరాలు వెల్లడించలేదు' అని టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ ఆక్షేపించారు. శనివారమిక్కడ టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తనపై ఉన్న కేసుల నుంచి బయటపడడానికే జగన్ ఎన్‌డీఏలో చేరతామంటున్నారని ధ్వజమెత్తారు. ఆనాడు ప్రత్యేక హోదా కోసం కేంద్రం మెడలు వంచుతానన్న వ్యక్తి.. నేడు ఢిల్లీ పెద్దల ముందు మెడలు వంచే స్థితికి దిగజారారని ఎద్దేవాచేశారు. ఏం బేరసారాలు జరపడానికి ముఖ్యమంత్రి ఢిల్లీ బాట పట్టారని ప్రశ్నించారు. తనపై సీబీఐ కేసుల విచారణ, తాను తీసుకున్న అసంబద్ధ నిర్ణయాలు, శాసనమండలి రద్దు.. జగన్ పర్యటన వెనుక ప్రధాన ఎజెండాలని విమర్శించారు.

స్వప్రయోజనాల కోసమే ఢిల్లీకి జగన్

- రాష్ట్రానికి ఏమిచ్చిందని బీజేపీతో కలుస్తారు? : శైలజానాథ్

తాటిచెట్లపాలెం(విశాఖపట్నం), ఫిబ్రవరి 15: ముఖ్యమంత్రి జగన్ సొంత ప్రయోజనాల కోసమే ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారని పీసీసీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్ ఆరోపించారు. దేశవ్యాప్తంగా వ్యతిరేకత వ్యక్తమవుతున్న సీఏఏ, ఎన్‌ఆర్‌సీ, ఎన్‌పీఆర్‌లపై వైసీపీ నేతల సన్నాయినొక్కులు అందరూ చూస్తున్నారని అన్నారు. ఢిల్లీలో ఉన్నప్పుడు ఒకలాగా... ఏపీలో ఉన్నప్పుడు మరొకలాగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. శనివారం విశాఖపట్నం వచ్చిన శైలజానాథ్ విలేకరులతో మాట్లాడారు. ఏపీకి కేంద్రం ఏం హామీ ఇచ్చిందని బీజేపీతో చేతులు కలుపుతామని ప్రకటించారో చెప్పాలని మంత్రి బొత్స సత్యనారాయణను ఆయన డిమాండ్ చేశారు. ఏమీ లేనప్పుడు రాష్ట్ర ప్రయోజనాల కోసమని చెప్పుకోవడం దేనికని ప్రశ్నించారు. తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో పునఃప్రారంభించిన శాసన మండలిని రద్దు చేయాలంటూ జగన్ తీర్మానం చేయించడం, కేంద్రానికి విన్నపాలు చేయడం సరికాదన్నారు. శాసనమండలిని రద్దు చేయాలని అసెంబీలో తీర్మానం చేసిన ముఖ్యమంత్రి... సీఏఏ, ఎన్‌ఆర్‌సీలను వ్యతిరేకిస్తూ ఎందుకు తీర్మానం చేయలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు తులసిరెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి తదితరులు పాల్గొన్నారు.

సీబీఐ, ఈడీ భయంతోనే.. : రామకృష్ణ

రాజమహేంద్రవరం అర్బన్, ఫిబ్రవరి 15: ముఖ్యమంత్రి జగన్‌కు మోదీని చూస్తే సీబీఐ, అమిత్‌షాను చూస్తే ఈడీ గుర్తుకొస్తున్నాయని, అందుకే 8 నెలల కాలంలో బీజేపీకి వ్యతిరేకంగా ఒక్క స్టేట్‌మెంట్ కూడా ఇవ్వలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు. శనివారం రాజమహేంద్రవరంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 25 మంది ఎంపీలను ఇస్తే ప్రత్యేక హోదా అదే వస్తుందని, కేంద్రం మెడలు వంచి సాధిస్తానని ఎన్నికల సమయంలో జగన్ చెప్పారన్నారు. ఇప్పుడేమో అందుకు విరుద్ధంగా సాష్టాంగ నమస్కారాలు పెడుతూ ఆంధ్ర ప్రజల ఆత్మాభిమానం తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. బీజేపీతో కలవడానికి వైసీపీ రెడీ అయిపోవడాన్ని ఖండిస్తున్నామన్నారు. మైనార్టీలు సీఏఏకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నారని, వారంతా వైసీపీని నిలదీయాలని ఆయన సూచించారు.

అమరావతే రాజధానిగా కొనసాగాలి: ఎమ్మార్పీఎస్

విజయవాడ సిటీ, ఫిబ్రవరి 15: అమరావతిని రాజధానిగా కొనసాగించాలని, సీఏఏ, ఎన్‌పీఆర్, ఎన్‌ఆర్‌సీలను వ్యతిరేకించాలని, ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులు వెంటనే కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గం తీర్మానించింది. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అమరావతి పరిరక్షణ సమితి జేఏసీ కోచైర్మన్ గడ్డె తిరుపతిరావు మాట్లాడుతూ రాజధానికి భూములిచ్చిన రైతులకు ఒక కులాన్ని అంటగడుతూ వైసీపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, తెలుగు రాష్ట్రాల చైర్మన్ పేరుపోగు వెంకటేశ్వరరావు, రాజకీయ సామాజిక విశ్లేషకుడు సయ్యద్ రఫీ, పలువురు ఎమ్మార్పీఎస్ నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వైసీపీతో పొత్తు పెట్టుకుంటే.. బీజేపీకి రాం రాం!

- ఆ పార్టీల మధ్య చెలిమి లేదు
- ఇదంతా వైసీపీ సృష్టే: పవన్ కల్యాణ్

గుంటూరు, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): బీజేపీతో వైసీపీకి ఎలాంటి పొత్తూ లేదని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఒకవేళ వైసీపీతో పొత్తు పెట్టుకుంటే బీజేపీతో జనసేన ఉండదని తేల్చిచెప్పారు. రాజధాని అమరావతి గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించారు. ఉద్యమానికి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్రంలో చేరతామని వైసీపీ వాళ్లు మభ్యపెడుతున్నారు. బీజేపీలో వైసీపీ కలిసే పరిస్థితే లేదు. ఇవన్నీ వైసీపీ సృష్టిస్తున్నవే. ఇది అబద్ధం.. పచ్చి బూటకం' అని చెప్పారు. మూడు రాజధానుల అంశం సమ్మతం కాదని కేంద్ర పెద్దలు తనకు చెప్పారన్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకునేటప్పుడే దీనిపై స్పష్టత తీసుకున్నానని తెలిపారు. అన్ని మతాలు, కులాలు, ప్రాంతాలకు సమన్యాయం జరగాలనే బీజేపీతో జనసేన పొత్తు పెట్టుకుందని చెప్పారు.

విమర్శకులు జాతివ్యతిరేకులు కారు

- అణచివేతతో చట్టబద్ధ పాలనకు విఘాతం
- ప్రజాస్వామ్యానికి అసమ్మతి సేఫ్టీ వాల్వ్
- సుప్రీం జస్టిస్ చంద్రచూడ్ వ్యాఖ్యలు

అహ్మదాబాద్, ఫిబ్రవరి 15: తమతో విభేదించే వారిని జాతి వ్యతిరేకులుగానో లేక ప్రజాస్వామ్య వ్యతిరేకులుగానో గంపగుత్తగా ముద్ర వేస్తే రాజ్యాంగ విలువలకూ, ప్రజాస్వామ్య వ్యవస్థకూ శరాఘాతంగా మారుతుందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ హెచ్చరించారు. వివిధ అంశాలపై విభేదించడం, అసమ్మతి తెలపడం ప్రజాస్వామ్య వ్యవస్థకు రక్షక కవాటం(సేఫ్టీవాల్వ్)గా పనిచేసి పటిష్ఠం చేస్తుందని అన్నారు. జస్టిస్ చంద్రచూడ్ శనివారం ఇక్కడ ఒక కార్యక్రమంలో ప్రసంగించారు. పౌరసత్వ సవరణ చట్టాన్ని(సీఏఏ), జాతీయ పౌరుల జాబితా(ఎన్నార్సీ)ను వ్యతిరేకిస్తూ పలు రాష్ట్రాల్లో నిరసన ప్రదర్శనలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. విభేదించేవారినీ, విమర్శకులనూ అణచివేసేందుకు ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగిస్తే చట్టబద్ధ పాలనకు తూట్లు పొడిచినట్లేననీ, దీని ఫలితంగా ప్రజలలో భయోత్పాత వాతావరణం నెలకొంటుందని ఆయన వ్యాఖ్యానించారు. బహుళవాద సమాజం పరిఢవిల్లేందుకు అవసరమైన రాజ్యాంగపరమైన దార్శనికతకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ప్రశ్నించేవారినీ, విమర్శించేవారినీ, అసమ్మతి తెలిపేవారినీ అణచివేస్తే ఆ చర్యలు రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, సామాజిక రంగాలకు సంబంధించి అన్నిరకాల అభివృద్ధి మూలాలనూ ధ్వంసం చేస్తాయని హెచ్చరించారు. "విమర్శకులు, అసమ్మతివాదులను అణచివేస్తే ప్రజాస్వామ్య సమాజ గుండెకాయను దెబ్బ తీసినట్లవుతుంది. అందుకే చట్టపరిధి లోపల వాక్స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడేందుకు ప్రభుత్వం తన యంత్రాంగాన్ని వినియోగించాలి" అని సూచించారు. భారత రాజ్యాంగ నిర్మాతలు 'హిందువుల ఇండియా', 'ముస్లింల ఇండియా' అన్న భావనలను తిరస్కరించారని, వారు మన దేశాన్ని "భారత గణతంత్ర" దేశంగా తీర్చిదిద్దారని ఆయన వ్యాఖ్యానించారు.

ధైర్యసాహసాలు లాయర్‌కు కీలకం: విమర్శించాల్సి వచ్చినప్పుడు ధైర్యంగా తమ అభిప్రాయం చెప్పాలని జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. గుజరాత్‌లో శనివారం ఒక 'లా' యూనివర్సిటీలో విద్యార్థులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. "అసమ్మతిని, విమర్శని ధైర్యంగా చెప్పగలగాలి. ఆశావాద దృక్పథంతో, మనస్సాక్షి చెప్పినట్లు నడుచుకోవాలి" అని హితవు చెప్పారు. ధైర్యసాహసాలు ఒక న్యాయవాదికి ఎంతో ముఖ్యమన్నారు.

డీజే చప్పుళ్లకు వరుడికి గుండెపోటు

- డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిన పెళ్లికొడుకు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి

బోధన్, ఫిబ్రవరి 15: మేన మరదలితో పెళ్లి.. అటువైపు.. ఇటువైపు అందరూ దగ్గరి బంధువులే. ఎక్కడ చూసిన బంధుమిత్రులతో కోలాహలమే.. ఆ ఆనందం ఎన్నో గంటలు లేదు. వధువు మెడలో తాళి కట్టిన వరుడు.. కొద్ది గంటలకే గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషాద ఘటన నిజామాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. బోధన్‌లోని బ్రాహ్మణ్‌గల్లికి చెందిన చందూర్ గణేశ్ (25)కు మేన మరదలితో శుక్రవారం మధ్యాహ్నం వివాహం జరిగింది. పెళ్లి వేడుకల్లో భాగంగా రాత్రి బారాత్ తీశారు. డీజే చప్పుళ్లు.. డ్యాన్స్‌లతో హోరెత్తిస్తున్నారు. వరుడు గణేశ్ కూడా డ్యాన్స్ చేస్తూ.. ఒక్కసారిగా కుప్పకూలాడు. బంధువులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున గణేశ్ మృతి చెందాడు. డీజే చప్పుళ్ల వల్లే గుండెపోటు వచ్చి వరుడు మృతి చెందాడని ఇరువురు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. శనివారం సాయంత్రం గణేశ్ అంత్యక్రియలు నిర్వహించారు.

బస్తాలతో ఆఫీస్ రాస్తా బంద్!

విజయనగరం జిల్లా తెర్లాంలో ధాన్యం కొనుగోలు చేయని పౌరసరఫరాశాఖ అధికారుల తీరుపై రైతులు వినూత్నంగా నిరసన తెలిపారు. తమ ధాన్యంబస్తాలను తెచ్చి తహసీల్దార్ కార్యాలయానికి అడ్డంగా పడేశారు. అక్కడకు చేరుకొన్న డిప్యూటీ తహసీల్దార్ (పౌరసరఫరాలు).. ఆ శాఖ డీఎంతో మాట్లాడి, నాలుగు రోజుల్లో కొనేలా హామీ పొందిన తరువాతే అక్కడనుంచి రైతులు కదిలారు. వెళుతూ వెళుతూ, ఆ బస్తాలను కార్యాలయ ద్వారం లోపలికి నెట్టేసి పోయారు. దీంతో లోపలకు వెళ్లే దారి లేక అధికారులు, సిబ్బంది కార్యాలయం బయటే కొద్దిసేపు ఉండిపోయారు. మాట ఇచ్చినట్టు ధాన్యం కొనకపోతే ఈసారి ఊరుకొనేదే లేదని ఈ చర్యతో రైతులు అధికారులకు స్పష్టం చేశారు.

- తెర్లాం

విహార యాత్రలో విషాదం

- ఏడుగురు టెకీలు సహా 9మంది దుర్మరణం
- ఉడిపి జిల్లాలో అదుపుతప్పిన ట్రావెల్ బస్సు

బెంగళూరు, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): కర్ణాటక రాష్ట్రం ఉడిపి జిల్లా కార్కళ సమీపంలో శనివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురికావడంతో మైసూరుకు చెందిన 9మంది దుర్మరణం పాలయ్యారు. పోలీసుల సమాచారం మేరకు.. మైసూరులోని వైటస్ రెకార్డ్ అనే ఐటీ కంపెనీలో పనిచేసే 35 మంది ఉద్యోగులు విహార యాత్రకు వెళ్తుండగా ఖుద్రేముఖ్ జాతీయ ఉద్యానవనం సమీపంలోని మాళమురుదూరు ఘాట్ వద్ద బీ.బీ. ట్రావెల్స్ బస్సు వేగంగా దూసుకువెళ్లి రోడ్డు పక్క కొండ గోడను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఘటనలో ఏడుగురు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. మరో 20 మందికి తీవ్ర గాయాలవ్వగా ఆస్పత్రులకు తరలించారు.

చంద్రబాబు ఉద్యమం పది గ్రామాల కోసమే!

- 3తో రాష్ట్రం మొత్తానికి న్యాయం: పెద్దిరెడ్డి

కుప్పం, ఫిబ్రవరి 15: ప్రతిపక్ష నేత చంద్రబాబు కేవలం పది గ్రామాల కోసమే అమరావతి ఉద్యమం చేస్తున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. మూడు రాజధానుల నిర్ణయంతో ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేయడానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని కితాబిచ్చారు. చిత్తూరు జిల్లా కుప్పం, చౌడేపల్లెల్లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజధాని అమరావతి పేరుతో చంద్రబాబు రాయలసీమకు, మారుమూలనున్న ఉత్తరాంధ్రవంటి ప్రాంతాలకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు.

బియ్యంకార్డు మంజూరు నిరంతర ప్రక్రియ: కొడాలి

విజయవాడ, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కోటీ ఇరవై తొమ్మిది లక్షల కుటుంబాలను బియ్యంకార్డులకు అర్హతగలవిగా గుర్తించినట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి కొడాలి నాని చెప్పారు. బియ్యంకార్డులు కావాల్సిన వారు సంవత్సరంలో 365 రోజుల్లో ఎప్పుడైనా గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే .. అర్హతను బట్టి కేవలం ఐదు రోజుల్లోనే కార్డులు జారీ చేస్తామని శనివారం విజయవాడలో చెప్పారు.

జగన్ శిక్షణ.. ఇలా సాగుతోంది: కాల్వ

అమరావతి: "కేంద్రం మెడలు వంచడంపై నిపుణుల దగ్గర జగన్ శిక్షణ ఇలా సాగుతోంది. ముందుగా మోకాలిపై పడాలి. ఆ తర్వాత ప్లీజ్ అనాలి. అనంతరం శాలువా కప్పి, సాష్టాంగ సమస్కారం చేయాలి. ఉచిత శిక్షణ పొందగోరే వారు వైసీపీ కార్యాలయంలో సంప్రదించగలరు" అని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు ట్వీట్ చేశారు

ఇషాంత్‌కు లైన్ క్లియర్

బెంగళూరు: న్యూజిలాండ్‌తో జరగబోయే రెండు టెస్టుల సిరీస్‌కు ముందు భారత జట్టుకు శుభవార్త. గాయం నుంచి కోలుకున్న సీనియర్ పేసర్ ఇషాంత్ శర్మ ఫిట్‌నెస్ టెస్టులో నెగ్గాడు. దీంతో ఈనెల 21 నుంచి జరిగే తొలి టెస్టులో ఆడేందుకు ఇషాంత్ ఆదివారం వెల్లింగ్టన్ బయలుదేరనున్నాడు. గత నెల 20న విదర్భతో జరిగిన రంజీ మ్యాచ్‌లో ఢిల్లీ పేసర్ ఇషాంత్ గాయపడ్డాడు.

పేసర్ల విజృంభణ

రాణించిన షమి, బుమ్రా

కివీస్ లెవెన్ 235 ఆలౌట్ ● ఆధిక్యంలో భారత్

భారత బ్యాట్స్‌మెన్ విఫలమైన చోట పేసర్లు అదరగొట్టారు. పచ్చిక పిచ్‌పై తాము కూడా ప్రమాదకరమేనంటూ తొలి టెస్టుకు ముందు విలియమ్సన్ సేనకు సవాల్ విసిరారు. ముఖ్యంగా వన్డే సిరీస్‌లో తేలిపోయిన జస్‌ప్రీత్ బుమ్రా తిరిగి ట్రాక్‌లోకి రాగా అతడికి మహ్మద్ షమి తోడవడంతో ఈసారి కివీస్ లెవెన్ బ్యాట్స్‌మెన్ తడబడ్డారు. దీంతో ఆ జట్టు స్వల్ప స్కోరుకే పరిమితం కాగా టీమిండియాకు ఆధిక్యం దక్కింది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు పృథ్వీ షా, మయాంక్ అగర్వాల్ దూకుడుగా బదులిస్తున్నారు..

షమి (3/17)

హామిల్టన్: సన్నాహక మ్యాచ్‌లో రెండో రోజు భారత్ హవా సాగింది. పేసర్లు షమి (3/17), బుమ్రా (2/18), ఉమేశ్ యాదవ్ (2/49), సైనీ (2/58) కలిసికట్టుగా కదం తొక్కారు. వీరి ధాటికి కివీస్ లెవెన్‌లో ఒక్కరు కూడా అర్ధసెంచరీ చేయలేకపోయారు. ఈ నలుగురే తొమ్మిది వికెట్లు తీయగా, స్పిన్నర్ అశ్విన్‌కు ఓ వికెట్ దక్కింది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో కివీస్ లెవెన్ 74.2 ఓవర్లలో 235 పరుగులకు కుప్పకూలింది. హెన్రీ కూపర్ (40), రచిన్ రవీంద్ర (34) ఫర్వాలేదనిపించారు. ఆ తర్వాత 28 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ శనివారం ఆట ముగిసే సమయానికి 7 ఓవర్లలోనే 59 పరుగులు చేసింది. పిచ్ బ్యాటింగ్‌కు సహకరిస్తుండడంతో ఓపెనర్లు పృథ్వీ షా (25 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 35 బ్యాటింగ్), మయాంక్ (17 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌తో 23 బ్యాటింగ్) కివీస్ బౌలర్లపై బౌండరీలతో దాడికి దిగారు. ముఖ్యంగా తొలి ఇన్నింగ్స్‌లో ఈ ఇద్దరినీ అవుట్ చేసిన కుగెలిన్‌ను లక్ష్యంగా చేసుకుని అతడి మూడు ఓవర్లలోనే 34 పరుగులు సాధించారు. ప్రస్తుతానికి జట్టు 87 పరుగుల ఆధిక్యంలో ఉంది.

మయాంక్ - సాహా

స్కోర్కార్డు

భారత్ తొలి ఇన్నింగ్స్: 263

కివీస్ లెవెన్ తొలి ఇన్నింగ్స్: విల్ యంగ్ (సి) పంత్ (బి) బుమ్రా 2; రవీంద్ర (సి) పంత్ (బి) ఉమేశ్ 34; సీఫెర్ట్ (సి) పంత్ (బి) షమి 9; ఆలెన్ (బి) బుమ్రా 20; కూపర్ (సి) మయాంక్ (బి) షమి 40; బ్రూస్ (బి) సైనీ 31; మిచెల్ (సి) షా (బి) ఉమేశ్ 32; నీషమ్ (బి) షమి 1; క్లీవర్ (బి) సైనీ 13; కుగెలిన్ (నాటౌట్) 11; సోధీ (సి) పుజార (బి) అశ్విన్ 14; **ఎక్స్‌ట్రాలు: 28; మొత్తం: 74.2 ఓవర్లలో 235 ఆలౌట్.**

బౌలింగ్: బుమ్రా 11-3-18-2; ఉమేశ్ యాదవ్ 13-1-49-2; షమి 10-5-17-3; సైనీ 15-2-58-2; అశ్విన్ 15.2-2-46-1; జడేజా 10-4-25-0.

వికెట్ల పతనం: 1-11, 2-36, 3-70, 4-82, 5-133, 6-155, 7-161, 8-204, 9-213, 10-235.

భారత్ రెండో ఇన్నింగ్స్: పృథ్వీ షా (బ్యాటింగ్) 35; మయాంక్ (బ్యాటింగ్) 23; **ఎక్స్‌ట్రాలు: 1; మొత్తం: 7 ఓవర్లలో 59/0.**

బౌలింగ్: టిక్నెర్ 3-0-19-0; కుగెలిన్ 3-0-34-0; జాన్‌స్టన్ 1-0-6-0.

పేస్ పదునుకు బెంబేలు

భారత్‌ను తక్కువ స్కోరుకే కట్టడి చేశామన్న ఆనందం కివీస్ లెవెన్‌కు లేకుండా పేసర్లు దెబ్బతీశారు. వీరి ఇన్నింగ్స్ మూడో ఓవర్ నుంచే వికెట్ల పతనం ఆరంభమైంది. బుమ్రా తన రెండో ఓవర్‌లో ఓపెనర్ యంగ్ (2)ను అవుట్ చేసి షాకిచ్చాడు. అటు షమి తన మొదటి ఓవర్‌ను మెయిడిన్‌గా వేయడంతో పాటు సీఫెర్ట్ (9) వికెట్‌ను కూడా తీసి ఆకట్టుకున్నాడు. ఉమేశ్ యాదవ్ పరుగులిచ్చినప్పటికీ క్రీజులో నిలదొక్కుకున్న రచిన్ రవీంద్రను దెబ్బతీశాడు. అయితే ఈ దశలో కివీస్ లెవెన్ మిడిలార్డర్ కాస్త పోరాడగలిగింది. ఆలెన్ (20), కూపర్, బ్రూస్ (31), మిచెల్ (32) జట్టును నిలబెట్టేందుకు ప్రయత్నించినా కూడా ఒక్కరూ భారీ స్కోరు సాధించలేకపోయారు. అటు ఎనిమిదో నెంబర్‌లో దిగిన జిమ్మీ నీషమ్ (1) నిరాశపర్చగా షమికి మూడో వికెట్‌గా వెనుదిరిగాడు. లంచ్ తర్వాత చక్కటి లైన్ అండ్ లెంగ్త్‌తో ఇబ్బందిపెట్టిన షమి తన కోటా 10 ఓవర్లలో 17 పరుగులే ఇవ్వగా.. బుమ్రా 11 ఓవర్లలో 18 పరుగులే ఇవ్వడం విశేషం.



శ్రీనివాస.. ట్రయల్స్‌కు రా!

'సాయ్' నుంచి పిలుపు

బెంగళూరు: 'కంబళ' పోటీల్లో చిరుత వేగంతో పరిగెత్తిన శ్రీనివాస గౌడపై దేశవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సామాన్యుల నుంచి సెలెబ్రిటీల వరకు కూడా అతడి ఘనతను కొనియాడుతున్నారు. దీంతో అతడికి కేంద్ర క్రీడాప్రాధికార సంస్థ (సాయ్) నుంచి కూడా పిలుపు అందింది. 28 ఏళ్ల శ్రీనివాస కోసం ఇప్పటికే రైలు టిక్కెట్లు బుక్ చేశామని, సోమవారం సాయ్ బెంగళూరు సెంటర్‌లో ట్రయల్స్ నిర్వహిస్తామని 'సాయ్' ట్వీట్ చేసింది. ఈ నెలారంభంలో జరిగిన కంబళ పోటీలో అతడు తన దున్నలతో 142.50 మీటర్ల దూరాన్ని 13.62 సెకన్ల రికార్డు టైమింగ్‌తో పూర్తి చేసి విజేతగా నిలిచాడు. ఈ వేగం 100మీ.లకు లెక్కేస్తే 9.55 సెకన్లుగా తేలింది. దీంతో ఇది ఉసేన్ బోల్ట్ ప్రపంచ రికార్డు (9.58 సె.)ను కూడా అధిగమించే వేగమని అంతా ఆశ్చర్యపోయారు.

కిరణ్ రిజిజు



ఆనంద్ మహీంద్ర

క్రీడా మంత్రి స్పందన

శ్రీనివాసకు ఉత్తమ శిక్షణ అందిస్తే మరింత మెరుగ్గా రాణిస్తాడంటూ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్ర సూచించారు. 'ఒక్కసారి అతడి శరీర దారుఢ్యాన్ని గమనించండి. అథ్లెటిక్స్‌లో అత్యున్నతంగా రాణించే సామర్థ్యం ఉన్నట్టు కనిపిస్తోంది. ఒకవేళ 100మీ. రేసు లో అతడికి క్రీడా మంత్రి కిరణ్ రిజిజు శిక్షణ ఇప్పించినా లేక కంబళ ఈవెంట్‌ను ఒలింపిక్స్‌లో చేర్చినా దేశానికి స్వర్ణం ఖాయం' అని మంత్రిని ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేశాడు. దీంతో మహీంద్ర ట్వీట్‌కు రిజిజు కూడా స్పందించారు. సాయ్ అత్యున్నత కోచ్‌లతో శ్రీనివాస గౌడకు ట్రయల్స్ నిర్వహించేందుకు ఆహ్వానిస్తామన్నారు. ఆ వెంటనే సాయ్ స్పందించి గౌడకు ఆహ్వానం పలికింది.

గతంలో 'ఎంపీ బోల్ట్' విఫలం..

గతేడాది ఓ యువకుడు తన కాళ్లకు బూట్లు లేకుండా రోడ్డుపై 100మీ.ల దూరాన్ని 11 సెకన్లలోనే పూర్తి చేసిన వీడియో సంచలనం సృష్టించింది. మధ్యప్రదేశ్ బోల్డ్‌గా పేరు తెచ్చుకున్న ఆ వ్యక్తి పేరు రామేశ్వర్ గుర్జార్. 24 ఏళ్ల ఈ యువకుడి ఘనతపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు దృష్టి కూడా పడడంతో వెంటనే సాయ్‌లో ట్రయల్స్ కోసం పిలిపించారు. ఆగస్టు 19న భోపాల్ సాయ్ సెంటర్‌లో ఆరుగురితో కలిసి అతడికి పోటీ పెట్టగా 12.90 సెకన్లతో అట్టడుగున నిలిచి నిరాశపరిచాడు. అయితే తన ఫెయిల్యూర్‌కు సింథటిక్ ట్రాక్‌తో పాటు అలవాటు లేని షూస్ కూడా కారణమని తేల్చడం గమనార్హం.

క్వార్టర్స్‌లో ఆంధ్ర ప్రత్యర్థి సౌరాష్ట్ర

20 నుంచి నాకౌట్ మ్యాచ్‌లు

న్యూఢిల్లీ: రంజీ ట్రోఫీలో మెరుగైన ప్రదర్శన చేసిన ఆంధ్ర క్వార్టర్స్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఈ నెల 20 నుంచి ఒంగోలులో జరిగే నాకౌట్ సమరంలో సౌరాష్ట్రతో ఆంధ్ర తలపడనుంది. శనివారం లీగ్ మ్యాచ్‌లు ముగియడంతో నాకౌట్ చేరిన జట్లు ఏవో తేలిపోయాయి. ఎలైట్ గ్రూప్ ఎ, బి నుంచి టాప్-5లో నిలిచిన గుజరాత్ (35 పాయింట్లు), బెంగాల్ (32), కర్ణాటక (31), సౌరాష్ట్ర (31), ఆంధ్ర (27).. గ్రూప్-సి నుంచి ఒడిశా, జమ్ము కశ్మీర్, ప్లేట్ గ్రూప్ నుంచి గోవా క్వార్టర్స్ బెర్త్‌లు పట్టేశాయి. రంజీ ట్రోఫీ చరిత్రలో ఆంధ్ర రౌండ్-8కు చేరడం ఇది నాలుగోసారి మాత్రమే. 1985-86, 2001-02, 2014-15 సీజన్లలో ఆంధ్ర నాకౌట్‌కు చేరుకుంది. క్వార్టర్స్‌లో గోవాతో గుజరాత్, ఒడిశాతో బెంగాల్, జమ్ము కశ్మీర్‌తో కర్ణాటక తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లు కూడా ఈ నెల 20 నుంచే జరుగుతాయి.

ఆంధ్ర పరాజయం

నడియాడ్: రంజీ ట్రోఫీ లీగ్ దశను ఆంధ్ర ఓటమితో ముగించింది. గుజరాత్ చేతిలో ఆంధ్ర 8 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. ఓవర్‌నైట్ స్కోరు 216/7తో ఆఖరి, నాలుగో రోజైన శనివారం ఆటను కొనసాగించిన ఆంధ్ర రెండో ఇన్నింగ్స్‌లో 258 రన్స్‌కు ఆలౌటై ప్రత్యర్థి ముందు 30 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. అక్షర్ పటేల్ (7/92) మొత్తం ఏడు వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో గుజరాత్ 9.5 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకొంది. ఆంధ్ర తొలి ఇన్నింగ్స్‌లో 177 పరుగులు చేయగా.. గుజరాత్ 406 పరుగులు చేసింది. కాగా, విదర్భతో మ్యాచ్‌ను హైదరాబాద్ డ్రా చేసుకుంది.

భళా.. భావన

ఒలింపిక్స్ రేస్‌వాక్‌కు అర్హత

రెండో భారత మహిళగా ఘనత

రాంచీ : రాజస్థాన్‌కు చెందిన భావనా జాట్ భళా అనిపించింది. 20 కి.మీ., రేస్ వాక్‌లో ఒలింపిక్స్‌కు క్వాలిఫై అయింది. శనివారం జరిగిన రేస్‌వాక్ జాతీయ చాంపియన్‌షిప్‌లో..ఆమె అనూహ్యంగా రికార్డు టైమింగ్‌తో రేస్‌ను గెలుచుకుంది. రాజస్థాన్‌లోని పేద వ్యవసాయ కుటుంబానికి చెందిన 23 ఏళ్ల భావన ఒక గంటా 29 నిమిషాల 54 సెకన్లలో రేస్‌ను పూర్తి చేసింది. ఒలింపిక్స్‌కు అర్హత మార్క్ అయిన ఒక గంటా 31 నిమిషాల సమయకంటే ఎంతోముందుగానే ఆమె రేస్‌ను పూర్తి చేసి స్వర్ణం అందుకుంది. ఈ ఫీట్‌తో ఒలింపిక్స్ 20 కి.మీ. రేస్‌వాక్‌కు క్వాలిఫై అయిన రెండో భారత అథ్లెట్‌గా భావన ఘనత వహించింది. 2016 రియో గేమ్స్‌లో ఈ విభాగంలో కుష్బీర్ కౌర్ తొలిసారి బరిలోకి దిగిన భారత అథ్లెట్‌గా నిలిచింది. ఇక..తన గత వ్యక్తిగత అత్యుత్తమ (ఒక గంటా 38 ని. 30 సె.,) టైమింగ్‌ను భావన సుమారు 9 నిమిషాలు మెరుగుపరుచుకుంది.

కోల్‌కతాలోని సౌత్‌క్లబ్ వందేళ్ల ఉత్సవాల సందర్భంగా భారత టెన్నిస్ దిగ్గజాలు రమేశ్ కృష్ణన్, జైదీప్ ముఖర్జీ, రామనాథన్ కృష్ణన్, ఆనంద్ అమృత్‌రాజ్ (ఎడమనుంచి)

హంపి, హారికకు మరో డ్రా

సెయింట్ లూయిస్ (యూఎస్): కెయిన్స్ కప్ చెస్ టోర్నీలో కోనేరు హంపికి మరో డ్రా ఎదురైంది. ఏడో రౌండ్‌లో ఇరినా క్రష్‌తో హంపి పాయింట్ పంచుకొంది. హారిక కూడా తన గేమ్‌ను డ్రా చేసుకొంది. దీంతో ఏడు రౌండ్ల నుంచి హంపి 4.5 పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో, హారిక 3.5 పాయింట్లతో ఏడోస్థానంలో ఉంది.

హరి కూడా..

ప్రేగ్ (చెక్ రిపబ్లిక్): ప్రేగ్ చెస్ ఫెస్టివల్‌లో పెంట్యాల హరికృష్ణకు మరో డ్రా ఎదురైంది. నాలుగో రౌండ్‌లో అమెరికా గ్రాండ్ మాస్టర్ సామ్ షకలాండ్‌తో హరి పాయింట్ పంచుకున్నాడు. కాగా, మూడో రౌండ్‌లో అలిరెజా ఫిరౌజా (ఇరాన్) చేతిలో హరి ఓటమి పాలయ్యాడు.

జాతీయ స్విమ్మింగ్‌లో ఆంధ్రకు 5 పతకాలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ ఓపెన్ వాటర్ స్విమ్మింగ్ ఓపెన్ చాంపియన్ షిప్‌లో ఆంధ్ర స్విమ్మర్లు పతకాల మోత మోగించారు. కర్ణాటకలోని శివమొగ్గలో జరిగిన ఈ పోటీల్లో బాలికల అండర్-12 ఒక కి.మీ విభాగంలో విజయవాడకు చెందిన బి.అలంకృతి స్వర్ణం సాధించింది. పురుషుల 2 కి.మీ రేసులో తులసి చైతన్య పసిడి నెగ్గాడు. పురుషుల 5 కి.మీ రేసులో పి.అరుణ్ రెడ్డి, పురుషుల ఒక కి.మీ విభాగంలో బి.గణేష్, బాలుర అండర్-12 కేటగిరీలో ఎం.యజ్ఞసాయి రజత పతకాలతో మెరిశారు

ఇంగ్లండ్ ఉత్కంఠ గెలుపు

సౌతాఫ్రికాతో రెండో టీ20

డర్బన్: ఆఖరి ఓవర్ చివరి బంతికి వరకు జరిగిన రెండో టీ-20లో ఇంగ్లండ్ జట్టు దక్షిణాఫ్రికాపై విజయం సాధించి మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. శుక్రవారం రాత్రి జరిగిన రెండో మ్యాచ్‌లో తొలుత ఇంగ్లండ్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 204 పరుగులు చేసింది. బెన్‌స్టోక్స్ (47 నాటౌట్), జేసన్ రాయ్ (40), మొయిన్ అలీ (11 బంతుల్లో 39), బెయిర్‌స్టో (35) సత్తా చాటారు. అనంతరం సౌతాఫ్రికా 20 ఓవర్లలో 7 వికెట్లకు 202 పరుగులు మాత్రమే చేసింది. డికాక్ (65), డ్యూసెన్ (43 నాటౌట్), బవుమా (31) రాణించారు. చివరి ఆరు బంతుల్లో 15 పరుగులు కావాల్సిన దశలో కర్రాన్ రెండు, మూడు బంతులను ప్రిటోరియస్ 6,4 బాదడంతో సమీకరణం 3 బంతుల్లో 5 పరుగులుగా మారింది. నాలుగో బంతికి ప్రిటోరియస్ రెండు పరుగులు చేశాడు. కానీ ఒత్తిడిని దరిచేరనీయని కర్రాన్ 5,6 బంతులలో ప్రిటోరియస్, ఫోర్టుయిన్‌లను అవుట్ చేసి ఇంగ్లండ్‌ను విజయ తీరాలకు చేర్చాడు. కాగా సిరీస్‌లోని చివరి మ్యాచ్ ఆదివారం సాయంత్రం 6 గం.ల నుంచి (సోనీ సిక్స్‌లో ప్రత్యక్ష ప్రసారం) జరుగుతుంది.

గురుకి మూడు కాంస్యాలు

తాష్కెంట్: కజకిస్థాన్ రాజధాని తాష్కెంట్‌లో జరుగుతున్న ఏషియన్ యూత్ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో ఏపీకి చెందిన గురునాయుడు దుమ్ము రేపాడు. బాలుర 49 కి. విభాగంలో ఈ విజయనగరం జిల్లా లిఫ్టర్ మూడు కాంస్య పతకాలతో సత్తా చాటాడు. స్నాచ్‌లో 77 కేజీలు, జర్క్‌లో 100 కిలోలతో మొత్తంగా 177 కేజీల బరువెత్తిన గురునాయుడు మూడు కాంస్య పతకాలు సొంతం చేసుకున్నాడు.

భారత్‌కు కాంస్యమే..!

ఆసియా బ్యాడ్మింటన్ టీమ్ చాంపియన్‌షిప్స్

మనీలా (ఫిలిప్పీన్స్): ఆసియాడ్ చాంపియన్ జొనాథన్ క్రిస్టీపై యువ రాకెట్ లక్ష్య సేన్ సంచలన విజయం వృథా అయింది. ఆసియా బ్యాడ్మింటన్ టీమ్ చాంపియన్‌షిప్స్‌లో సెమీస్‌లో ఓడిన భారత్ కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. శనివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 2-3తో డిఫెండింగ్ చాంపియన్ ఇండోనేసియా చేతిలో పోరాడి ఓడింది. తొలి సింగిల్స్ మ్యాచ్‌లో ఆంథోనీ సునిసికా జింటింగ్‌తో పోరులో 6-21తో వెనుకంజలో ఉన్నప్పుడు సాయి ప్రణీత్ రిటైరయ్యాడు. అయితే, తర్వాత జరిగిన మ్యాచ్‌లో లక్ష్య సేన్ 21-18, 22-20తో జొనాథన్ క్రిస్టీపై నెగ్గి 1-1తో స్కోరు సమం చేశాడు. డబుల్స్‌లో అర్జున్-ధ్రువ్ కపిల జంట 10-21, 21-14, 21-23తో ఎహ్‌సాన్-హెంద్ర సెథియవాన్ జోడీ చేతిలో ఓడింది. మరో సింగిల్స్‌లో శుభాంకర్ డే 21-17, 21-15తో రుస్తావిటోపై నెగ్గి 2-2తో స్కోరు సమం చేశారు. కానీ, నిర్ణయాత్మక డబుల్స్ మ్యాచ్‌లో లక్ష్య సేన్-చిరాగ్ షెట్టి 6-21, 13-21తో పెర్నాల్డి గిడియన్-కెవిన్‌సుకముల్జో చేతిలో పరాజయంతో భారత్ ఓటమి ఖరారైంది.

ఐదోసారి తండ్రయిన అఫ్రీది

తన ఐదుగురు కుమార్తెలతో అఫ్రీది

లాహోర్: పాకిస్థాన్ మాజీ ఆల్‌రౌండర్ షాహిద్ అఫ్రీది పుత్రికోత్సాహంతో మురిసిపోతున్నాడు. 45 ఏళ్ల అఫ్రీదికి ఇప్పటికే నలుగురు కూతుళ్లుండగా శుక్రవారం అతడి భార్య మరో కూతురికి జన్మనిచ్చింది. దీంతో తన ఐదుగురు కూతుళ్లతో కలిసి దిగిన ఫొటోను అఫ్రీది ట్విటర్‌లో పోస్ట్ చేసి సంతోషం వ్యక్తం చేశాడు. అల్లా... దయతో తనకు ఐదుగురు కూతుళ్లను ప్రసాదించాడంటూ ట్వీట్ చేశాడు. అలాగే తన నలుగురు కూతుళ్ల పేర్లు 'ఎ' అక్షరంతో ప్రారంభమవుతాయని, ఇప్పుడీ పాపకు కూడా అదే అక్షరంతో మంచి పేరును సూచించాల్సిందిగా నెటిజన్లకు కోరాడు. విజేతకు బహుమతిని కూడా ప్రకటించాడు. దీంతో అఫ్ఘాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ స్పందిస్తూ 'అఫ్రీన్' అనే పేరును సూచించాడు. దీనికి ధైర్యం అనే అర్థం వస్తుందని కూడా చెప్పాడు. ఇస్లాం సంప్రదాయాలను కఠినంగా అమలు చేసే అఫ్రీది తన కూతుళ్లను ఇండోర్ గేమ్స్‌కే పరిమితం చేస్తానని గతంలో ఓసారి తెలిపాడు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107, Editor : K. Srinivas, RNI No:3470/1960, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.